ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

సంపుటి - 21 | సంచిక 345 | పేజీలు -12 + 8 | వెల - 7

శుక్రవారం, ఆగష్టు 29, 2025

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు

### హైదరాబాద్ హైటెక్ సిటీ తరహాలో రూపకల్పన



**అమరావతి (నినాదం):** విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ప్రభుత్వం అధికారిక ప్రకటన చేసింది. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ తరహాలో విశాఖలోని మధురవాడ దగ్గర 500 ఎకరాల్లో డేటా సిటీని అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హౌసింగ్ డేటా సెంటర్లు, కృత్రిమ మేధ (ఏఐ) హబ్‌ల ఏర్పాటుకు అందులో చోటు కల్పించనుంది. డీప్ టెక్నాలజీ, బిగ్ డేటా, ఏఐ రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా విస్తృత అవకాశాలున్నాయని భావిస్తున్న ప్రభుత్వం.. వాటిని అందిపుచ్చుకోవడానికి ఈ డేటా సిటీపై ప్రత్యేక దృష్టి సారించింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక

▸▸వివరాలు 2లో




# వర్ష బీభత్సం

# ఎక్కడివారక్కడే!

- జలదిగ్బంధంలో అనేక గ్రామాలు ఎపి వ్యాప్తంగా భారీ వర్షాలు
- పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
- రాకపోకలకు తీవ్ర అంతరాయం
- మత్స్యకారులు చేపలవేటకు వెళ్లకుండా ఆదేశాలు
- పరిస్థితిని సమీక్షించిన హోంమంత్రి అనిత

- ఉమ్మడి కృష్ణాజిల్లాలో భారీ వర్షాలు
- రాకపోకలకు ఇబ్బందిగా మారిన వరదలు
- పెనుగంచిప్రోలు నుండి మధిరకు నిలిచిన రాకపోకలు

*బంగాళాఖాతంలో అల్పపీడనంతో ఏపీ వ్యాప్తంగా పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆమె ఫోన్‌లో మాట్లాడారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. కృష్ణా పరివాహకంతో పాటు లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు.*



**అమరావతి (నినాదం):** ఏపీలో భారీ వర్షాలు బీభత్సంగా కురుస్తున్నాయి. వర్షాలు ఎడతెరిపి లేకుండా కురవడం వల్ల అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. నదులు, వాగులు పొంగిపొర్లు తున్నాయి. రోడ్లు నీటితో నిండిపోయి, రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిరది. అప్రమత్తమైన ప్రభుత్వం ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే పనిలో ఉంది. మత్స్యకారులు సముద్రానికి వెళ్లకూడదని హెచ్చరికలు జారీ చేశాయి. అవసరం లేకుండా బయటకు రావొద్దని అధికారులు కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది.

వివరాలు 2లో..



## ఆధార్ తరహాలో

# ఫ్యామిలీ కార్డు

- కుటుంబ వివరాలు... పథకాల నమోదు
- అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీ డిజైన్
- ఉల్లి కొరత రాకుండా ముందే జాగ్రత్తలు
- రైతుల నుంచి కొనుగోలు చేసి నిల్వ
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం చంద్రబాబు

వివరాలు 2లో..

**అమరావతి (నినాదం):** రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు' ఇవ్వాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారు. ఈ కార్డులో ప్రభుత్వ పథకాలు సహా అన్ని వివరాలు పొందుపర్చాలని, ఎప్పటికప్పుడు వివరాలను అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ అవసరాలపై క్షేత్రస్థాయి సమాచారం తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమం అవసరమైతే వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలి. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు. అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీడిజైన్ అంశం పరిశీలిద్దాం. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ఏపీ సీఎం చంద్రబాబు గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫ్యామిలీ కార్డ్ జారీ చేయాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో సహా అన్ని వివరాలను ఫ్యామిలీ కార్డులో ఏపీ ప్రభుత్వం పొందుపరచనుంది. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఏయే కుటుంబానికి ఏమేం అవసరాలున్నాయనే అంశాన్ని క్షేత్రస్థాయి నుంచి సమాచారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమం అవసరమైన వారికి

## ప్రణాళిక ప్రకారం అమరావతిపై దుష్ప్రచారం

- ముంపు ప్రాంతమంటూ కథనాలు
- బురద జల్లండంతో పాటు కుట్ర రాజకీయాలు
- సీఆర్ మీడియా అకాడమి ఛైర్మన్ ఆలపాటి సురేష్

**విజయవాడ, (నినాదం):** ఆంధ్ర ప్రాంత ప్రజల కోసం ఒక రాజధానిగా అమరావతిని ఆనాటి ప్రభుత్వం ప్రకటించిందని, రాజకీయంగా అప్పుడు అందరూ ఆమోదం తెలిపారని సీఆర్ మీడియా అకాడమి ఛైర్మన్ ఆలపాటి సురేష్ గుర్తు చేశారు. ప్రజల సహకారంతో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పారు.

2



# ఆ పాపం జగన్‌దే

### ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ, (నినాదం):** వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డిది బీజేపీతో అక్రమ పొత్తు అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ బీజేపీకి దత్తపుత్రుడని విమర్శించారు. గురువారం విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏపీసీసీ మైనార్టీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా షర్మిల పాల్గొని మాట్లా డారు. సెక్యులర్ పార్టీ ముసుగులో మైనారిటీలను టీడీపీ, వైసీపీలు మోసం చేస్తున్నాయని ఆరోపించారు. మైనారిటీల ప్రయోజనాలు దెబ్బతీసే అన్ని బిల్లులకు మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ కొడుకు అయ్యి ఉండి ముస్లింలకు వ్యతిరేకంగా ఉన్న బిల్లులకు జగన్ మద్దతు ఇవ్వడం దారుణమని మండిపడ్డారు. రాష్ట్రంలో టీడీపీ, వైసీపీలు మైనారిటీలను ఉద్ధరించింది శూన్యమని విమర్శించారు వైఎస్ షర్మిల. గత పదేళ్లుగా ఇచ్చిన ఒక్క హామీని కూడా మోదీ ప్రభుత్వం ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. చంద్రబాబు, జగన్ ఇద్దరు మైనారిటీల పట్ల ద్రోహులేనని విమర్శించారు. 45, 50 ఏళ్లకే పెన్షన్లు ఇస్తామని మోసం చేశారని ఆరోపించారు.

వివరాలు 2లో..



## ప్రతి కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉండాలి

### రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్

**అమరావతి (నినాదం):** సంతానోత్పత్తి రేటు తక్కువగా ఉన్న సమాజాలు అంతరించిపోయే ప్రమాదం ఉందని, అందుకే ప్రతి భారతీయ కుటుంబం ముగ్గురు పిల్లలు ఉండేలా చూసుకోవాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ పిలుపునిచ్చారు. జనాభా స్థిరీకరణతోపాటు క్షీణతను నిరోధించడానికి ఇది దోహదపడుతుందన్నారు. ఆరెస్సెస్ వందేళ్లు పూర్తిచేసుకున్న నేపథ్యంలో ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో

వివరాలు 2లో..



## విజయనగరం ఉగ్ర కుట్ర కేసులో కీలక నిందితుడు అరెస్ట్

**ఢిల్లీ, (నినాదం):** విజయనగరం ఉగ్ర కుట్ర కేసులో కీలక నిందితుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. బిహార్‌కు చెందిన ఆరిఫ్ హుస్సేన్ అలియాస్ అబూ తాలిబ్‌ను ఎన్ఐఏ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. దేశం విడిచి పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా ఢిల్లీ ఎయిర్ పోర్టులో అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం నాడు విశాఖపట్నం ఎన్ఐఏ కోర్టులో ఆరిఫ్ హుస్సేన్‌ను హాజరుపరచనున్నారు. ఆరిఫ్ దేశంలో ఉంటూ జిహాదీ కార్యకలాపాలు

వివరాలు 2లో..




## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో మరో కీలక పరిణామం


**విజయవాడ, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ-30 పైలా దిలీప్‌కు విజయవాడ ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. పైలా దిలీప్‌కు బెయిల్ ఇస్తూ షరతులు విధించింది ఏసీబీ కోర్టు. 117 రోజులుగా దిలీప్ జైల్లో ఉన్నాడు. దిలీప్ కోర్టు అనుమతి లేకుండా దేశం వదిలి వెళ్లకూడదని ఆదేశించింది ఏసీబీ కోర్టు. దిలీప్ పాస్‌పోర్టును కోర్టుకు సరెండర్ చేయాలని ఆదేశించింది.



2

## అల్పపీడనంతో...

# అతలాకుతలం



- కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో తీరని నష్టం
- రోడ్లు, కల్వర్టులకు గండ్లు..రాకపోకలు అంతరాయం
- నీట మునిగిన దాదాపు అన్ని పంటలు
- ఊళ్లన్నీ చెరువుల్లా మారడంతో ప్రజల అవస్థలు
- డ్రోన్ల ద్వారా ఆహార పొట్లాల అందచేత
- ముమ్మరంగా సహాయక కార్యక్రమాలు

వివరాలు 2లో..

# భారీ వర్షాలపై ప్రభుత్వం అప్రమత్తం



- పాడుబడ్డ ఇళ్లల్లో ప్రజలను ఖాళీ చేయించాలి
- విద్యుత్ ప్రమాదాలు జరక్కుండా చర్యలు
- వాగులు, కాజ్‌వేల వద్ద రాకపోకల పరిశీలన
- తక్షణ చర్యలకు సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్, (నినాదం):** హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచిం చారు. పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం అధికారులను ఆదేశించారు. వినాయక మండపాల సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లతో భక్తులకు ప్రమాదం వాటిల్లకుం డా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్ కో సిబ్బందిని ఆదేశించారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్‌ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, పోలీసు సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా

## ఆ పాపం జగన్‌దే

ముస్లింలకు ఇస్లామిక్ బ్యాంక్ అని మోసం చేశారని షాకింగ్ కామెంట్స్ చేశారు షర్మిల. మతతత్వ బీజేపీ పాలనలో మైనార్టీలకు రక్షణ లేదని ఆరోపించారు. మైనారిటీ హక్కుల పట్ల బీజేపీకి విలువ లేదని విమర్శించారు. హిందూ ముస్లిం భాయి భాయి అనేది కాంగ్రెస్ సిద్ధాంతమని ఉద్ఘాటించారు. హిందూ ముస్లిం, క్రిస్టియన్ మధ్య చిచ్చు పెట్టడం బీజేపీ సిద్ధాంతమని విమర్శించారు. చిచ్చు పెట్టి ఆ మంటల్లో చలి కాచుకోవడం బీజేపీ సిద్ధాంతమని ఎద్దేవా చేశారు. మతం పేరుతో, విభజన పేరుతో బీజేపీ మంటలు పెడుతోందని ధ్వజమెత్తారు. మతాలుగా ఈ దేశాన్ని బీజేపీ విభజిస్తోందని ఆక్షేపించారు వైఎస్ షర్మిల. ముస్లిం చట్టాల్లో బీజేపీ వేలు పెడుతోందని వైఎస్ షర్మిల మండిపడ్డారు. సీఏఏ, వక్ఫ్ బోర్డు సవరణ, ఆర్టికల్ 370, అయోధ్య రామమందిరం లాంటి వివాదాలతో ముస్లిం మనోభావాలను తీవ్రంగా దెబ్బ తీశారని ఫైర్ అయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మరో బ్రిటిష్.. విభజించు పాలించు లాంటి బ్రిటిష్ సిద్ధాంతాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. మణిపూర్, గోద్రా అల్లర్లు ఇందుకు నిదర్శనమని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన, వైసీపీలు పూర్తిగా బీజేపీ పార్టీలే అని విమర్శించారు. 45, 50 ఏళ్లకే పెన్షన్లు ఇస్తామని మోసం చేశారని ఆరోపించారు. టీడీపీ, జనసేన బహిరంగ పొత్తు అని విమర్శించారు వైఎస్ షర్మిల. ముస్లింలకు ఇస్లామిక్ బ్యాంక్ అని, మైనారిటీ సబ్ ప్లాన్ అని, ముస్లిం నిరుద్యోగులకు రూ. 5 లక్షల సహాయమని, వడ్డీ లేని రుణాలని మోసం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో, దేశంలో మైనారిటీల హక్కులు కాపాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఉద్ఘాటించారు. ముస్లింలు, క్రిస్టియన్లు కాంగ్రెస్ పార్టీని విశ్వసిస్తున్నారని.. వారి నమ్మకాన్ని మనం నిలబెట్టుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ మళ్లీ తిరిగి తమకు వచ్చేలా ప్రతి ఒక్కరూ కష్టపడాలని షర్మిల పిలుపునిచ్చారు.

### ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో మరో కీలక పరిణామం

ప్రతి వాయిదాకి తప్పకుండా హాజరుకావాలని చెప్పింది. ఈ కేసులో సాక్షులతో మాట్లాడకూడదని షరతు విధించింది. ఈ కేసులో సహ నిందితులతో సైతం మాట్లాడకూడదని కండిషన్ పెట్టింది ఏసీబీ కోర్టు. లక్ష రూపాయలతో రెండు ష్యూరిటీలు సమర్పించాలని పిటీషనర్ ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇదే కేసులో ఏ-1 రాజ్ కసిరెడ్డి, ఏ-6 సజ్జల శ్రీధర్ రెడ్డి బెయిల్ పిటిషన్లను డిస్మిస్ చేసింది ఏసీబీ కోర్టు. మరోవైపు.. లిక్కర్ స్కామ్ కేసులో మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి ఫోన్‌పై సిట్ అధికారులు ఫోకస్ పెట్టారు. ఇటీవల నారాయణ స్వామిని విచారించిన సమయంలో ఆయన ఫోన్ స్వాధీనం చేసుకున్నారు సిట్ అధికారులు. నారాయణ స్వామి ఫోన్‌లో డేటా పరిశీలనకు ఫోన్ కి పంపాలని నిర్ణయం తీసుకున్నారు. కి పంపటానికి అనుమతి ఇవ్వాలని ఏసీబీ కోర్టులో సిట్ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు.

### ప్రతి కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉండాలి

మాట్లాడిన ఆయన మత మార్పిడిలు, చొరబాట్లు, హిందూ-ముస్లిం ఐక్యత, పలు రాష్ట్రాల్లో భాషా వివాదాలు వంటి అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా భాజపాతో ఎటువంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. 'సరైన వయసులో వివాహం చేసుకోవడం, ముగ్గురు పిల్లల్ని కనడం అనేది తల్లిదండ్రులకు, పిల్లలకూ ఆరోగ్యకరం. జనాభా పెరుగుదల ఓ వరమైనప్పటికీ.. కొంత భారమే. అందరికీ ఆహారం సహా అన్ని వసతులు అందించాలి. జనాభా నియంత్రణ విధానం ఉన్నది అందుకే. ముగ్గురికంటే ఎక్కువ పిల్లలు ఉండకుండా జాగ్రత్త పడాలి. తద్వారా పెంపకంలో ఇబ్బందులు రావు. ఈ వాస్తవాన్ని అంగీకరిస్తూ ముగ్గురు పిల్లలు ఉండేలా కొత్త తరాలు చూసుకోవాలి'' అని భాగవత్ పేర్కొన్నారు. జనాభా సమతుల్యత సమస్యను ప్రతి దేశం ఎదుర్కొంటోందని మోహన్ భాగవత్ పేర్కొన్నారు. ఈ క్రమంలో మతమార్పిడిలు ఆందోళన కలిగిస్తున్నాయన్న ఆయన.. కొన్ని వర్గాల వారు కూడా ఇది మంచిది కాదని చెబుతున్నారన్నారు. చొరబాట్ల గురించి మాట్లాడుతూ.. డీఎన్ఏ ఒకటే అయితే అనుమతి తీసుకొని దేశంలోకి రావచ్చన్నారు. అక్రమంగా వస్తేనే సమస్యలు వస్తాయని చెప్పారు. చొరబాట్లను ప్రభుత్వాలు కొంతవరకే అడ్డుకోగలవని, వీరికి ఉపాధి కల్పించకుండా సామాన్యులు కూడా ప్రభుత్వాలకు సాయం చెయొచ్చన్నారు. భాజపా కోసం ఆరెస్సెస్ నిర్ణయాలు తీసుకుంటుందనేది వాస్తవం కాదని మోహన్ భాగవత్ స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. భాజపా విధానపరమైన నిర్ణయాల్లో ఎటువంటి జోక్యం ఉండదని స్పష్టం చేశారు. తాను పదవీ విరమణ చేస్తానని ఎన్నడూ చెప్పలేదని, ఎవరినీ 75ఏళ్లకే రిటైర్ కావాలనీ చెప్పలేదన్నారు. తాను జీవితంలో ఎప్పుడైనా రిటైర్ కావచ్చని, సంఘ్ కోరుకున్నంత కాలం పని చేసేందుకు సిద్ధమేనన్నారు.

# వర్ష బీభత్సం... ఎక్కడివారక్కడే!

గురువారం నాడు హోంమంత్రి అనిత ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరద ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ఫోన్ చేసి మాట్లాడారు. వర్షాలపై అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు హోంమంత్రి అనిత. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ కీలక ప్రకటన చేశారు. కృష్ణా నది వరద ప్రవాహం భారీగా పెరుగుతుందన్నారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉధృతంగా వస్తోందని చెప్పారు. మధ్యాహ్నం లోపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందన్నారాయన. ప్రస్తుత ఇన్‌ఎ□'లో, ఔట్ ఫ్ల 3.62 లక్షల క్యూసెక్కులు ఉందన్నారు. ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారాయన. కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లంక గ్రామ ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. వినాయక నిమజ్జనాల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భారీ వరదలు వస్తున్న నేపథ్యంలో వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని హెచ్చరించారు ప్రఖర్ జైన్. వాయువ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది.. ఒడిశా తీరాన్ని అనుకుని పశ్చిమ వాయువ్య దిశగా ప్రయాణం చేస్తోంది.. అల్పపీడన ప్రాంతం నుంచి దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా విస్తరించింది రుతుపవన ద్రోణి... దీని ప్రభావంతో..

రాగాల ఐదు రోజుల పాటు– ఆంధ్రప్రదేశ్‌తో పాటు– తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ.. ఉమ్మడి పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలో ఇవాళ భారీ వర్షాలు కురుస్తున్నాయి.. ఇక ఉమ్మడి కృష్ణాజిల్లాలో భారీ వర్షాల ప్రభావం స్పష్టంగా కనపడుతోంది. జగ్గయ్యపేటలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాలలో వరి, పత్తి, పొలాలు నీట మునిగాయి. కూచి వాగు వరద ప్రవాహం ఎక్కువ ఉండటంతో పెనుగంచిప్రోలు నుండి తెలంగాణ మధిరకు రాకపోకలు నిలిచాయి. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం చందాపురం వద్ద నల్లవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఈరోజు ఉదయం ఒక్కసారిగా వరద ప్రవాహం పెరిగింది. నల్లవాగు ఉధృతంగా ప్రవహించడంతో నందిగామ – చందర్లపాడు మండలాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడిరది. ఇక, మైలవరం నియోజకవర్గంలో ఉన్న ఇబ్రహీంపట్నం మండలం చిలుకూరు వద్ద ఏనుగు గడ్డ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీనితో చిలుకూరు, దాములూరు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఏనుగు గడ్డ వాగుకు పై ప్రాంతాల నుండి నీరు అధికంగా వస్తుండటంతో చిలుకూరు వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. రెండు గ్రామాల ప్రజలు మండల కేంద్రమైన ఇబ్రహీంపట్నంకు రాకపోకలు నిలిచిపోయాయి. వాగు వద్ద ఎటు–వంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు– చేశారు. అవనిగడ్డలో హంసలదీవి బీచ్ గేట్లు– మూసేసారు. ఎడ్లంక గ్రామాన్ని నేడు సెంట్రల్ వాటర్ కమిషన్ సందర్శించనుంది. కృష్ణా వరదల ఉధృతికి ప్రమాదకర స్థాయిలో ఎడ్లంక గ్రామం కోతకు గురవుతోంది. ఎడ్లంక గ్రామ కోతపై హోమ్ మంత్రి అనితను, డిజాస్టర్ మేనేజ్మెంట్ సెక్రటరీ ప్రకాశ్ జైన్ ను కలసి సమస్యను స్థానిక తెలుగుదేశం నేత బొబ్బా గోవర్ధన్ వివరించారు. తక్షణం స్పందించిన హోమ్ మంత్రి నివేదిక గ్రామంలో పరిస్థితుల అధ్యయనంను జిల్లా యంత్రాంగం ప్రారంభించింది. కోత నివారణపై అధ్యయనం చేసేందుకు ఈ సాయంత్రం ఎడ్లంకకు సెంట్రల్ వాటర్ కమిషన్ అధికారులు రానున్నారు. మరోవైపు నూజివీడులో అకాల వర్షానికి ప్రధాన ప్రాంతాలు జలమయం అయ్యాయి. లోతట్టు– ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టిందని మంత్రి పార్ధసారథి తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు.

సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని మంత్రి ఆదేశించారు. ప్రమాదకర హోర్డింగులు, కూలిన చెట్లను వెంటనే తొలగించాలన్నారు. మరోవైపు విద్యుత్ అధికారులతో ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలతో విద్యుత్ సమస్యలు ఎక్కడెక్కడ తలెత్తాయని ఆయన ఆరా తీశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఒకటెడు చోట్ల మినహా పెద్ద ఇబ్బందులు తలెత్తలేదని అధికారులు ఆయనకు తెలిపారు. ఉత్తరాంధ్రలో నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేసి తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడిరచారు. విద్యుత్ ప్రమాదాలు తలెత్తకుండా ప్రజల్ని అప్రమత్తం చేయాలని అధికారులకు గొట్టిపాటి సూచించారు. వినాయక విగ్రహాల తరలింపు సమయంలోనూ సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ కీలక ప్రకటన చేశారు. కృష్ణా నది వరద ప్రవాహం భారీగా పెరుగుతుందన్నారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉధృతంగా వస్తోందని చెప్పారు. ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారాయన. కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లంక గ్రామ ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. వినాయక నిమజ్జనాల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భారీ వరదలు వస్తున్న నేపథ్యంలో వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని హెచ్చరించారు ప్రఖర్ జైన్.

# ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు

వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలని మార్గనిర్దేశర చేశారు. ప్రతి కుటుంబానికి ఇచ్చే ఫ్యామిలీ కార్డులో ప్రభుత్వం ఇచ్చే పథకాల వివరాలను పొందుపరచాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డును ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. అందరికీ లబ్ధి కలిగేలా అవసరమైతే పథకాలను రీ–డిజైన్ చేసే అంశాన్నీ పరిశీలిద్దామని సీఎం చెప్పుకొచ్చారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు పెరగాలని వాటిని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని సూచించామని అన్నారు. ప్రభుత్వ పథకాల కోసం కార్డుల్లో ఫ్యామిలీలను విభజించుకుంటున్నారంటూ సీఎం వ్యాఖ్యానించారు. కుటుంబం ఉమ్మడిగా ఉన్న సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందులో భాగంగానే ఫ్యామిలీ కార్డులకు రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఉల్లి పంటను తక్షణమే కొనుగోలు చేసి నిల్వ చేయాలని ముఖ్యమంతరి చంద్రబాబు నాయుడు సూచించారు. కమ్యూనిటీ– హాళ్లను అద్దెకు తీసుకుని ఉల్లిని ఆరబెట్టాలని ఆదేశాలు జారీ చేశారు.రైతుల నుంచి ఉల్లి కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, మార్కెటింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. రైతుల నుంచి క్వింటాకు రూ.1200 చొప్పున ఉల్లిని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఉల్లికి రేటు వచ్చే వరకూ కమ్యూనిటీ– హాళ్లల్లో నిల్వ చేయడానికి రైతులకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. వచ్చే పది రోజుల్లో ఐదువేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వస్తుందని అధికారులు వివరించారు. కొనుగోలు చేసి ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లల్లో విక్రయించేలా చర్యలు చేపట్టాలని దిశానిర్దేశర చేశారు. తక్షణం ఉల్లిని కొనుగోలు చేసి రైతులకు నష్టం రాకుండా చూడాలని ఆదేశించారు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. రైతుబజార్ల సంఖ్యను పెంచటంతో పాటు– ఆధునీకికరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశర చేశారు సీఎం చంద్రబాబు. మరోవైపు..

ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో పలు కీలక అశాలపై చర్చించారు. ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలకు ప్రోత్సాహకాల ప్రతిపాదనలు, పరిశ్రమల కోసం ఏపీఐఐసీ ప్రతిపాదనలు, ప్రైవేటు– పార్కులు, ఎంఎస్ఎంఈ పార్కులు ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రైవేటు మెగా ఇండస్ట్రియల్ పార్కులు, టూరిజం శాఖ ప్రతిపాదనలు, విద్యుత్ శాఖ ప్రతిపాదనలపై మాట్లాడారు. ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ శాఖ ప్రతిపాదనలకు పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో చర్చించి ఆమోదం తెలిపామని అన్నారు. ఎస్ఐపీబీ ప్రతిపాదనలకు ఆమోదం తెలపడం ద్వారా రూ. 53,922 కోట్ల పెట్టుబడులతో 83,437 మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయని వివరించారు.

## భారీ వర్షాలపై ప్రభుత్వం అప్రమత్తం

చూడాలని సీఎం పేర్కొన్నారు. నదులు, వాగులపై ఉన్న లోతట్టు కాజ్‌వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలు ఉంటే అక్కడ రాకపోకలు నిషేధించాలని సీఎం ఆదేశించారు. చెరువులు, కుంటలకు గండి పడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర పాలక, పురపాలక, గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి నిల్వ నీటిని తొలగించడంతో పాటు ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఆసుపత్రుల్లో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవడంతో పాటు అవసరమైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వర్షాలు ఎక్కువగా కురుస్తున్న కామారెడ్డి, మెదక్ జిల్లాల కలెక్టర్లను అలర్ట్ చేసిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్రెడ్డి. వెంటనే అక్కడ అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని, ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు అన్ని విభాగాల అధికారులు సిద్ధంగా ఉండాలని, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల సాయం తీసుకోవాలని సీఎస్‌కు ఆదేశాలు.

## అల్పపీడనంతో అతలాకుతలం

**నిజామాబాద్, (నినాదం):**అల్పపీడనం అతలాకుతలం చేసింది. అల్పపీడన ప్రభావంతో కామారెడ్డి, మెదక్, నిర్మల్ జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు కుంభవృష్టి కురియడంతో భారీ నష్టం జరిగింది. చెరువుల, కాలువులు పొంగిపొర్లాయి. కల్వర్లు, రోడ్లు తెగాయి. ముఖ్యంగా కామారెడ్డి, మెదక్ జిల్లాలు భారీ వర్షాలతో ఉక్కిరిబిక్కిరి అయ్యాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లోనూ అత్యంత భారీ వర్షాలు కురిశాయి. భారీ వర్షాల నేపథ్యంలో కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. పంట పొలాలు, నివాస ప్రాంతాలు చెరువులను తలపించాయి. దాదాపు పంటలన్నీ దెబ్బతిన్నాయి. కామారెడ్డి –భిక్కనూర్ మార్గంలో రైలు పట్టాల కింద వరద పోటెత్తడంతో భారీ గండిపడిరది. దీంతో అధికారులు రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో వాగు పొంగడంతో కార్లు వరద ప్రవాహంలో కొట్టు–కుపోయాయి. హౌసింగ్ బోర్డు కాలనీలో ఇళ్లలోకి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కామారెడ్డి, మెదక్ జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో గురువారం ప్రభుత్వ, ప్రైవేటు– విద్యాసంస్థలకు అధికారులు సెలవులు ప్రకటించారు. మెదక్, నిర్మల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ పేర్కొంది. భారీ వర్షాలు, వరదల ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించ నున్నారు. మరోవైపు భారీ వర్షాల దృష్ట్యా తెలంగాణ వర్సిటీ– పరిధిలో పరీక్షలు వాయిదా పడ్డాయి. శుక్రవారం యథాతథంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు– వీసీ యాదగిరిరావు పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికంగా వరద రావడంతో పోచారం ప్రాజెక్టు కట్ట కోతకు గురి అయింది. బుధవారం రాత్రి వరద నీరు అధికంగా రావడంతో అలుగు సమీపంలో కట్ట కోతకు గురి అయిందని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. దానితో ప్రాజెక్టుకు ఎలాంటి ప్రమాదం లేదని నీటిపారుదల శాఖ డీఈ వెంకటేశ్వర్లు చెప్పారు. కోతకు గురైన ప్రాంతంలో ఇసుక బస్తాలను వేయిస్తామని పేర్కొన్నారు. దోమకొండ మండలం సంగమేశ్వర్ ఎడ్లకట్ట వాగు సమీపంలో వరదలో చిక్కుకొని కారుతో సహా తండ్రీకొడుకులు వాగులో కొట్టుకుపోయారు. దోమకొండకు చెందిన ఆర్ఎంపీ డాక్టర్ మేక చిన్న హరి శంకర్, ఆయన కుమారుడు మహేశ్ తమ కారులో.. గోడకూలి మృత్యువాత పడ్డ తన మేనల్లుడి అంత్యక్రియల కోసం వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. కారుపై కూర్చొని సాయం చేయాలంటూ సైగలు, అరుపులు చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని బుధవారం రాత్రి పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడిరది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. భారీ వర్షాల నేపథ్యంలో గురువారం ఆదిలాబాద్, నిర్మల్, కుమురం భీం జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు అధికారులు సెలవులు ప్రకటించారు. కడెం ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తి 20వేల క్యూసెక్కుల నీటిని కిందికి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు లోతట్లు– ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న వారికోసం డ్రోన్ సహాయంతో ఆహార పదార్థాల చేరవేత చేపట్టారు. అల్పపీడన ప్రభావంతో మెదక్ జిల్లాలో భారీ వర్షాలు దంచికొట్టాయి. దీంతో వరద ఉద్ధృతికి వాగులు, వంకలు పొంగిపొర్లాయి. హవేలిఘనపూర్ మండలం రాజపేట తండాలోని వాగులో 10 మంది స్థానికులు చిక్కుకుపోయారు. అధికారుల సూచనతో లెఫ్టినెంట్ కల్నల్ నిఖిల్ ఆధ్వర్యంలో ఆర్మీ బృందం రంగంలోకి దిగింది. 30 మంది జవానులు రాజాపేటకు చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు. పాపన్నపేట మండలం ఎల్లాపూర్ వంతెన వద్ద మంజీరా నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. నది ప్రవాహదాటికి వంతెన పైకి వరద నీరు చేరింది. వరద కారణంగా మంబోజిపల్లి నుంచి ఎల్లాపూర్ వైపు అధికారులు రాకపోకలు నిలిపివేశారు. కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం ఆర్గొండలో అత్యధికంగా 43.1 సెం.మీ వర్షం కురిసింది. నిర్మల్ జిల్లా అక్కాపూర్‌లో 32.3 సెం.మీ, మెదక్ జిల్లా సర్దానలో 30.2 సెం.మీ, కామారెడ్డి పట్టణంలో 28.9 సెం.మీ, కామారెడ్డి జిల్లా భిక్‌నూర్‌లో 27.9 సెం.మీ, నిర్మల్ జిల్లా వద్యాల్‌లో 27.9 సెం.మీ, కామారెడ్డి జిల్లా తాడ్వాయిలో 27.5 సెం.మీ, మెదక్‌జిల్లా నాగాపూర్ గ్రామంలో 26.6 సెం.మీ, కామారెడ్డి జిల్లా పాత రాజంపేటలో 24.6 సెం.మీ, లింగంపేటలో 22.5 సెం.మీ, దోమకొండలో 20.2 సెం.మీ, నిర్మల్ జిల్లా విశ్వనాథ్‌పేట్‌లో 24.1 సెం.మీ, ముజిగిలో 23.1 సెం.మీ, మెదక్ జిల్లా చేగుంటలో 20.2 సెం.మీల వర్షం పాతం నమోదైంది.

## విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు

విశాఖలో ఐటీ రంగం అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుంది. ఐటీ మంత్రి లోకేశ్ ఆలోచనలకు అనుగుణంగా 'డేటా సిటీ' రూపుదిద్దుకోనుంది. విశాఖకు వచ్చే ఐటీ ఆధారిత కంపెనీలకు డేటా సిటీని కేంద్రంగా చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. విశాఖలో 6 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటును ధ్రువీకరిస్తూ ఇన్వెస్ట్ ఇండియా ఎక్స్‌లో పోస్టు చేసింది. దీనిపై కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ కూడా అధికారికంగా నిర్ధరించింది. ఒక గిగావాట్ సామర్థంతో ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో నిర్మాణం కానుంది. గ్రీన్ ఎనర్జీ వినియోగంతో గేమ్ ఛేంజర్‌గా నిలవనుంది. మూడు సముద్రపు కేబుల్ ల్యాండిరగ్ స్టేషన్ల ద్వారా విశాఖలో ఈ కేంద్రం ఏర్పాటు–కానుంది. ముంబయికి రెండు రెట్ల సామర్థంతో రూపుదిద్దుకోనుంది.

## ప్రణాళిక ప్రకారం అమరావతిపై దుష్ప్రచారం

అయితే ప్రభుత్వం మారగానే అమరావతికి గ్రహణం పట్టిందన్నారు. రాజధానిని పూర్తిగా చంపేలా కుట్రలు చేశారని తెలిపారు. రాజధాని కోసం త్యాగాలు చేసిన రైతులను అవమానించారని, అమరావతిపై బురద జల్లడమే కాకుండా కుట్రలు చేశారని మండిపడ్డారు. మూడు రాజధానుల పేరుతో పక్కా ప్లాన్‌తో అమరావతి లేకుండా చేయాలని చూశారన్నారు. ఈ క్రమంలోనే అమరావతి ముంపు ప్రాంతం అని ప్రచారం చేయించారని చెప్పారు. సీఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో అమరావతిపై అబద్ధపు ప్రచారం, భావ ప్రకటన స్వేచ్ఛ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ఎంతోమంది కన్నీరు పెట్టారన్నారు. ఇన్ సైడ్ ట్రేడిరగ్ అని ప్రచారం చేయగా.. అదేం లేదని హైకోర్టు తీర్పు ఇచ్చిందని ఆలపాటి సురేష్ అన్నారు. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని గుర్తు చేశారు. అయితే మళ్లీ ఇప్పుడు అమరావతి మునిగిపోతుందంటూ అసత్య ప్రచారం మొదలైందన్నారు. సోషల్ మీడియాతో పాటూ ఒకవింగ్ ప్రధాన మీడియాలో అమరావతి చెరువు అంటూ కథనాలు రాశారన్నారు. రాజధాని ప్రాంతంలో వందల ఏళ్లుగా ప్రజలు నివాసాలు ఉంటున్నారని తెలిపారు. మొన్న వచ్చిన వరదలకే మునిగిపోయిందని రాశారని.. దీనిపై ప్రశ్నిస్తే.. భావ ప్రకటన స్వేచ్ఛ మాకు లేదా అని అంటున్నారని చెప్పారు. నిజాన్ని వక్రీకరించి.. దుర్మార్గంతో అబద్దాలు ప్రచారం చేయడం.. భావ ప్రకటన స్వేచ్ఛ కిందకు వస్తుందా.. అంటూ నిలదీశారు. నిజాన్ని కాదని అబద్దాలు చెప్పే హక్కు ఎవరికీ ఉండదని పేర్కొన్నారు. హక్కుల గురించి మాట్లాడేవారికి నిజాలు చూపే ధైర్యం ఉండాలంటూ ఆలపాటి సురేష్ అన్నారు. భారత రాజ్యాంగంలో మీడియా స్వేచ్ఛ అనేది ఎక్కడా లేదని.. భావప్రకటన స్వేచ్ఛ పేరుతో ఇష్టం వచ్చినట్లుగా అబద్దాలు ప్రచారం చేస్తే ఎలా అంటూ ప్రశ్నించారు. ఎవరైనా రాజ్యాంగ వ్యవస్థ లకు కట్టు–బడే పని చేయాలని గుర్తు చేశారు. అమరావతి ముంపు ప్రాంతం కాదు..అభివృద్ధి చెందే రాజధాని అనే వాస్తవాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి విష ప్రచారాలను తిప్పి కొట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి సునీల్ చౌదరి, ప్రముఖ చరిత్రకారులు సాయి, వివిధ రంగాల నిపుణులు, రాజధాని ప్రాంతాల రైతులు, మహిళలు పాల్గొన్నారు.

### విజయనగరం ఉగ్ర కుట్ర కేసులో కీలక నిందితుడు అరెస్ట్

నిర్వహించేందుకు సిద్ధమయ్యాడు. వివిధ ప్రాంతాల్లో ఉగ్రదాడులు చేసేందుకు ఉగ్రవాదులకు ఆయుధాలు సమకూర్చుతున్నట్లు ఎన్ఐఏ అధికారులు గుర్తించారు. ఉగ్రవాదులు సిరాజ్, సమీర్లతో కలిసి ఆరిఫ్ పని చేశాడు. ఉగ్రదాడులు చేసేందుకు కెమికల్స్‌ను తీసుకెళ్తుండగా సమీర్, సిరాజ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఇద్దరూ అరెస్ట్ కావటంతో ఆరిఫ్ తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. ఈ నేపథ్యంలోనే దేశం విడిచి పారిపోవడానికి చూశాడు. ఈ మేరకు ఎన్ఐఏ అధికారులు గురువారం నాడు అతడ్ని ఢిల్లీ ఎయిర్ పోర్టులో అదుపులోకి తీసుకున్నారు.

తెలుగు తెలుగు తెలుగు
వెలుగు చూపే తెలుగు
మాతృభాష తెలుగు
సరళ సుందరమైన భాష తెలుగు
అందరినీ ఆకట్టుకునే భాష తెలుగు
తెలంగాణ గడ్డపై పుట్టింది నా తెలుగు
తెలుగు ప్రజల సరసాన
ఇమిడింది తెలుగు
వెన్నెల అయ్యింది ఈ తెలుగు
వెలుగు చూసింది ఈ తెలుగు
భావాలు ప్రకటించాలన్న తెలుగు
బాధ పంచుకోవాలన్నా తెలుగు
తెలుగు తెలుగు తెలుగు
వెలుగు చూపే తెలుగు
వెలుగు వెలుగు వెలుగు
తెలుగు అంటేనే వెలుగు

**ఏ. పల్లవి, 10వ తరగతి...**

అమ్మ ప్రేమలాంటి స్వచ్ఛమైన భాషా
చిన్నారుల నవ్వుల అందమైన భాషా
అమృతం కంటె తియ్యనైన భాష
అందమైన మన తెలుగు బాష
అమ్మలా ఎల్లప్పుడు తోడుంటుంది
మన తెలుగు భాష
అమ్మ గోరుముద్ద మన తెలుగు భాష
రుచి రాగాల మన తెలుగు భాష
అమ్మ రూపమే మన తెలుగు భాష
అమృత జలపాతం నా తెలుగు భాష

**బి. హర్షవర్ధన్ 10 వ తరగతి**

అమ్మ ప్రేమలాంటి స్వచ్ఛమైన భాష
మధురమైన భష మన తెలుగు భాష
మాలాడెందుకు చక్కని భాష
వినడానికి వినసొపుపైన భాష
కనులకు ఇంపైన భాష
అందమైన భాష మన తెలుగు భాష
తేనే కన్నా తియ్యనైన భాష
అద్భుతమైన భాష
అమృతలాంటి మన భాష
తెలుగు భాష గొప్పదైనా భాష
ప్రకృతిలో మమేకమైన భాష
మన తెలుగు భాష..

**వి.వసంత్ కుమార్, 10 వ తరగతి**

# ఎన్‌హెచ్ 44పై రాకపోకలపై ఆంక్షలు

### భారీ వర్షలతో పలుచోట్ల కొట్టుకుపోయిన రోడ్డు- వాహనాలను దారి మళ్లించినట్లు ట్రిఫిక్ డిసిపి వెల్లడి

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో పలుచోట్ల 44వ నంబర్ జాతీయ రహదారి దెబ్బతింది. వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతుండటంతో అధికారులు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నుంచి ఎన్‌హెచ్ 44 వైపు వెళ్లే భారీ వాహనాలను దారి మళ్లిస్తున్నట్లు– సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ గజరావ్ భూపాల్ తెలిపారు. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న వాహనాలను మేడ్చల్ చెక్‌పోస్ట్ వద్ద మళ్లిస్తున్నట్లు– పేర్కొన్నారు. మేడ్చల్ చెక్‌పోస్ట్, సిద్దిపేట, కరీంనగర్, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ఆర్మూర్ మీదుగా ఆదిలాబాద్ వెళ్లాలని గజరావ్ భూపాల్ సూచించారు. పోలీసులకు ప్రయాణికులు సహకరించాలని ఆయన కోరారు. దూరప్రాంతాలకు వెళ్లే వారు ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు మళ్లింపు మార్గాలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. ప్రయాణికులకు సహాయం కోసం ట్రాఫిక్ పోలీసులు, హైవే పెట్రోలింగ్ బృందాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి సమీపంలో 44వ జాతీయ రహదారి ధ్వంసమైందని.. దీంతో 25 శాతం రాకపోకలు మాత్రమే జరుగుతున్నట్లు– ఆ జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర తెలిపారు. ఈ విషయాన్ని గమనించి వాహనదారులు మేడ్చల్–రామాయంపేట్–కామారెడ్డి–డిచ్‌పల్లి మార్గంలో కాకుండా ప్రత్యామ్నాయ దారుల్లో రాకపోకలు సాగించాలని సూచించారు. భారీ వాహనాలను మేడ్చల్ వద్ద.. సాధారణ వాహనాలను రామాయంపేట వద్ద మళ్లిస్తున్నట్లు– తెలిపారు. ప్రజలు దీన్ని గమనించాలని కోరారు. ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ మార్గంలో వెళ్లే వాహనదారులకు నిర్మల్ పోలీసులు పలు సూచనలు చేశారు. ఆదిలాబాద్ నుంచి కామారెడ్డి మీదుగా హైదరాబాద్ వెళ్లే వాహనదారులు నిర్మల్ సమీపంలోని కొండాపూర్ బ్రిడ్జి నుంచి ఎడమవైపునకు తిరిగి డైవర్షన్ మార్చుకుని వెళ్లాలని సూచించారు. కొండాపూర్ నుంచి మామడ, ఖానాపూర్‌మెట్, జగిత్యాల, కరీంనగర్ మీదుగా హైదరాబాద్ వెళ్లాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు.

# గోదావరి జలాల తరలింపులో శ్రీపాద కీలకం

**- మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారంలలో నీరు నిల్వ అసాధ్యం - ఈ మూడిరట్లో నిర్మాణ,నిర్వహణ లోపాలు ఉన్నాయి- కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా అదే**

**అల్లుడు స్వాతిముత్యం..మామ ఆణిముత్యం అంటూ సెటైర్లు - వరద ప్రభావిత ప్రాంతాల్లో సిఎం రేవంత్ ఏరియల్ సర్వే**

పెద్దపల్లి: గోదావరి జలాలను తెలంగాణలో ఎక్కడికి తరలించాలన్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌తో కలిసి వరదప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వచ్చిన వరదలతో పలువురు చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం శ్రీపాద ఎల్లంల్లిని పరిశీలించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. స్ట్రాటజిక్ లోకేషన్‌తో కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి అని.. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉందన్నారు. నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే ఎల్లంపల్లి దశాబ్దాలుగా నిలబడిరదని పేర్కొన్నారు. మేడిగడ్డ పనికిరాకుండా పోయింది. మేడిగడ్డ రిపేరు చేయకుండా.. అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు .. ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు. మేడారం, అన్నారం, సుందిళ్ల.. మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలి. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగేతే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయి. మేం.. 80వేల పుస్తకాలు చదవలేదు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దామని. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ– సూచనల ప్రకారం వెళ్తాం. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తాం అని సీఎం స్పష్టం చేశారు. వరద పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న సీఎం.. పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. కుండపోతగా కురుస్తున్న వానలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతకుముందు కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలపై సమీక్షించారు సీఎం రేవంత్‌రెడ్డి. అనంతరం మెదక్, పెద్దపల్లి జిల్లాలో సీఎం బృందం ఏరియల్ సర్వే చేసింది. అనంతరం వరదలపై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గోదావరి జలాలు గుండెకాయ అని ఉద్ఘాటించారు. కాళేశ్వరం ఘోష్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, మామ అల్లుడు ఎన్ని కుట్రలు చేసిన పాపాలు పోవని విమర్శించారు. అల్లుడు స్వాతిముత్యం.. మామ ఆణిముత్యమని ఎద్దేవా చేశారు. నీళ్లు నింపితే గ్రామాలే కొట్టుకపోతాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ అన్నారం, సుందిళ్ల ప్రాజెక్ట్‌లో లోపాలు ఉన్నాయని వెల్లడిరచారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో సాంకేతిక వైఫల్యం ఉందని తెలిపారు. డిజైన్లు, నిర్మాణం, నిర్వహణ లోపం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సిఎం, ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద నుంచి కామారెడ్డికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బయలు దేరారు. కామారెడ్డిలో ముంపు పరిస్థితులను పరిశీలించారు. 3 బ్యారేజీల్లో నీటిని ల్వ, ఎత్తిపోత క్షేమం కాదని ఎన్డిఎస్ఎ చెప్పిందని, నిర్మాణం, నిర్వహణలో లోపం ఉందని నిపుణుల కమిటీ– చెప్పిందని అన్నారు. నీరు నిల్వ చేశాక మొత్తం కూలిపోతే.. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**శ్రీ హవిషా హాస్పిటాలిటీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్**
(పూర్వపు శ్రీ మాత్రే పవర్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ & శ్రీ శక్తి ఎల్‌పిజి లిమిటెడ్)
CIN: L40102TG1993PLC015988
రిజిస్టర్డ్ ఆఫీస్ : వీనస్ ప్లాజా, బేగంపేట్, హైదరాబాద్-500016, ఇండియా
టెలి ఫోన్ : 040-27902929, 27905656
వెబ్‌సైట్ : www.srihavisha.in, ఇ-మెయిల్: info@srihavisha.in

**32వ వార్షిక సాధారణ సమావేశం మరియు ఇ-ఓటింగ్ సమాచారము మరియు నోటీసు**

ఈ నోటీసు ద్వారా సభ్యులకు తెలియజేయడమేమనగా 32వ వార్షిక సాధారణ సమావేశము (AGM) నాటి నోటీసులో తెలిపినట్లు వ్యాపార లావాదేవీలను పూర్తి చేయుటకు **20 సెప్టెంబర్, 2025 శనివారం రోజున సా.5.30 గం.లకు** వీడియో కాన్ఫరెన్స్ (VC) / ఇతర ఆడియో విజువల్ సాధనాల (OAVM) ద్వారా నిర్వహించబడును.

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ("MCA") ద్వారా జారీ చేసిన సాధారణ సర్క్యులర్‌ల నెం.లు. 20/2020, 02/2021, 19/2021 మరియు 21/2021 తేది: 05 మే 2020, తేది: 13 జనవరి 2021, తేది : 08 డిసెంబర్ 2021, మరియు 14 డిసెంబర్ 2021 మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (SEBI) (ఇకముందు "సర్క్యులర్లు"గా రెఫర్ చేయబడును). ద్వారా జారీ చేసిన SEBI/HO/CFD/CMD2/CIR/P1/2022/62 తేది : 13 మే 2022, SEBI/HO/CFD/CMD2/CIR/P/2021/11 తేది : 15 జనవరి, 2021 మరియు SEBI/HO/CFD/CMD1/CIR/P/2020/79 తేది : 12 మే 2020తో చదువబడుతూ జనరల్ సర్క్యులర్ నెం.02/2022, తేది : 05 మే, 2022లోని నిబంధన ప్రకారం కమాన్ వేదిక వద్ద సభ్యుల భౌతిక హాజరు లేకుండా వీడియో కాన్ఫరెన్సింగ్ (VC) /ఆడియో విజువల్ సాధనాల (OAVM) ద్వారా వార్షిక సాధారణ సమావేశం (AGM) నిర్వహించుటకు కంపెనీలకు అనుమతించినారు. కంపెనీల చట్టం, 2013 (చట్టము)లోని సంబంధిత నిబంధనలను అనుసరించి మరియు SEBI (లిస్టింగ్ అబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 (SEBI లిస్టింగ్ రెగ్యులేషన్స్)ను అనుమతిస్తూ, MCA మరియు SEBI సర్క్యులర్ల ప్రకారం కంపెనీ వారు 32వ AGM ను VC /OAVM ద్వారా నిర్వహించబడును. చట్టములోని సెక్షన్ 103 క్రింద కోరం ప్రయోజనార్థం VC /OAVM ద్వారా AGM కు హాజరైన వాటాదారులను లెక్కించబడును.

ఆర్థిక సంవత్సరం 2024-2025 కొరకు వార్షిక రిపోర్టులతో పాటు AGM నోటీసును కంపెనీ/ డిపాజిటరీల వద్ద నమోదైన ఇ-మెయిల్ చిరునామాలకు 22 ఆగస్టు, 2025 నాటికి ప్రయోజిత యజమానుల జాబితాలో లేదా సభ్యుల రిజిస్టర్‌లో తెలియజేసిన పేర్లతో గల సభ్యులకు 28 ఆగస్టు, 2025 గురువారం నాటికి పంపడమైనది. వార్షిక రిపోర్ట్‌తో పాటు AGM నోటిసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.srihavisha.in & స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైట్ [illegible]

[illegible]

cs@srihavisha.in కు సంప్రదించవచ్చును.

(11) అప్పటికప్పుడు కంపెనీ వారు ప్రకటిస్తున్న భవిష్యత్‌లో అందుకొను డివిడెండ్(లు)లలో ఏవైనా జరుగు జాప్యములను నివారించుటకు సభ్యులు వారి డిపాజిటరీల (డిమెటీరియలైజ్డ్ షేర్లు) కొరకు మరియు కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (భౌతికంగా సాగిన షేర్లు) వద్ద బ్యాంక్ వివరములను అప్‌డేట్ చేయవల్సిందిగా కోరడమైనది.

బోర్డు ఆదేశానుసారం
శ్రీ హవిషా హాస్పిటాలిటీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ తరపున
సం/-
ప్రదేశం : హైదరాబాద్ — శివయ్య పల్లా
తేది : 28.08.2025 — కంపెనీ సెక్రటరీ మరియు సంబంధిత అధికారి

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**రామకృష్ణాపురం చెరువు వరద ప్రవాహాన్ని దంసలాపురం ప్రధాన రహదారి వద్ద పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం (ప్రతినిధి, ఆగస్టు 28 (నినాదం) : భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చింతకాని మండలం రామకృష్ణాపురం చెరువు అలుగు పారే, ఉధృతి ప్రవాహాన్ని ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారి లోని దంసలాపురం వద్ద గురువారం వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాహనాల రాకపోకలను, ప్రజలు బ్రిడ్జ్ దాటకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు వర్షాల వల్ల తలెత్తే పరిస్థితులపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ప్రజలు అనవసరంగా బయటకు రావద్దని సూచించారు. [illegible] భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎటువంటి ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్ 1077, వాట్సాప్ సెల్ నెంబర్ 9063211298 లకు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. [illegible] ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. [illegible] కలెక్టర్ వెంట ఖమ్మం అర్బన్ తహసీల్దార్ [illegible] రంజిత్, కార్పోరేటర్ మేడరపు వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# ముంచెత్తిన వాన

భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షం
బ్యారేజ్‌లకు చేరుతున్న వరద నీరు
ప్రమాద స్థాయిలో మోరంచపల్లి వాగు
ఉప్పొంగిన వాగులు, వంకలు
ఇండ్లలోకి చేరిన వర్షపు నీరు
అస్తవ్యస్థంగా రవాణా వ్యవస్థ
రాకపోకలకు అంతరాయం





జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మూలంగా కురుస్తున్న భారీ వర్షాలు ముంచెత్తాయి. ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గత రెండు రోజులుగా జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. వర్షాలతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. పలు ప్రాజెక్టుల్లోకి భారీగా నీరు చేరడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువన వదులుతున్నారు. రెండు జిల్లాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. వాగులు వంకల్లోకి భారీగా వరద నీరు చేరుతుంది. అనేక ప్రాంతాల్లో వాగులు పొంగిపొర్లుతుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలు మండలాల్లో రోడ్లు డ్యామేజ్ అయ్యాయి. వర్షాల కారణంగా భూపాలపల్లి, తాడిచర్ల ఓసీపీల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. ఓసీపీల్లో వరద నీరు చేరి బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. దీంతో సింగరేణి సంస్థకు రోజుకు కోట్లలో నష్టం జరుగుతోందని అధికారులు వెల్లడించారు.

**ఉప్పొంగుతున్న వాగులు..**

జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లోని పలు మండలాల్లో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మహాముత్తారం మండలం పెగడపల్లి వద్ద పెద్ద వాగు పొంగి ప్రవహించడంతో కాటారం, మేడారం గ్రామాల ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. మహాముత్తారం మండలం బోర్లగూడెంలో ఇండ్లలోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ములుగు జిల్లాలోని మంగపేట, వెంకటాపూర్, ఏటూరు నాగారం మండలాల్లో వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. గ్రామాలలోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మేడారం జంపన్నవాగు పొంగి ప్రవహిస్తోంది. విస్తారంగా కురుస్తున్న వర్షాలు రెండు జిల్లాల ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేశాయి.

**మోరంచపల్లి వాగు మొదటి ప్రమాద హెచ్చరిక**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మోరంచపల్లి వాగు మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి దాటి ప్రవహిస్తుంది. ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేసి జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. ప్రజలు, వాహనదారులు ప్రభుత్వ అధికార యంత్రాంగం ఇచ్చే సలహాలు, సూచనలు కచ్చితంగా పాటించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తం ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.

**బ్యారేజ్‌లకు భారీగా వరద నీరు..**

సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్ (తుపాకులగూడెం బ్యారేజ్), శ్రీరామ సాగర్ ప్రాజెక్ట్, కడెంప్రాజెక్ట్, శ్రీపాదఎల్లంపల్లి ప్రాజెక్ట్, లక్ష్మిబ్యారేజ్ (మేడిగడ్డ బ్యారేజ్) ఇంద్రావతి నది నుండి భారీగా వరద నీరు వస్తున్నందున సమ్మక్క సాగర్ ప్రాజెక్టు (తుపాకులగూడెం బ్యారేజ్) గేట్ల ద్వారా సుమారు 7 లక్షల క్యుసెక్కులు నీటిని వదలనున్నారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్టు (తుపాకులగూడెం బ్యారేజ్) దిగువన గోదావరినది పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నదీ పరివాహక ప్రాంతంలో ఈత కొట్టడం, చేపలు పట్టడం, పశువులు, గొర్రెల కాపరులు, రైతులు, సామాన్య ప్రజలు గోదావరి నదిని దాటే ప్రయత్నం చేయవద్దని అధకారులు హెచ్చరించారు.

**అప్రమత్తమైన అధికార యంత్రాంగం...**

బారీ వర్షాల నేపథ్యంలో వరదలు వచ్చే అవకాశాలు కన్పించడంతో రెండు జిల్లాల అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఉప్పొంగుతున్న గోదావరినదితోపాటు ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులను అధికారులు పరిశీలిస్తూ జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేస్తున్నారు. అలాగే లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ప్రమాద స్థాయిలో గోదావరి, వాగులు ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా అధికారుల సూచనలు పాటించాలని చెబుతున్నారు.





**గాయత్రి షుగర్స్ లిమిటెడ్**
GAYATRI
రిజిస్టర్డ్ & కార్పొరేషన్ కార్యాలయం: బి-2, 2వ అంతస్తు, 6-3-1090, టి.ఎస్.ఆర్. టవర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500 082. తెలంగాణ, ఇండియా, ఫోన్: 040-23414823/4826 ఇమెయిల్: gayatrisugars@gmail.com,
CIN: L15421TG1995PLC020720
వార్షిక సాధారణ సమావేశం మరియు రిమోట్ ఇ-ఓటింగ్ నోటీసు

గాయత్రి షుగర్స్ లిమిటెడ్ యొక్క సభ్యుల 30వ వార్షిక సాధారణ సమావేశం (AGM) శుక్రవారం, సెప్టెంబర్ 19, 2025న ఉ.11:30 గం.లకు వీడియో కాన్ఫరెన్స్ (VC)/ఇతర ఆడియో విజువల్ విధానాలు (OAVM) ద్వారా జరుగుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడినది.

2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదిక, AGM సమావేశ నోటీసుతో సహా, కంపెనీ సభ్యులకు ఎలక్ట్రానిక్ విధానము ద్వారా పంపబడింది, వారి ఇమెయిల్ చిరునామాలు కంపెనీ/డిపాజిటరీ వద్ద నమోదు చేయబడినవి మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా జారీ చేసిన సర్క్యులర్‌ల ప్రకారం సమావేశం భౌతికంగా హాజరు లేకుండా నిర్వహించబడుతుంది. AGM నోటీసు మరియు వార్షిక నివేదికను మా వెబ్‌సైట్ www.gayatrisugars.comలో కూడా అప్‌లోడ్ చేయబడినవి.

కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 108 లోని నిబంధనల ప్రకారం, కంపెనీల (నిర్వహణ మరియు పరిపాలన) నియమాలు, 2014 లోని నియమం 20 మరియు SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్) నిబంధనలు, 2015 లోని నిబంధన 44 ప్రకారం, కంపెనీ భౌతికంగా లేదా డీమెటీరియలైజ్డ్ రూపంలో వాటాలను కలిగి ఉన్న తన సభ్యులందరికీ ఎలక్ట్రానిక్‌గా ఓటు వేయడానికి ఇ-ఓటింగ్ [illegible]

[illegible]

బోర్డు ఉత్తర్వు ద్వారా
గాయత్రి షుగర్స్ లిమిటెడ్ తరపున
సం/-
టి. సరితా రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN 00017122
తేది: 26.08.2025
ప్రదేశం: హైదరాబాద్

**HDFC BANK**
**హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్**
బ్రాంచ్: హెచ్‌డిఎఫ్‌సి హౌస్, ఇం.నెం.3-6-310, హైదర్‌గూడ రోడ్, బషీర్‌బాగ్, హైదరాబాద్ - 500029.
టెలి నెం: 18002100018/ 040-66588491 CIN L65920MH1994PLC080618 వెబ్‌సైట్: www.hdfcbank.com

**స్వాధీనతా ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్స్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 3తో చదువబడే సెక్షన్-13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ (ఇంతకుముందు హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ ఉత్తర్వు తేది: 17 మార్చి, 2023 ప్రకారం గౌరవనీయులైన ఎన్‌సిఎల్‌టి ముంబయి వారిచే ఆమోదించబడిన విలీన పథకం ప్రకారం ద్వారా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైంది) (హెచ్‌డిఎఫ్‌సి) వారి అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీత(లు) ఈ క్రింద వారి పేర్లతో సహా తెలియజేసిన బకాయి మొత్తమును వడ్డీతో సహా మరియు వర్తించబడే రేట్లతో సదరు నోటీసు/లు తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులలో తెలిపిన మొత్తము, అనుషంగిక ఖర్చులు, ధరలు, ఛార్జీలు మొ॥గు వాటిని నేటి వరకు/రుణం తీరేవరకు తిరిగి చెల్లించమని కోరడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత/లు/ చట్టబద్ధ వారసులు/ న్యాయ ప్రతినిధుల పేరు | రావలసిన బకాయి మొత్తము | డిమాండు నోటీసు తేదీ | స్వాధీనతా తేదీ | స్థిరాస్తి(లు) / సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీ పచ్చ రామకృష్ణ శ్రీమతి పచ్చ కాంతిశ్రీ యొక్క భర్త, (మరణించినందున) మరియు ఇతర తెలిసి మరియు తెలియని చట్టబద్ద వారసు(లు), చట్టబద్ధ ప్రతినిధి(లు), వారసులు మరియు అసైనీలు శ్రీ పచ్చ కాంతిశ్రీ (రుణగ్రహీత) [illegible] | తేది: 30 సెప్టెంబర్-2023* నాటికి రూ.30,39,857/- (రూపాయలు ముప్పై లక్షల [illegible]) | 14-నవంబర్-2023 | 25-ఆగస్టు-2025 (భౌతిక స్వాధీనం) | తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, అమీన్ పూర్ టౌన్, మరియు మండలం, బీరంగూడ శివారు వద్ద తేది 11.12.1980 నాటి గ్రామ పంచాయతీ ఆమోదిత లేఔట్ (భౌతిక కొలతల ప్రకారం 1068 చ.గ.లకు గాను) 42.72 చ.గ.ల. అవిభాజ్య వాటాతోపాటు ఒక కారు పార్కింగ్ మరియు కామన్ ఏరియాలు కలుపుకొని 975 చ.అ.లు. లేదా 90.58 చ.మీ.ల. విస్తీర్ణంతో 4వ అంతస్తులోని ఫ్లాట్ నం. 401 యావదాస్తి. [illegible] |
| 2 | శ్రీ కొప్పెర్ల నరేందర్ (రుణగ్రహీత) | తేది: 31 జనవరి-2025* నాటికి రూ.63,51,422.14 [illegible] | 19-ఫిబ్రవరి-2025 | 22-ఆగస్టు-2025 (లాంఛనప్రాయ స్వాధీనం) | [illegible] |
| 3 | శ్రీ పల్లా విజయ్ కుమార్ (రుణగ్రహీత) [illegible] | తేది: 31 జనవరి-2025* నాటికి రూ.80,48,268.59 [illegible] | 26-ఫిబ్రవరి-2025 | 23-ఆగస్టు-2025 (లాంఛనప్రాయ స్వాధీనం) | [illegible] |
| 4 | శ్రీ గోపిశెట్టి వెంకటేశ్వర్లు (రుణగ్రహీత) | తేది: 31 జనవరి-2024* నాటికి రూ.31,65,053/- [illegible] | 12-ఫిబ్రవరి-2024 | 23-ఆగస్టు-2025 (లాంఛనప్రాయ స్వాధీనం) | [illegible] |
| 5 | శ్రీ షేక్ జిలానిపాషా (రుణగ్రహీత) శ్రీమతి షేక్ షకీలా (సహ-రుణగ్రహీత) | 29-ఫిబ్రవరి-2024* నాటికి రూ.34,72,176/- [illegible] | 23-మార్చి-2024 | 23-ఆగస్టు-2025 (లాంఛనప్రాయ స్వాధీనం) | [illegible] |
| 6 | శ్రీ కొండల్ రావు రాంపెల్లి (రుణగ్రహీత) | 31-జనవరి-2025* నాటికి రూ.18,17,829.91 [illegible] | 25-ఫిబ్రవరి-2025 | 22-ఆగస్టు-2025 (లాంఛనప్రాయ స్వాధీనం) | [illegible] |

[illegible] హెచ్‌డిఎఫ్‌సి వారి అధీకృత అధికారి/లు పైన తెలిపిన స్థిరాస్తి(లు)/సెక్యూర్డ్ ఆస్తి(లు)ను పైన తెలిపిన తేదిన లాంఛనప్రాయ స్వాధీనం [illegible] చట్టబద్ధ వారసులు(లు) మరియు న్యాయ ప్రతినిధులు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా పైన తెలిపిన స్థిరాస్తి(లు)/ సెక్యూర్డ్ ఆస్తి(లు)లపై [illegible]ము, జరిపినట్లయితే హెచ్‌డిఎఫ్‌సి వారికి తనఖా క్రింద వర్తించును. [illegible] (8)లోని సదుపాయములను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డ్ ఆస్తి/లను విడిపించుకొనుటకు ఇదే సరైన సమయమని భావించమని కోరుతూ రుణగ్రహీత/లు/ [illegible] ప్రతినిధులు(లు) అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 28-ఆగస్టు-2025
రిజిస్టర్డ్ కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పారెల్ (వెస్ట్) ముంబయి - 400013
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ కొరకు
సం/-
అధీకృత అధికారి

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093 www.hindujahousingfinanace.com,
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.

**అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేదీ & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ సాయికుమార్ సిరికొండ (రుణగ్రహీత), 2. శ్రీమతి ఉపేంద్ర సిరికొండ (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. సి-59, చిల్లంచెర్ల, చిల్లంచెర్ల, గంగమ్మ దేవాలయం దగ్గర, రూరల్, మహబూబాబాద్, తెలంగాణ, భారతదేశం - 506315. మరియు డి.నెం. 3-38/13, చిల్లంచెర్ల (గ్రామం), మహబూబాబాద్(జిల్లా), తెలంగాణ, చిల్లంచెర్ల, గంగమ్మ దేవాలయం దగ్గర, రూరల్, మహబూబాబాద్, తెలంగాణ, భారతదేశం - 506315. రుణ ఖాతా నెం.లు AP/WGL/KMAM/A000000096. | 10.05.2025 Rs.7,96,659/- | 28-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఆస్తి షెడ్యూల్: జిల్లా పరిషత్ మమబూబాబాద్ మరియు జిల్లా రిజిస్ట్రార్ వరంగల్, సబ్ రిజిస్ట్రార్ మహబూబాబాద్ గ్రామ పంచాయతీ, మరిపెడ, మండల పరిషత్, గ్రామ పంచాయతీ చిల్‌చుర్ల, గంగమ్మ ఆలయం సమీపాన, డోర్ నెం. 3-83/13 (అస్సెస్‌మెంట్ నెం.503), 709.54 చ.అ.ల విస్తీర్ణముతో ఆర్‌సిసి రూఫ్ గృహము మరియు 177.41 చ.మీ.లకు సమానమైన 212.22 చ.అ.ల ఇంటితో కలుపుకొని భూమి యావదాస్తి. తూర్పు: రోడ్డు, పశ్చిమం: ఆర్ కొమురయ్య ఇల్లు, ఉత్తరం: చెల్లమల్ల యంజల ఇల్లు, దక్షిణం: దువా రమణ మరియు సిహెచ్ ముత్తయ్య ఇల్లు. | | |
| 2 | 1. శ్రీ ప్రసాద్ బానోతు (రుణగ్రహీత), 2. శ్రీమతి సుప్రియ బానోతు (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: 3-39, లక్ష్మీతాండ, మెయిన్ రోడ్, లక్ష్మీ తాండ, మెయిన్ రోడ్, గ్రామీణ, కల్లూర్, తెలంగాణ, భారతదేశం - 507209. రుణ ఖాతా నెం.లు: AP/WGL/KMAM/A000000151. | 25.04.2025 Rs.15,09,080/- | 26-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఆస్తి షెడ్యూల్: ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, కల్లూరు రెవెన్యూ, హనుమతాండ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 592/2 లోని ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 637.1 చ.అ.లు మరియు ఎల్ & బి: 72 చ.అ.లు మొత్తం: 709.15 చ.అ.ల, 223.5 చ.గ.ల విస్తీర్ణము గల నెం. 3-39 (కొత్తది), 10-151 (పాతది) గల ఇల్లు యావదాస్తి. సరిహద్దులు:- ఉత్తరం: బి.కిరణ్ కుమార్ ప్లాట్, దక్షిణం: ఖమ్మం నుండి సత్తుపల్లి వరకు ర & భ రోడ్డు, తూర్పు: బి.రామారావు ఇల్లు, పశ్చిమం: బి.లాలు ఇల్లు. | | |
| 3 | 1. శ్రీ సుధాకర్ తగరం (రుణగ్రహీత), 2. శ్రీమతి ప్రేమల తగరం (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 8-15, మెయిన్ రోడ్, కొణిజర్ల, మెయిన్ రోడ్, గ్రామీణ, కొణిజర్ల, తెలంగాణ, భారతదేశం - 507305. మరియు: ఇం.నం: 1-19/1, తనికెళ్ల, కొణిజర్ల, కొణిజర్ల, తెలంగాణ, మెయిన్ రూరల్, భారతదేశం 507305. రుణ ఖాతా నెం.లు AP/WGL/KMAM/A000000262. | 10.05.2025 Rs.5,17,714/- | 26-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఆస్తి షెడ్యూల్: ఖమ్మం జిల్లా- 507305, ఆధార్ నంబర్:310783760347, తనికెళ్ల గ్రామం, కొణిజెర్ల మండలం, 428.50 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా మరియు 91.5 చ.గ.ల విస్తీర్ణములో ఇం.నెం. 1-19/1 గల నివాస గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జిపి రోడ్, పశ్చిమం: సెయింట్ అలోయ్స్ స్కూల్ ప్లేస్, ఉత్తరం: సి.పార్వతి ఓపెన్ ప్లేస్, దక్షిణం: టి.ప్రభాకర్ ఇల్లు. | | |
| 4 | 1. శ్రీ ప్రభాకర్ తగరం (రుణగ్రహీత), 2. శ్రీమతి మణెమ్మ తగరం (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: 8-18, తనికెళ్ల, తనికెళ్ల, మెయిన్ రోడ్, రూరల్, కొణిజెర్ల, తెలంగాణ, భారతదేశం - 507305. మరియు 7-19/1, తనికెళ్ల, మెయిన్ రోడ్, రూరల్, కొణిజెర్ల, తెలంగాణ, భారతదేశం- 507305 రుణ ఖాతా నెం.లు AP/WGL/KMAM/A000000273. | 10.05.2025 Rs.4,42,856/- | 26-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఆస్తి షెడ్యూల్: ఖమ్మం జిల్లా- 507305, ఆధార్ నెం. 266727985767, కొణిజర్ల మండలం, తనికెళ్ల గ్రామం, 431.0, విస్తీర్ణము చ.186.0లు అందుగల ఆర్‌సిసి నిర్మాణ వైశాల్యము ఎల్.బి.తో ఇం.నెం. 7-191 గల నివాస గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జిపి రోడ్, పశ్చిమం: సెయింట్ అలోయ్స్ స్కూల్ ప్లేస్, ఉత్తరం: టి.సుధాకర్ ఇల్లు, దక్షిణం: టి.శ్రీను ఇల్లు. | | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 29-08-2025 — సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com,
హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు)ల పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ రవీందర్ కుమార్ మిఠాయి తండ్రి నరసింహా (రుణగ్రహీత), 2. ఎం. సరిత భర్త రవీందర్ కుమార్ (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 1-7-131/39, హరి నగర్, ముషీరాబాద్, హైదరాబాద్; తెలంగాణ, ఇండియా-500020. రుణ ఖాతా నెంలు. AP/HDB/HYDB/A000000447 & AP/HDB/HYDB/A000000596. | 24/02/2025 రూ. 15,51,717/- | 23-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి షెడ్యూల్: ఎస్ఆర్ఓ చిక్కడపల్లి పరిధి క్రింద తెలంగాణ, హైదరాబాద్, జమిస్తాన్‌పూర్, దైరా హరి నగర్ వద్ద 54 చ॥గ॥లు మరియు 10 చ॥గ॥ల కామన్ ప్యాసేజ్ గల ఇంటి నెం. 1-7-131/39 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కామన్ ప్యాసేజ్, దక్షిణం: రాజయ్య ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: కామన్ ఏరియా & 1-7-131/19/ఎలోని భాగము. | | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 29.08.2025, — సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక తీజ్

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (ములుగు) (నినాదం):** బంజారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయాన్ని చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది తీజ్ పండుగ అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలో లంబాడ తీజ్ పండుగ ఉత్సవాల్లో డిఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి లతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడి సమాజం ఆచార సంప్రదాయాలు ఎంతో గొప్పవని, వాటిని తరతరాలకు అందించడం అభినందనీయమన్నారు. తీజ్ పండుగ లాంటి వేడుకలు కేవలం మతపరమైనవి కాకుండా, సామాజిక ఐక్యతకు, సాంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకలని అన్నారు. ఈ ఉత్సవాల ద్వారా సమాజంలో ఆనందం, ఐక్యత పెరుగుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి సమాజ ప్రముఖులు గోవింద నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిటిపిఎస్ యాష్ పాండుతో నాణ్యమైన ఇటుకలు

## తయారు చేసే విధానాన్ని పరిశీలించిన కలెక్టర్




**మణుగూరు ఆగస్టు 28 (నినాదం):** భద్రాద్రి పవర్ ప్లాంట్ ద్వారా విడుదల అయ్యే యాష్ ప్లాంట్ పై ఇప్పటివరకు అనేక విమర్శలు ప్రతి విమర్శలతో పవర్ ప్లాంట్ పై అనేక ఆరోపణలు కూడా వచ్చాయి. బి టిపిఎస్ ద్వారా బయటికి విడుదల చేసే యాష్ పాండు వ్యర్థంతో నాణ్యమైన ఇటు కలు తయారు చేసే విధానాన్ని ఇటీవలే పవర్ ప్లాంట్ యాష్ ప్లాంట్ దగ్గర ఉన్న దమ్మక్క పేటలో ఈ విధానాన్ని ప్రయోగా త్మకంగా తయారు చేశారు. ఈ యాష్ ప్లాంట్ విధానం నాణ్యమైన (బ్రిక్స్) తయారు విధానాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం బీటీపీఎస్ ప్లాంట్ ను ఆయన సందర్శించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమ ద్వారా వచ్చిన యాష్ ప్లాంట్ ను ఇసుక సిమెంటు ఫ్లైయాష్ క్లే వంటి మిశ్రమాలతో నాణ్యమైన ఇటుకలనుతయారు చేసే విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. బి టి పి ఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న మాట్లాడుతూ రాబోవు నెల 30 తారీఖు బిటిపిఎస్ లో మూడు మిషన్లతో విబి న్న కాంబినేషన్లతో నాణ్యమైన ఇటుక లను తయారు చేసి ప్రాక్టికల్ గా చూపిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇందులో లబ్ధిదారులు మరియు సిబ్బంది ఔత్సాహికులు పాల్గొని ప్రత్యక్షంగా నేర్చుకునే అవకాశం ఉంటుం దని ఇది ఉపాధి అవకాశానికి కూడా ఉప యోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు లబ్ది దారులకు అలాగే ఉపాధి హామీ పనులకు తక్కువ ధరలో మంచి నాణ్యమైన ఇటు కలను అందుబాటులో తేవటం ఇందులో ప్రధాన ఉద్దేశం గా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి వ్యర్థ పదార్థాలతో నాణ్యమైన (బ్రిక్స్) ను తయారు చేయటం చాలా సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. ఇప్పటివరకు యాష్ ప్లాంట్ పై వచ్చిన విమర్శలను తిప్పికొడుతూ బి టి పి ఎస్ సంచలనాత్మకమైన ప్రయోగాలను చేసి వారిసమర్థతను నిరూపించుకుందని కలెక్టర్ అన్నారు.ఇటువంటి యాష్ ప్లాంట్లతో తయా రయ్యే ఇటుకల ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పిస్తుందని నిరు ద్యోగి యువకులు కూడా పాల్గొనవచ్చని ఇది గ్రామీణ కుటీర పరిశ్రమగా ఉంటుందని కలెక్టర్ పేర్కొ న్నా రు.ఇటువంటి నాణ్యమైన ఇటుకలను ఇంది రమ్మ ఇల్లు నిర్మాణానికి ముందుగా ఉపయో గించాలని కలెక్టర్ పేర్కొన్నారు.యాష్ ప్లాం ట్ ద్వారానాణ్యమైన ఇటుకల తయారీ విధా నాన్ని ప్రయోగాత్మకంగా చేసిన ఇంజ నీరిం గ్ అధికారులను ఆయన అభినం దించారు. కార్యక్రమంలో బిటిపిఎస్ సూపరిటెంట్ అండ్ ఇంజనీర్లు పంచాయతీరాజ్ఉపాధి హామీ హౌసింగ్ విభాగాలకు చెందిన ఇం జనీర్లతో పాటు, యాష్ప్లాంట్ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠాలు బోధించిన కలెక్టర్

**ఉపాధ్యాయుల హాజరు పట్టిక పరిశీలన**

**డిజిటల్ పద్ధతుల్లో బోధన ప్రాముఖ్యం: కలెక్టర్ సంతోష్**




**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 28 (నినాదం):** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ పాఠా లు బోధించారు. గురువారం నాగర్ కర్నూలు నియో జకవర్గం తెలకపల్లి మండలంలోని కారువంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మి కంగా సందర్శించారు. అనంతరం కలెక్టర్ ఉపాధ్యా యుడుగా మారి గణితం సులభంగా అర్థమ య్యేలా 9వ,10వ తరగతుల విద్యార్థులకు గణిత సబ్జెక్ట్ లో సులభతరంగా అర్థమయ్యే మెలకువలు నేర్పించారు. గణిత శాస్త్రాన్ని అర్థం చేసుకుంటే చాలా సులభమని, పరీక్షల్లో ప్రశ్నలకు జవాబులు రాయవచ్చునని ఉదాహరణలతో విద్యార్థులకు కలెక్టర్ వివరించారు. స్లోలర్నర్స్ (నెమ్మదిగా నేర్చుకునే విద్యార్థులు) కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వారికి చిన్నచిన్న ఉదాహ రణ లు చూపిస్తూ, దశలవారీగా బోధిస్తే గణితం కూడా సులభంగా అర్థమవుతుందని అర్థమయ్యే విధంగా చెప్పారు. విద్యార్థులకు గణితం సులభంగా అర్థమ య్యేలా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. డిజిటల్ విధానం ద్వారా పాఠాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించి, విద్యార్థుల పరిజ్ఞానాన్ని పెం పొందించాలని కలెక్టర్ సూచిం చారు. ఉపాధ్యా యుల హాజరు వివరాలను పరిశీలించారు. హాజరు కాని ఉపాధ్యాయులపై కలెక్టర్ ఆరా తీశారు. ఉపాధ్యాయులు ఎందుకు హాజరు కాలేదు వివరాలను ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. పాఠ శాల ఆవరణలో పరిశుభ్రత అత్యంత ముఖ్యమని కలెక్టర్ చెప్పారు. శుభ్రత పాటిం చడం వలన విద్యా ర్థులలో ఆరోగ్యకరమైన వాతావ రణం ఏర్పడుతుం దని, పచ్చదనం కోసం మొక్కలు నాటి పాఠశాల అందాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని ఆయన తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో వండాలని, విద్యార్థులకు రోజువారి మెనూపరంగా గుడ్డును అందించాలని సూచించారు. అనంతరం కారువంగా ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు.వర్షంతో తరగతి గదుల పైకప్పు లీకేజీని కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల తరగతి గదుల పక్కనుండి వెళ్తున్న మురుగు నీటి కాలువను పరిశీలించారు. మరమ్మతులకు కావలసిన ప్రతిపాదనలను రూపొందించి అందజేయాలని ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డిని కలెక్టర్ ఆదేశించారు కలెక్టర్ వెంట ఇన్చార్జి హెచఎం మురలీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు..

## రేషన్ కార్డులను పంపిణీ చేసిన మేయర్



**ఖమ్మం, ఆగస్టు 28(నినాదం):** రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ఆదేశానుసారం కాంగ్రెస్ డివిజన్ ఇన్చార్జ్ కాంపాటి వెంకన్న ఆధ్వర్యంలోకార్యక్రమాలు గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా మేయర్ నియోజకవర్గ మాట్లాడుతూ ఖమ్మం కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి..ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో ఈరోజు 43వ డివిజన్ నెహ్రూ నగర్ కు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు లకు 43వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కాంపాటి వెంకన్న ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునకొల్లు నీరజ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్లమంజూరు పత్రాలు, రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. మంత్రి తుమ్మల ప్రత్యేక శ్రద్ధతో నగరంలో వేగవంతంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలు జరుగుతున్నట్టు ఆమె తెలిపారు. కార్యక్రమంలో నగర నాయకులు ముక్కర్, వార్డ్ ఆఫీసర్ నెల్లూరి సింధు, కుక్కల. గురుమూర్తి, దోతుల చైతన్య, ఎండి. గౌస్, ఇజికాల లత, గుంటి భవాని, పావు రాళ్ళ అనంత రాములు, పూర్ణ, ఉపేందర్, బాలు, శంకర్, పృథ్వి, మహేష్, రేషన్ డీలర్ రోజా రమణి, జవాన్ శివారెడ్డి, కిరణ్, అశోక్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలపై ఎంపీ అర్వింద్ ఆరా

**అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించండి**

**కలెక్టర్ సీపీలకు ఫోన్ లో మాట్లాడిన ఎంపి**



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 28 (నినాదం):** నిజామాబాద్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలపై నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి ఆరా తీశారు. అకస్మాత్తుగా వచ్చిన భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్,సీపీ లతో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. సిరికొండ, ధర్ప ల్లి, ఇందల్ వాయి మండలాల్లో వర్ష ప్రభావం తీవ్రంగా ఉన్నదని, చాలా గ్రామాలు నీట మునిగిపో యిన విషయాలను ఆయన కలెక్టర్, సీపీ దృష్టికి తీసుకెళ్లారు. వినాయక చవితి పండుగ సెలవు దినమైనప్పటికీ, అధికారులు బాధ్యతతో పనిచేశారని, రానున్న రెండు రోజులు జిల్లాకు రెడ్ అలెర్ట్ ఉన్నందున ఇదే స్ఫూర్తితో బాధ్యతలు నిర్వహించి ఎలాంటి ప్రాణ నష్టం జరగ కుండా, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరద బాధితులను సమీపంలోని పునరా వాస కేంద్రాలకు తరలించి, కనీస సౌకర్యాలు అందించాల న్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే అధికారులు ఆస్తి,పంట నష్టం పై నివేదిక అందజేసి, నష్టపరిహారంపై ప్రభు త్వానికి నివేదికలు అందజేయాలని కోరారు. నష్టపరిహారంపై తాను కూడా ముఖ్యమంత్రికి లేఖరాస్తానని, విపత్తు నిర్వహ ణపై హోం శాఖకు సైతం నివేదిస్తానన్నారు. మరోవైపు ప్రజల కు కూడా ఎంపీఅర్వింద్ కీలక సూచనలు చేశారు. అత్య వసరమైతే తప్ప ప్రజలు ప్రయాణాలు చేయకుండా అధికా రులకు సహకరించాలన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు 39 గేట్లు ఎత్తినందున పరివాహక ప్రాంత ప్రజలు, పశువుల కాపరులు గోదావరి పరిసర ప్రాంతాలకి వెళ్లకుండా ఉండాలని కోరారు. వినాయక చవితి దృష్ట్యా, మండపాల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## వినాయకునికి దేవబత్తిని కిషోర్ ప్రత్యేక పూజలు




**ఖమ్మం, ఆగస్టు 28(నినాదం):** వినాయక చవితి సందర్భంగా స్థానిక గోపాల పురం శివ డివిజన్ నందు బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు దేవ బత్తిని కిషోర్ స్వగృహం నందు వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసినారు ఈ సందర్భంగా దేవబత్తిని కిషోర్ మాట్లాడుతూ ఈ సవత్సరంలో ప్రజలందరూ ప్రత్యేక భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు అని అన్నారు. కార్యక్రమానికి భక్తులు బంధువులు పెద్దఎత్తున పాల్గొన్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చంద్ర సాగర్ సీడ్ ఫామ్ కు కొత్త మొలకలు

**మత్స్యకారులకు అవగాహన**


**25 లక్షల లార్వా ఉత్పత్తి**

**మత్స్యశాఖ నాగర్ కర్నూల్ ఏ డి డాక్టర్ రజిని**



**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 28 (నినాదం):** గత ఎనిమిది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న చంద్రసాగర్ సీడ్ ఫామ్ కు కొత్త మొలకలు వచ్చాయి. గత ఏప్రిల్ నెలలో మొదలు పెడితే ఆగస్టులో చేప పిల్లల ఉత్పత్తి ప్రారంభమైందని నాగర్ కర్నూల్ జిల్లా మత్స్యశాఖ ఏడి డాక్టర్ రజిని తెలిపారు.మత్స్యకారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి వారికి అవగాహన కల్పిం చామని గుర్రపుడెక్క నాగర్ కర్నూల్ జిల్లాలో లేకపోవడంతో హైదరాబాద్ మహబూబ్ నగర్ ఆంధ్ర ప్రాంతం నుంచి కూడా గుర్రపుడెక్కను తెప్పించామన్నారు. తెలంగాణ ప్రాంతంలో బంగారు తీగ చేప (బ్రీడర్స్) లేకపోవడంతో ఆంధ్ర ప్రాంతం నుండి 500 బంగారు తీగ చేపల బ్రీడర్స్ తెప్పించామని వాటితో ఆగస్టు 23న ప్రయోగం ప్రారంభించామని ఆ ప్రయోగం విజయవంతమై 25 లక్షల లార్వా ఉత్పత్తి అయిందని చేప పిల్లల ఉత్పత్తికి కృషి చేస్తున్నామని తెలిపారు.

## మాజీ ఏఎంసీ చైర్మన్ మానుకొండ ఘనంగా జన్మదిన వేడుకలు.



**ఖమ్మం, ఆగస్టు 28(నినాదం ):** మాజీ ఏఎంసీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ జన్మదిన వేడుకలను గురువారం తన నివాసంలో కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు తీసుకొచ్చిన కేక్ ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యకర్తలు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. తాను ఎల్లప్పుడూ కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటానని, గ్రామంలో ఉన్న మౌలిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, కాంగ్రెస్ నాయకులు భుక్య భాస్కర్, ఆత్మ చైర్మన్ దిరిశాల వెంకటేశ్వర్లు, బండి నాగేశ్వరరావు, బండి ఎంకన్న, బుచ్చిబాబు, దుస్సా నగేష్, నర్సిరెడ్డి, కోటేష్ నాయక్, ప్రేమ్ కుమార్, పూర్ణచంద్రరావు, లక్ష్మణ్ తదితరులున్నారు.

# డిజిటల్ ఓటర్ల జాబితాను విడుదల చేయాలి

## మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు వంగూరి జయశంకర్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 28 (నినాదం) :** భారత రాజ్యాంగం ప్రకారం 2023లో ఎలక్షన్ కమిషన్ నిర్వహించిన డిజిటల్ ఓటర్ల జాబితాను వెంటనే విడుదల చేయాలని మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు వంగూరు జయశంకర్ అన్నారు గురువారం స్థానిక నాగర్ కర్నూల్ గీతాంజలి కాలేజీలో విద్యార్థుల చేత పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఫేక్ ఓట్లను కట్టడి చేయాలని ఓటు చోరీ చేసిన వారిని శిక్షించాలని భారత రాజ్యాంగాన్ని కాపాడాలని ఈ ఉద్యమం చేస్తున్నట్లు తెలిపారు రాహుల్ గాంధీ చేస్తున్న న్యాయపోరాటానికి యావత్ సమాజం మద్దతుగా ఉందని తెలిపారు ఓటు చోరీ చేసిన వ్యక్తులను రాజ్యాంగబద్ధంగా శిక్షించాలని ఎలక్షన్ కమిషన్ ను కోరారు ఈ కార్యక్రమంలో పోలే నరేందర్ శరత్ మూర్తి మల్లేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రామగిరి- రఘుపతి పేట వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలి**

**అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ బాదావత్ సంతోష్**




**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 28 (నినాదం ):** గురువారం నాగర్ కర్నూల్ నియోజకవర్గం తెలకపల్లి మండల పరిధిలోని రామగిరి రఘుపతిపేట రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీటిని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులతో కలిసి పరిశీలించారు. భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా తెలకపల్లి మండలం రామగిరి కల్వకుర్తి మండలం రఘుపతిపేట గ్రామాలకు వెళ్లే రోడ్డు మీదకు వరద నీరు చేయడంతో ప్రజల రాకపో కలను పూర్తిగా నిరోధించాలన్నారు. 24 గంటలు పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధి కారులను ఆదేశించారు. వంతెన నిర్మాణ పనులను ప్రమాణాలు పాటించి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుత వర్షాలు కొనసాగుతున్న సమయంలో ఎలాంటి నిర్లక్ష్యం చూపకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా నీటిమునిగే తక్కువ ప్రదేశాలు, వంతెనలు, వాగులు, చెరువులు వంటి నీటిమునిగే ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా జాగ్రత్త వహిం చా లన్నారు. జిల్లాలోని మండల,గ్రామస్థాయి అధికార యంత్రాంగం నిరంతరం అప్రమ త్తంగా ఉండాలని, ప్రజల నుండి వచ్చే సమాచారంపై వెంటనే స్పం దించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశిం చారు.సహాయకచర్యల కోసం తహసీల్దార్లు, ఎమ ర్జెన్సీ టీములు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వాతావరణశాఖ ముందస్తు సమాచారం ప్రకారం ప్రజలు, యంత్రాంగం అప్రమ త్తంగా ఉండాలని తెలిపారు.కలెక్టర్ వెంట తెలకపల్లి తహసిల్దార్ జాకీర్ అలీ, ఎంపీడీవో శ్రీనివాసులు ఉన్నారు.

# వరద స్థితిగతులపై కలెక్టర్‌తో ఎంపీ రవిచంద్ర సమీక్ష



**ఖమ్మం, ఆగస్ట్, 28(నినాదం):** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ ఆదేశాల మేరకు.. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఖమ్మం జిల్లాలో సంభవించే వరద స్థితిగతులపై రాజ్యసభ ఎంపీ వద్ది రాజు రవిచంద్ర సమీక్షించారు. ఖమ్మం జిల్లా పర్యటన లో ఉన్న ఆయన.. ఈ మేరకు ఖమ్మం కలెక్టర్ అనుదీప్‌తో ఫోన్లో మాట్లాడి భారీ వర్షాలు, వరదల గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతానికి జిల్లాలో ఇబ్బంది లేదని, గురువారం కూడా భారీ వర్షం కురిస్తే వరదపోటు ఉండే ప్రమాదం ఉందని కలెక్టర్ తెలిపారు.ఒక వేళ అలాంటి పరిస్థితే వస్తే ఎదుర్కో వడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని ఎంపీ వద్దిరాజు కు కలెక్టర్ అనుదీప్ నివేదించారు. ఒకవేళ వరద తలెత్తే పరిస్థితి వస్తే ఎదుర్కొనేందుకు బిఆర్ఎస్ నుంచి కూడా అవస రమైన సహకారం అందిస్తామని ఎంపీ రవిచంద్ర ఈ సందర్భంగా కలెక్టర్ కు తెలియజేశారు.

# వరదల పట్ల విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**ఎన్పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి**



ఏర్పాటు చేసిన వర్షాల అత్యవసర సమీక్షా సమావేశంలో ఎన్పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగి ఇలాంటి విపత్తు సమయంలో రేయింబవళ్ళు

**మెట్ పల్లి, (నినాదం):** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వచ్చే ఆకస్మిక వరదల నేపథ్యంలో విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతినే ప్రమాదం ఉందని, వాటి రక్షణ కు అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొని వినియోగారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందజేయడానికి అధికా రులు, క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎన్పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి సూచించారు. నిర్మల్, కామారెడ్డి పర్యటనలో భాగంగా మార్గమధ్యం లో మెటుపల్లి డివిజన్ కార్యాలయంలో కష్టపడి పనిచేయాలని, ప్రమాదాలు ముందే ఊహించి తక్షణం స్పందించాలని, అన్ని రక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా హితవు పలికారు. ప్రతీ సెక్షన్ లో కాంట్రాక్టర్లను యంత్రాలు, కార్మికులతో సిద్ధంగా ఉంచాలని స్తంభాలు, సామగ్రి నిలువ ఉంచుకోవాలని అధికారులను ఎన్పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో మెటుపల్లి డీఈ మధుసూదన్, ఏడీఈ దురుశెట్టి మనోహర్, ఏఈలు అమరేందర్, రవి, ప్రదీప్, శివకుమార్, శ్రీనివాస్, అజయ్ మరియు జేఏఓలు రాజశేఖర్, కరీం, రాజేష్, తిరుపతిరావు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నవరాత్రులు పూజలు చేయాలి : ఎస్సై పి రామారావు



**వైరా ఆగస్టు 27 (నినాదం) :** వినాయక చవితి పర్వదినం ప్రజల జీవితాల్లో వెలుగులను నింపాలని వైరా ఎస్ఐ పుష్పాల రామారావు అన్నారు. వైరా మండలంలోని విప్పలమడక గ్రామ రామాలయంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకునికి వైరా ఎస్ఐ పుష్పాల రామారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ కు ఉత్సవ్ కమిటీ సభ్యులు శాలువా కప్పి మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామారావు మాట్లాడుతూ గణేష్ నవరాత్రుల సందర్భంగా భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించాలని కోరారు. విప్పలమడక గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినం రోజే అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని, శోభాయాత్రలను భక్తిశ్రద్ధతో జరపాలని కోరారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అపస్మృతులు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, కొల్లికొండ వీరభద్రం, మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై రామారావు



**వైరా ఆగస్టు 28 (నినాదం)** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వైరా ఎస్సై పి రామారావు అన్నారు .గురువారం వైరాలోని లోతట్టు ప్రాంతాలు అయినా రాజీవ్ నగర్ కాలనీ , ఇందిరమ్మ కాలనీ ప్రాంతాలను మున్సిపల్ సిబ్బందితో కలిసి ఎస్సై రామారావు పర్యటించారు.లోతట్టు వరద ప్రవాహం పక్కన ఉన్న కుటుంబాలను అక్కడ నుంచి తరలించారు.వరద ప్రవాహం పెరిగితే పునరావస కేంద్రానికి తరలించే విధంగా ఏర్పాట్లు కూడా చేశారు. వైరా మండలం స్నానాల లక్ష్మీపురం ,ముసలమడుగు గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని , వర్షాలు ఇదేవిధంగా కురిస్తే వరద ప్రభావం పెరిగి రిజర్వాయర్ అలుగుల ద్వారా వైరా నది ఉధృతంగా ప్రహరించే ప్రమాదం ఉందని, ఎప్పటికప్పుడు ప్రజలు వరద ప్రవాహాన్ని గమనిస్తూ ఉండాలని ఆయన తెలిపారు, నీటి ప్రవాహం వద్దకు వెళ్లినవారు నీటిలో దిగి ప్రమాదాలకు గురి ఆవద్దని ఆయన సూచించారు.

# అందరూ అప్రమత్తంగా ఉండాలి

**సీ.పీ సాయి చైతన్యతో కలిసి వరద ఉధృతిపై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సమీక్ష**



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 28 (నినాదం) :** రానున్న 48 గంటల పాటు నిజామాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికలు చేసిన దృ ష్ట్యా అన్నిశాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండా లని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. పట్టణాలు, గ్రామాలు, తండాలలో ప్రజలను కూడా అప్రమత్తం చేయా లని, ఎక్కడ కూడా ఏ చిన్న అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తో కలిసి కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఉదయం నుండి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో నెలకొని ఉన్న పరిస్థితులను సమీక్షించారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాల వల్ల ఎక్కడెక్కడ చెరువులు, కుంటలు, వాగులు తెగిపోయాయి, ముంపునకు గురైన నివాస ప్రాంతాలు, దెబ్బతిన్న రోడ్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, కొట్టుకుపోయిన ట్రాన్స్ఫార్మర్లు తదితర వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, క్షేత్ర స్థాయి అధికారులకు తక్షణ సహాయక చర్యలపై దిశా నిర్దేశం చేశారు. వరద ముంపునకు గురయ్యే ప్రమాదం పొంచి ఉన్న గ్రామాలు, తండాల ప్రజలను హుటాహుటిన పునరావాస కేం ద్రాలకు, సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారు లను ఆదేశించారు. వరద ఉధృతి పెరిగే అవకాశాలు ఉన్నందున అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, ప్రజలను కూడా మైకుల ద్వారా అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన గ్రామాలలో తక్షణమే విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది కార్యస్థానాల్లో అందు బా టులో ఉంటూ, క్షేత్రస్థాయి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిం చాలన్నారు. రానున్న 48 గంటల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, అత్యవసరం అయితేనే ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ మేరకు అన్ని నివాస ప్రాంతాలలో టాంటాం, మైకుల ద్వారా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాల వద్దకు ప్రజలు ఎవరూ వెళ్ళకుండా జాగ్రత్తలు తీసు కోవాలని, చేపల వేట, ఈత కోసం చెరువులు, కాలువలు, రిజర్వాయర్లలోకి దిగకుండా కట్టడి చేయాలని, అవసరమైన చోట పోలీసు బందోబస్తు, పికెటింగ్ లను ఏర్పాటు చేయం చాలని ఆదేశించారు. సహాయక చర్యలు చేపట్టేలా జేసీబీలు, ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిష నర్లను, ఎంపీడీఓలు, పంచాయతీరాజ్, ఆర్ అండ్‌బీ,ఇరిగేషన్ తదితరశాఖల అధికారులను ఆదేశించారు. సమీక్షలో అద నపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్ వివిధశాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

## కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్



**కల్వకుర్తి, ఆగస్టు 28 (నినాదం) :** విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని,అది సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని కల్వకుర్తి కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ అన్నారు. గురువారం శ్రీ కృష్ణవేణి డిగ్రీ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పట్టణంలోని మా నస గార్డెన్లో ఘనంగా స్వాగత వేడుకలు నిర్వహిం చారు. కార్యక్రలమానికి కళాశాల ప్రిన్సిపాల్ జి. ప్రవీణ్ అధ్యక్షత వహించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సి పాల్ ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆదిశగా ప్రయత్నం చేయాలన్నారు. సమ యపాలన, సామాజిక విలువలను ప్రతి విద్యార్థి కలిగి ఉండాలన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకో వడంతో పాటు క్రమశిక్షణతో విద్యను అభ్యసించడమే విజయాలకు పునాది అవుతుందని తెలిపారు. విద్యా ర్థులు చదువుపై దృష్టి పెట్టి ఉన్నతంగా రాణించా లంటే నిరంతరం శ్రమించాలని సూచించారు. కళాశాలలో చదివిన ఎందరో విద్యా ర్థులు ఉన్నత స్థానాల్లో స్థిరప డ్డారని విద్యార్థులకు సూచించారు.కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను యాజ మాన్యం, అద్యాప కులు సన్మానించారు. అంతకుముం దు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అకట్టుకు న్నాయి. కార్యక్రమంలో కృష్ణవేణి జూనియర్ కళా శాల ప్రిన్సిపాల్ అనంతరాములు, కళాశాల యాజ మాన్యం,అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎపి వ్యాప్తంగా భారీ వర్షాలు

**పొంగిపొర్లుతున్న వాగులు వంకలు**

**రాకపోకలకు తీవ్ర అంతరాయం**

**మత్స్యకారులు చేపలవేటకు వెళ్లకుండా ఆదేశాలు**

**పరిస్థితిని సమీక్షించిన హోంమంత్రి అనిత**



**అమరావతి,ఆగస్టు 28(నినాదం):** ఏపీలో భారీ వర్షాలు బీభత్సంగా కురుస్తున్నాయి. వర్షాలు ఎడతెరిపి లేకుండా కురవడం వల్ల అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. నదులు, వాగులు పొంగిపొర్లు తున్నాయి. రోడ్లు నీటితో నిండిపోయి, రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అప్రమత్తమైన ప్రభుత్వం ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే పనిలో ఉంది. మత్స్యకారులు సముద్రానికి వెళ్లకూడదని హెచ్చరికలు జారీ చేశాయి. అవసరం లేకుండా బయటకు రావొద్దని అధికారులు కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. గురువారం నాడు హోంమంత్రి అనిత ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరద ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ఫోన్ చేసి మాట్లాడారు. వర్షాలపై అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు హోంమంత్రి అనిత. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ కీలక ప్రకటన చేశారు. కృష్ణా నది వరద ప్రవాహం భారీగా పెరుగుతుందన్నారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉధృతంగా వస్తోందని చెప్పారు. మధ్యాహ్నం లోపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందన్నారాయన. ప్రస్తుత ఇన్ఎ÷-లో, ఔట్ ఫ్ల 3.62 లక్షల క్యూసెక్కులు ఉందన్నారు. ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండా లని సూచించారాయన. కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లంక గ్రామ ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. వినాయక నిమజ్జనాల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భారీ వరదలు వస్తున్న నేపథ్యం లో వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని హెచ్చరించారు ప్రఖర్ జైన్.

## బుడమేరకు ప్రమాదం లేదు: కలెక్టర్



**విజయవాడ,ఆగస్టు 28(నినాదం):** ఎన్టీఆర్ జిల్లాలో వరద పరిస్థితిపై హోంమంత్రి ఇతర ఉన్నతాధికారులు ఆరా తీసినట్టు- కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. బుడమేరు వద్ద వరద ఏమీ లేదని.. 3 వేల క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపారు. పరిస్థితి అంతా నియంత్రణలో నే ఉందన్నారు. ప్రజలు భయపడాల్సిన పనిలేదని కలెక్టర్ తెలిపారు. పోతుల వాగు, నల్ల వాగు వద్ద నీరు ఉధృతంగా ప్రవహిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం, వరంగల్లో కురుస్తున్న వర్షాలతో మున్నేరుకు వరద నీటి ప్రవాహం వస్తోంది. దీనిపై ఏపీలో ఇబ్బందికర పరిస్థితి లేదు. ప్రకాశం బ్యారేజ్ వద్ద మరో గంటలో మొదటి ప్రమాద హెచ్చరికతో 95 గ్రామాలపై ప్రభావం పడుతుంది. వాళ్లకు పునరావాస కేంద్రాలు ఇప్పటికే ఏర్పాటు- చేశారు. కొండ ప్రాంతంలో ఉన్న వారు పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలి. వల్లె నుంచి పట్నం వరకు యంత్రాంగం అప్రమత్తంగా ఉందని లక్ష్మీశ తెలిపారు.

## ప్రకాశం బ్యారేజ్ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

**విజయవాడ,ఆగస్టు 28(నినాదం):** ప్రకాశం బ్యారేజ్కి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు- ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద ఇన్ ఎ÷-లో, ఔట్ ఎ÷-లో ప్రస్తుతం 4.05 లక్షల క్యూసెక్కులుగా ఉంది. వర్షాల నేపథ్యంలో కృష్ణా, గోదావరి, తుంగభద్ర నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని సూచించారు.

## యువకుడి మృతిపై పవన్ కళ్యాణ్ దిగ్భ్రాంతి

**-కుటుంబానికి అండగా ఉంటామని హామీ**

**అమరావతి, ఆగస్టు 28(నినాదం):** వాలీబాల్ ఆడేందుకు పోల్స్ నిలబెడుతున్న సమయంలో ఆకస్మాత్తుగా విద్యుత్ ప్రసారమై కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం మూలపేటలో ఏడిద చరణ్ అనే యువకుడు మృతిచెందారు. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. చరణ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నట్లు పేర్కొన్నారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకొని భరోసా ఇవ్వాలని కలెక్టర్కు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ఈ ప్రమాదంలో మరో ఆరుగురు యువకులు గాయపడ్డారని అధికారులు చెప్పారని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్టు- డిప్యూటీ సీఎం పవన్. బాధిత కుటు-ంబాలు ధైర్యంగా ఉండాలని సూచించారు. క్రీడా ప్రాంగణాల్లో, పని ప్రదేశాల్లో పోల్స్ లాంటివి నిలిపేటప్పుడు, ఎత్తైన ప్రదేశాల్లో నిర్మాణాలు చేపట్టే సమయంలో విద్యుత్ షాక్కు ఆస్కారం లేకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఏ దశలోనూ అశ్రద్ధ వహించొద్దని, ప్రమాదాలు సంభవిస్తే కుటు-ంబ సభ్యులు తీవ్ర ఆవేదన చెందుతారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని పవన్ కల్యాణ్ కోరారు.

## కృష్ణానదికి పెరుగుతున్న వరద

**-అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు**



**మచిలీపట్నం,ఆగస్టు 28(నినాదం):** కృష్ణానదికి వరద ప్రవాహం మెల్లగా పెరుగుతోంది. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నదీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. వరద ఉధృతిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉధృతి కారణంగా, ఇప్పటికే 3.26 లక్షల క్యూసెక్కుల నీరు నదిలోకి విడుదల చేసినట్లు- తెలిపారు. ఈ నేపథ్యంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. తోట్లవల్లూరు ప్రాంతంలో ప్రత్యేకంగా టీ-మ్ సిద్ధంగా ఉన్నట్లు- కలెక్టర్ తెలిపారు. ప్రమాదాన్ని ముందుగానే నివారించేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందన్నారు. బుడమేర ముంపు ప్రాంతంలోని ప్రజలను ముందుగానే హెచ్చరించాం అని కలెక్టర్ వెల్లడించారు. వరద నీరు ఎక్కువగా వచ్చేందుకు అవకాశం ఉన్నందున, ఆ ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కృష్ణా నదికి ఆనుకుని ఉన్న లంక గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతా లకు తరలించేందుకు అవసరమైన ప్రయాణ వాహనాలు, తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలు, తాగునీరు, వైద్య సదుపాయాలు అన్ని సిద్ధం చేసినట్లు- జిల్లా కలెక్టర్ తెలిపారు. నది ఒడ్డున, లోతట్టు- ప్రాంతాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఆలస్యంగా విధులకు ఉద్యోగులు

**చర్యలు తప్పవని హెచ్చరించిన మంత్రి తుమ్మల**

**హైదరాబాద్,ఆగస్టు 28(నినాదం):** ఉద్యోగులు తరచూ ఆలస్యంగా విధులకు రావడంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో తన మంత్రిత్వ శాఖ పరిధిలోని శాఖలు మరియు కార్పోరేషన్ల ఉద్యోగుల హాజరుపై మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. ఉదయం 10.40 వరకు కూడా తమ విధులకు హాజరుకాక పోవడంపై మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరుకాని ఉద్యోగుల నుండి వివరణ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుండి ఉద్యోగులంతా ఉదయం 10.30 గంటలకు వరకు విధులకు హాజరుకావాలని, హాజరుకాని ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఉద్యోగులంతా రైతులకు అందుబాటులో ఉండేవిధంగా పనిచేయాలని, రైతులకు కావాల్సిన టార్పలిన్లు అందుబాటులో ఉంచాలని, పంటలు తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. యూరియా పరిస్థితులపై సమీక్ష నిర్వహించిన మంత్రి.. రాష్ట్రానికి వస్తున్న యూరియాను డిమాండ్ ఎక్కువగా ఉన్న జిల్లాల వారిగా కేటాయించాలని, అలాగే నిన్న జిల్లాలలో కురిసిన భారీ వర్షాలకు జరిగిన పంట నష్టం వివరాలు త్వరగా సేకరించాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపిని ఆదేశించారు.

## ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు




**అమరావతి,ఆగస్టు 28(నినాదం):** రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు' ఇవ్వాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారు. ఈ కార్డులో ప్రభుత్వ పథకాలు సహా అన్ని వివరాలు అప్డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబం అవసరాలపై క్షేత్రస్థాయి సమాచారం తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమం అవసరమైతే వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలి. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు. అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీడిజైన్ అంశం పరిశీలించాలి. తర్వాతనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ఏపీ సీఎం చంద్రబాబు గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫ్యామిలీ కార్డ్ జారీ చేయాలని సవరించిన నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని సిఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో సహా అన్ని వివరాలు ఫ్యామిలీ కార్డులో ప్రభుత్వం పొందుపర చనుంది. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఏయే కుటుంబానికి ఏమేం అవసరా ఉన్నాయనే అంశాన్ని క్షేత్రస్థాయి నుంచి సమాచారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమం అవసరమైన వారికి వెంటనే అందేలా వ్యవస్థ సిద్ధం చేయాలని మార్గనిర్దేశం చేశారు. ప్రతి కుటుంబానికి ఇచ్చే ఫ్యామిలీ కార్డులో ప్రభుత్వం ఇచ్చే పథకాల వివరాలను పొందుపరచాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు ఉపయోగించుకోవాలని దిశానిర్దేశం చేశారు. అందరికీ లబ్ధి కలిగేలా అవసరమైతే పథకాలను రీ-డిజైన్ చేసే అంశాన్ని పరిశీలించాలని సీఎం చెప్పుకొచ్చారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. వారిని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని సూచించామని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఫ్యామిలీలు విభజించుకుంటున్నా రంటూ సీఎం వ్యాఖ్యానించారు. కుటుంబం ఉమ్మడిగా ఉన్న సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఉల్లి కొరత రాకుండా ముందే జాగ్రత్తలు

**రైతుల నుంచి కొనుగోలు చేసి నిల్వ**

**అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు**



**అమరావతి,ఆగస్టు 28(నినాదం):** ఉల్లి పంటను తక్షణమే కొనుగోలు చేసి నిల్వ చేయా లని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. కమ్యూనిటీ- హాళ్లను అద్దెకు తీసుకుని ఉల్లిని ఆరబెట్టాలని ఆదేశాలు జారీ చేశారు.రైతుల నుంచి ఉల్లి కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, మార్కెటింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. రైతుల నుంచి క్వింటాకు రూ.1200 చొప్పున ఉల్లిని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఉల్లికి రేటు వచ్చే వరకూ కమ్యూనిటీ- హాళ్లల్లో నిల్వ చేయడానికి రైతులకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. వచ్చే పది రోజుల్లో ఐదువేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వస్తుందని అధికారులు వివరించారు. కొనుగోలు చేసి ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లల్లో విక్రయించేలా చర్యలు చేపట్టాలని దిశానిర్దేశర చేశారు. తక్షణం ఉల్లిని కొనుగోలు చేసి రైతులకు నష్టం రాకుండా చూడాలని ఆదేశించారు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. రైతుబజార్ల సంఖ్యను పెంచటంతో పాటు- ఆధునీకికరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశర చేశారు సీఎం చంద్రబాబు. మరోవైపు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో పలు కీలక అశాలపై చర్చించారు. ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలకు ప్రోత్సాహకాల ప్రతిపాదనలు, పరిశ్రమల కోసం ఏపీఐఐసీ ప్రతిపాదనలు, ప్రైవేటు- పార్కులు, ఎంఎస ఎం ఈ పార్కులు ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రైవేటు మెగా ఇండస్ట్రియల్ పార్కులు, టూరిజం శాఖ ప్రతిపాదనలు, విద్యుత్ శాఖ ప్రతిపాదనలపై మాట్లాడారు. ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ శాఖ ప్రతిపాదనలకు పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో చర్చించి ఆమోదం తెలిపామని అన్నారు. ఎస్ఐపీబీ ప్రతిపాదనలకు ఆమోదం తెలపడం ద్వారా రూ. 53,922 కోట్ల పెట్టుబడులతో 83,437 మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయని వివరించారు.


**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

HINDUJA HOUSING FINANCE

www.hindujahousingfinanace.com, CIN U65922TN2015PLC10093

హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద పరిగణింపబడును.

| క్ర.సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం | స్వాధీనతా తేదీ |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ సి. షణ్ముక శ్రీనివాస్, తండ్రి సి. భాస్కర్ (రుణగ్రహీత), 2. శ్రీమతి సి. పరమేశ్వరి భర్త సి. షణ్ముక శ్రీనివాస (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 19-1-776, కామటి వీధి, చిన్న బజార్, నెల్లూరు టి & జిల్లా-524001. రుణ ఖాతా నెం. AP/NLR/NLOR/A000000141 & AP/NLR/VERN/A000000342. | 28-03-2025 రూ. 31,25,089/- | 25-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, (సి.ఎ.ఎస్. నెం. 318) నెల్లూరు నగరం, కామటి వీధి, కృష్ణమందిరం వీధి ఏరియా, వార్డ్ నెం: 19, పాత డోర్ నెం: 664, పాత అసెస్‌మెంట్ నెం. 1851, కొత్త అసెస్‌మెంట్ నెం: 50746/1031024732 ఇంటి స్థలం మొ॥గు॥ వాటితో సహా యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: చిటటూరు శ్రీనివాసులుకు ఆనుకుని ఉన్న అతని ఇంటి సొంత గోడ, దక్షిణం: రోడ్డు, తూర్పు: రోడ్డు, పడమర: ఇంటికి ఆనుకుని ఉన్న అతని ఇంటి స్వంత గోడ, అజీజ్ స్థలం. ఈ సరిహద్దులలో 11 అంకణాలు, 23 చ॥అ॥లు లేదా 90.55 చ॥గ॥ల స్థలం, దానిలో 211.79 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు, 357.61 చ॥అ॥ల ఎం.టీ.సి. రూఫ్డ్ ఇల్లు 37.34 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్‌లో రూఫ్డ్ ఇల్లు, మొదటి అంతస్తులో 296.63 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు, ఈ ఇంటికి స్థిర తలుపులు, డోర్ ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ సామాగ్రి, ఒక అడుగు స్థలం, ప్రస్తుత సర్వీస్ నెం. 104737,19959,78415,104736, మరియు 159837, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, వైరింగ్, లాట్రిన్, బాత్రూమ్, ఫోర్ సైడ్ కాంపౌండ్ వాల్, హ్యాండ్ పంప్, మొదలైనవి మరియు దానిపై అన్ని సౌలభ్య హక్కులు మరియు అనుబంధంతో సహా. | | |
| 2 | 1. శ్రీ ఇమ్మడిశెట్టి మహేష్ తండ్రి ఐ యలమందయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి ఇమ్మడిశెట్టి శోభన భర్త ఇమ్మడిశెట్టి మహేష్ (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 25-7-360, సి-బ్లాక్, వంగలరావ్ నగర్, నెల్లూరు టౌన్ మరియు జిల్లా-524004. రుణ ఖాతా నెం. AP/NLR/NLOR/A000000046. | 18-03-2025 రూ. 6,97,911/- | 25-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): శ్రీ ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులు, నెల్లూరు బిట్-1, ఏరియా సర్వే నెం. 1968/2, భూమి లేఅవుట్ ఇంటి ప్లాట్లు, వెంగళరావు నగర్, డోర్ నెం: 25-1-2138 దగ్గర, బ్లాక్-బి, ప్లాట్ నెం: 393, 12 అంకణాలు లేదా 96 చ॥గ॥ల స్థలం విస్తీర్ణం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పి. ప్రకాష్ స్లాబ్ ఇల్లు, తూర్పు: రాములమ్మ ఇల్లు, పడమర: జమీలాబి స్లాబ్ ఇల్లు. | | |
| 3 | 1. శ్రీమతి కదూరు విజయ కుమారి (రుణగ్రహీత), 2. శ్రీ దుగ్గిశెట్టి శ్రీకరణ్ (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఫ్లాట్ నెం. 203, పావని హోమ్స్, సి-బ్లాక్, టెక్కెమిట్ట, నెల్లూరు -524004. రుణ ఖాతా నెం. AP/NLR/NLOR/A000000346. | 26-02-2025 రూ. 27,53,807/- | 25-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్, నెల్లూరు బిట్ -1 ఏరియా, డోర్ నెం. 24-11/278 దగ్గర, ప్రస్తుత నెల్లూరు నగరం, ఎర్రగడ్డ హరిజన వాడా, పాత సర్వే నెం. 1576/985, 1576/986, సి.ఎ.ఎస్.నెం. 532/1, 532/2ఎ, 533/3బి, ఎల్‌పి నెం. 4/99, ప్లాట్ నెం. 3,4,5,6లలో 491 అంకణాలు లేదా 3284.299 చ॥మీ॥ల విస్తీర్ణము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎర్రగడ్డ హరిజనవాడ రోడ్డు, దక్షిణం: రోడ్డు తూర్పు: రోడ్డు, పడమర: ఎర్ర శేషమ్మ మరియు ఇతరుల ప్రహారి గోడ. | | |
| 4 | 1. శ్రీ మక్కెన నారయ్య తండ్రి ఎం. రోశయ్య (రుణగ్రహీత), 2. శ్రీ మక్కెన ప్రవీణ్ తండ్రి మక్కెన నారయ్య (సహ-రుణగ్రహీత), 3. శ్రీ మక్కెన ప్రమీల భర్త మక్కెన నారయ్య (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: క్వార్టర్స్ నెం. 22, రవీంద్రనగర్, ఎపిఎస్‌డబ్ల్యుఎస్ఆర్ఎస్ మరియు జూనియర్ కాలేజ్, కోట (గ్రా॥ & మం॥), నెల్లూరు జిల్లా-524411. రుణ ఖాతా నెంలు. AP/NLR/NLOR/A000000389 & CO/CPC/CPOF/A000004279. | 21-03-2025 రూ. 43,42,611/- | 26-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్ హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ మరియు నగరం, వావిలేటిపాడు ఏరియా సర్వే నెం. 272/2 ఉపభాగాన్ని సర్వే నెం. 272/2ఎ ద్వారా విభజించారు, ఎ. 19.20 సెంట్లలో ఎ. 1.62 1/2 సెంట్లు, సర్వే నెం. 254/4లో ఎ. 19.20 సెంట్లు, దానిలో ఎ. 0.13 1/2 సెంట్లు, సర్వే నెం. 254/3, ఎ. 1.40 సెంట్లు, దానిలో ఎ. 1.34 సెంట్లు, సర్వే నెం. 271/2, 271/3, 271/5, ఎ. 0.95 సెంట్లు, సర్వే నెం. 254/1,254/2,247/5, దీనితో సహా ఎ. 0.85 సెంట్లు, మొత్తం ఎ. 1.80 సెంట్లలో ఎ. 0.45 సెంట్లు, సర్వే నెం. 271/5, దానిలో ఎ. 0.89 సెంట్లు, దానిలో ఎ. 0.43 1/2 సెంట్ల భూమి, కానీ కొలతల ప్రకారం ఎ. 0.45 సెంట్లు, మొత్తం ఎ. 4.00 సెంట్ల భూమిని డి.టి.సి.పి.నెల్లూరు ద్వారా ఎల్.పి.నెం. 89/2007/ఆర్ట్/ఎస్ఎల్ఆర్ ప్లాన్ ప్లాట్ల ద్వారా ఆమోదించబడిన లేఅవుట్ ప్లాన్ ప్లాట్‌లుగా విభజించారు, దానిలో ప్లాట్ నెం: 35 దీనిలో 33 అంకణాల 24 చ॥అ॥లు లేదా 266.66 చ॥గ॥లు, దానిలో ఉత్తరం వైపు 20 అంకణాలు లేదా 160 చ॥గ॥ల భూమి, దానిలో ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు మొ॥గు॥ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 33'-00" వెడల్పు లేఅవుట్ రోడ్డు పరిమాణం ఈ దిశలో 60'-00", దక్షిణం: ప్లాట్ నెం: 35లో మిగిలిన స్థలం-దీనిలో పరిమాణం దిశ 60'-00", తూర్పు: ప్లాట్ నెం: 36లోని స్థలం- ఈ దిశలో పరిమాణం 24'-00", పడమర: 33'-00" వెడల్పు లేఅవుట్ రోడ్డు పరిమాణం24'-00". ఈ సరిహద్దుల్లో 20 అంకణాలు లేదా 160 చ॥గ॥ల స్థలం, దానిలో 20 అంకణాలు లేదా 1440 చ॥అ॥ల విస్తీర్ణంలో ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు, ఈ ఇంటికి స్థిర తలుపులు, తలుపు ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, ప్రస్తుత సేవ మొదలైనవి, అక్కడ ఉన్న అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 5 | 1. శ్రీ పుచ్చలపల్లి ధనుంజయ్య తండ్రి పి. కృష్ణయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి పుచ్చలపల్లి కస్తూరమ్మ భర్త పి. ధనుంజయ (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: శ్రీ పుచ్చలపల్లి కస్తూరిమ్మ భర్త, పి.ధనుంజయ, నివాసం: అందాలమాల, బాలిరెడ్డిపాలెం, నెల్లూరు జిల్లా-524415. రుణ ఖాతా నెంలు. AP/NLR/NLOR/A000000309. | 26-03-2025 రూ. 6,72,598/- | 26-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కోట సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, వాకడు మండలం, కొండూరు గ్రామ పంచాయతీ, అందలమల గ్రామం, సర్వే నెం. 173, దానిలో 23 అంకణాలు, ఆర్‌సిసి రూఫ్డ్ ఇంటి అసెస్‌మెంట్ నెం: 158 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కార్యనిర్వాహకుడి (పుచ్చలపల్లి కస్తూరమ్మ) ఖాళీ స్థలం, దక్షిణం: కాకి పుల్లయ్య ఖాళీ స్థలం, పడమర: పుచ్చలపల్లి కోటయ్య ఇల్లు, ఉత్తరం: ఆర్ & బి రోడ్డు. ఈ సరిహద్దులలో 23 అంకణాలు 184 చ॥గ॥ల స్థలం, 612 అడుగుల సిమెంట్ స్లాబ్ ఇల్లు, అసెస్‌మెంట్ నెం: 158, దానిలో, ఈ ఇంటికి స్థిర తలుపులు, తలుపు ఫ్రేములు, కిటికీలు, పైకప్పు సామాగ్రి, ఒక అడుగు స్థలం, ప్రస్తుత సేవ, మరియు అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 6 | 1. శ్రీ షేక్ అల్లాబక్షు తండ్రి ఎస్. జిలాని బాష (రుణగ్రహీత), 2. శ్రీమతి షేక్ ముంతాజ్ భర్త షేక్ అల్లాబక్షు (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డోర్ నెం. 26-2-612, 5వ వీధి, జ్యోతి నగర్, వేదాయపాలెం, నెల్లూరు టౌన్ & జిల్లా-524004. రుణ ఖాతా నెంలు. AP/NLR/NLOR/A000000691. | 25-04-2025 రూ. 14,96,966/- | 25-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రార్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, వేదాయపాలెం, సర్వే నెం. 37, జ్యోతి నగర్, దానిలో ప్లాట్ నెం: 207-ఎ, 16.5 అంకణాలు లేదా 132 చ॥గ॥ల విస్తీర్ణములోని డోర్ నెం. 26-2-449, అసెస్‌మెంట్ నెం: 1031046621, ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు, ఎసిసి షీట్ ఇంటి స్థలం మొ॥గు॥ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: షేక్ షకీరా ఇల్లు, పడమర: షేక్ ప్యారిజన్ ఇల్లు కొంత వరకు, షేక్ మస్తాన్ బి ఇల్లు కొంత వరకు, ఉత్తరం: కొంత దూరం వరకు రోడ్డు, షేక్ మస్తాన్ బి ఇల్లు కొంత దూరం వరకు, దక్షిణం: షేక్ అన్సారీ ఇల్లు. ఈ సరిహద్దులలో 16.5 అంకణాలు లేదా 132. చ॥గ॥ల స్థలం, దానిలో 9.5 అంకణాలు లేదా గ్రౌండ్ ఫ్లోర్‌లో 684 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు, 6 అంకణాలు లేదా 432 చ॥అ॥ల ఎసిసి షీట్స్ ఇల్లు, ఈ ఇంటికి స్థిర తలుపులు, డోర్ ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, ప్రస్తుత సర్వీస్ నంబర్: 3311107030527, మరియు దానిలోని అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా. | | |
| 7 | 1. శ్రీ షేక్ అమీర్ జాన్ తండ్రి ఎస్. రసూల్ సాహెబ్ (రుణగ్రహీత), 2. శ్రీమతి షేక్ జబీన భర్త షేక్ అమీర్ జాన్ (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఫ్లాట్ నెం. జి2, ప్రిస్టీన్ టవర్స్, గాంధీ నగర్ మెయిన్ రోడ్, శాంతినగర్, నెల్లూరు జిల్లా-524004. రుణ ఖాతా నెంలు. AP/NLR/NLOR/A000000301. | 27-03-2025 రూ. 33,64,765/- | 25-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రస్తుతం తిరుపతి జిల్లా, తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, నాయుడుపేట సబ్-రిజిస్ట్రేషన్, నాయుడుపేట మండలం మరియు పంచాయతీ, ఎల్.ఎ. సాగరం ఉరఫ్ అగ్రహారంపేట, మండల సర్వేయర్ జారీ చేసిన సర్టిఫికేట్ ప్రకారం, నాయుడుపేట సర్వే నెం. 78, 5వ వార్డ్, 11వ బ్లాక్, గుంట కట్ట మరియు గరిడి వీధి, అసెస్‌మెంట్ నెం: 3477, డోర్ నెం: 5-11-22 దగ్గర, దానిలో 10 అంకణాలు, 20 చ॥అ॥లు లేదా 82.5 చ॥గ॥ల స్థలం, దానిలో ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు, గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులు మొదలైనవి యావదాస్తి, సరిహద్దులు: తూర్పు: మహారున్నిషా ఖాళీ స్థలం, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, పడమర: షేక్ మొహమ్మద్ హరీఫ్, షేక్ మొహమ్మద్ దిలీప్ ఇల్లు, ఉత్తరం: మున్సిపల్ లాట్రిన్. ఈ సరిహద్దులు 10 అంకణాలు, 20 చ॥అ॥లు, 82.5 చ॥గ॥ల స్థలం, లేదా గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులో 544 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు, ఈ ఇంటికి స్థిర తలుపులు, తలుపు ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, ప్రస్తుత సేవ, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, వైరింగ్ బాత్రూమ్, లాట్రిన్, నాలుగు వైపుల కాంపౌండ్ వాల్స్, హ్యాండ్ పంప్ మొదలైనవి మరియు అన్ని సౌలభ్య హక్కులతో సహా | | |
| 8 | 1. శ్రీ షేక్ అనీఫ్ తండ్రి ఎస్. అమీర్ బాష (మరణించినారు) (రుణగ్రహీత), నివాసం: మార్కెట్ వీధి, నాయుడుపేట, నెల్లూరు జిల్లా-524126. 2. శ్రీమతి ఎస్‌కె. ధష్షత్ బీ తండ్రి ఎస్‌కె. మీర మొహిద్దీన్ (సహ-రుణగ్రహీత), 3. శ్రీ షేక్ అమీర్ బాష తండ్రి ఎస్. కలేష, అందరి నివాసం: ఇంటి నెం. 4-3-4, మసీద్ వీధి, నాయుడుపేట, నెల్లూరు జిల్లా-524126. రుణ ఖాతా నెంలు. AP/NLR/NLOR/A000000542. | 27-03-2025 రూ. 19,21,120/- | 26-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నాయుడుపేట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, నాయుడుపేట మండలం మరియు పంచాయతీ, విన్నమల గ్రామం మజారా, నాయుడుపేట గ్రామం, 6వ బ్లాక్, డోర్ నెం: 4-6-5 దగ్గర, తలుపు లేకుండా కొత్తగా నిర్మించిన పైకప్పు గల ఇల్లు సర్వే నెం: 310 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 16 అడుగుల వెడల్పు రోడ్డు - ఈ దిశలో 20'-00", దక్షిణం: పదార్థి సుబ్బారెడ్డి స్థలం - ఈ దిశలో 56'-00", పడమర: యేలుగురు నాగేశ్వరరావు స్థలం - ఈ దిశలో 20'-00", ఉత్తరం: షేక్ కాసిం సాహెబ్ స్థలం - ఈ దిశలో 56'-00". ఈ సరిహద్దుల్లో 15 అంకణాలు 40 చ॥అ॥లు లేదా 124.4/9 చ॥గ॥లు లేదా 104.53 చ॥మీ॥ల స్థలం, ప్రస్తుత సర్వీస్ నెం: 573, మరియు అక్కడ అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 9 | 1. శ్రీ యజ్ఞమూర్తి జనార్దన్ తండ్రి వై. సుబ్రమణ్యం (రుణగ్రహీత), 2. శ్రీమతి యజ్ఞమూర్తి శిరీష భర్త యజ్ఞమూర్తి జనార్థన్ (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 26-2-2245, వెంకట రెడ్డి నగర్, వేదాయపాలెం, నెల్లూరు జిల్లా-524004. రుణ ఖాతా నెంలు. AP/NLR/NLOR/A000000879. | 27-03-2025 రూ. 10,31,061/- | 25-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రార్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు నగరం, నెల్లూరు బిట్-1, సర్వే నెం. 1969/1లోని స్థలం, వెంగళ్ రావు నగర్, ఎన్.బి.టి. కాలనీ, మున్సిపల్ వార్డ్ నెం. 25-1, డోర్ నెం. 46, అసెస్‌మెంట్ నెం. 1031082620, 13.75 అంకణాలు లేదా 110 చ॥గ॥ల విస్తీర్ణములోని ఎసిసి షీట్స్ ఇల్లు మొదలైనవి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మనోహర్ ఇల్లు, దక్షిణం: మస్తానయ్య ఇల్లు మరియు మురళి ఇల్లు మధ్య 3 అడుగు వెడల్పు గల పాసేజ్ స్థలం, పడమర: మురళి ఇల్లు, ఉత్తరం: బాష ఇల్లు.ఈ సరిహద్దుల్లో 13.75 అంకణాలు లేదా 110 చ॥గ॥ల విస్తీర్ణంలో 248 చ॥అ॥ల షీట్స్ ఇల్లు. ఈ ఇంటికి స్థిరపరచబడిన తలుపులు, తలుపు ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, ప్రస్తుత సేవ, %ఎ.ా.జ.చీూ%: 3311215031455, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, వైరింగ్, బాత్రూమ్, లాట్రిన్, మరియు అన్ని సౌలభ్య హక్కులు మరియు అనుబంధంతో సహా. | | |
| 10 | 1. శ్రీ సుదర్శన యానాదయ్య తండ్రి సుదర్శన వెంకయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి సుదర్శన రాములమ్మ భర్త సుదర్శన యానాదయ్య (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: కొత్త హరిజనవాడ, పొట్టిపాలెం, నెల్లూరు జిల్లా-524004. రుణ ఖాతా నెంలు. AP/NLR/NLOR/A000000189. | 25-04-2025 రూ. 5,33,533/- | 25-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్, నెల్లూరు రూరల్ మండలం, పొట్టిపాలెం పంచాయతీ ఏరియా, పొట్టిపాలెం గ్రామం, సర్వేనెం. 204-సి, దానిలో 17 అంకణాల స్థలంలోని ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు మొదలైనవి వాటితో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సుదర్శన రామయ్య ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: రామాలయం, దక్షిణం వైపు: నల్లగొండ పుల్లమ్మ ఇల్లు. ఈ సరిహద్దులలో 17 అంకణాల విస్తీర్ణం లేదా 136 చ॥గ॥ల స్థలం, దానిలో 288 చ॥అ॥లలోని ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు, ఈ ఇంటికి స్థిర తలుపులు, తలుపు ఫ్రేమ్‌లు, కిటికీలు, ఒక అడుగు స్థలం, సీలింగ్ మెటీరియల్స్, కరెంట్ సర్వీస్, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, వైరింగ్, టాయిలెట్, బాత్రూమ్ నాలుగు వైపుల కాంపౌండ్ గోడలు, హ్యాండ్ పంప్ మరియు సహా అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |

ప్రదేశం: నెల్లూరు, తేది: 29.08.2025, సం/- (అధీకృత అధికారి)- హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# ప్రణాళిక ప్రకారం అమరావతిపై దుష్ప్రచారం

**ముంపు ప్రాంతమంటూ కథనాలు**


**బురద జల్లుడంతో పాటు కుట్ర రాజకీయాలు**

**సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్**



**విజయవాడ,ఆగస్టు 28(నినాదం):** ఆంధ్రప్రాంత ప్రజల కోసం ఒక రాజధానిగా అమరావతిని ఆనాటి ప్రభుత్వం ప్రకటించిందని, రాజకీయంగా అప్పుడు అందరూ ఆమోదం తెలిపారని సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ గుర్తు చేశారు. ప్రజల సహకారంతో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పారు. అయితే ప్రభుత్వం మారగానే అమరావతికి గ్రహణం పట్టిందన్నారు. రాజధానిని పూర్తిగా చంపేలా కుట్రలు చేశారని తెలిపారు. రాజధాని కోసం త్యాగాలు చేసిన రైతులను అవమానించా రని, అమరావతిపై బురద జల్లడమే కాకుండా కుట్రలు చేశారని మండిపడ్డారు. మూడు రాజధానుల పేరుతో పక్కా ప్లాన్‌తో అమరావతి లేకుండా చేయాలని చూశారన్నారు. ఈ క్రమంలోనే అమరావతి ముంపు ప్రాంతం అని ప్రచారం చేయించారని చెప్పారు. సీఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో అమరావతిపై అబద్ధపు ప్రచారం, భావ ప్రకటన స్వేచ్ఛ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ఎంతోమంది కన్నీరు పెట్టారన్నారు. ఇన్ సైడ్ ట్రేడింగ్ అని ప్రచారం చేయగా.. అదేం లేదని హైకోర్టు తీర్పు ఇచ్చిందని ఆలపాటి సురేష్ అన్నారు. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని గుర్తు చేశారు. అయితే మళ్లీ ఇప్పుడు అమరావతి మునిగిపోతుందంటూ అసత్య ప్రచారం మొదలైందన్నారు. సోషల్ మీడియాతో పాటూ ఒకవింగ్ ప్రధాన మీడియాలో అమరావతి చెరువు అంటూ కథనాలు రాశారన్నారు. రాజధాని ప్రాంతంలో వందల ఏళ్లుగా ప్రజలు నివాసాలు ఉంటున్నారని తెలిపారు. మొన్న వచ్చిన వరదలకే మునిగిపోయిందని రాశారని.. దీనిపై ప్రశ్నిస్తే.. భావ ప్రకటన స్వేచ్ఛ మాకు లేదా అని అంటున్నారని చెప్పారు. నిజాన్ని వక్రీకరించి.. దుర్మార్గంతో అబద్ధాలు ప్రచారం చేయడం.. భావ ప్రకటన స్వేచ్ఛ కిందకు వస్తుందా.. అంటూ నిలదీశారు. నిజాన్ని కాదని అబద్ధాలు చెప్పే హక్కు ఎవరికి ఉండదని పేర్కొన్నారు. హక్కుల గురించి మాట్లాడేవారికి నిజాలు చూపే ధైర్యం ఉండాలంటూ ఆలపాటి సురేష్ అన్నారు. భారత రాజ్యాంగంలో మీడియా స్వేచ్ఛ అనేది ఎక్కడా లేదని.. భావప్రకటన స్వేచ్ఛ పేరుతో ఇష్టం వచ్చినట్లుగా అబద్ధాలు ప్రచారం చేస్తే ఎలా అంటూ ప్రశ్నించారు. ఎవరైనా రాజ్యాంగ వ్యవస్థలకు కట్టు-బడే పని చేయాలని గుర్తు చేశారు. మీడియా సమాజ శ్రేయస్సు, సమాజ హితం కోసం పని చేయాలని హితవుపలికారు. అమరావతిని ఎదగకుండా చేసే కుట్ర జరుగుతుందన్నారు. అందుకే పదే పదే అబద్ధాలు ప్రచారం చేస్తూ అమరావతిపై విషం చిమ్ముతున్నారని చెప్పారు. అందరూ నడుం బిగించి అమరావతిపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాలంటూ ఆలపాటి సురేష్ పిలుపునిచ్చారు. అమరావతి ముంపు ప్రాంతం కాదు..అభివృద్ధి చెందే రాజధాని అనే వాస్తవాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి విష ప్రచారాలను తిప్పి కొట్టాలని చెప్పారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి సునీల్ చౌదరి, ప్రముఖ చరిత్రకారులు సాయి, వివిధ రంగాల నిపుణులు, రాజధాని ప్రాంతాల రైతులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కృష్ణా జిల్లాలో భారీ వర్షాలు



**విజయవాడ,ఆగస్టు 28(నినాదం):** వాయువ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగు తోంది.. ఒడిశా తీరాన్ని ఆనుకుని పశ్చిమ వాయు వ్య దిశగా ప్రయాణం చేస్తోంది.. అల్పపీడన ప్రాం తం నుంచి దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా విస్తరించింది రుతుపవన ద్రోణి... దీని ప్రభావంతో.. రాగాల ఐదు రోజుల పాటు- ఆంధ్రప్రదేశ్‌తో పాటు- తెలం గాణలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావ రణ శాఖ.. ఉమ్మడి పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలో ఇవాళ భారీ వర్షాలు కురుస్తున్నాయి.. ఇక ఉమ్మడి కృష్ణాజిల్లాలో భారీ వర్షాల ప్రభావం స్పష్టంగా కనపడుతోంది. జగ్గయ్యపేటలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాలలో వరి, పత్తి, పొలాలు నీట మునిగాయి. కూచి వాగు వరద ప్రవాహం ఎక్కువ ఉండటంతో పెనుగంచిప్రోలు నుండి తెలంగాణ మధిరకు రాకపోకలు నిలిచాయి. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం చందాపురం వద్ద నల్లవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఈరోజు ఉదయం ఒక్కసారిగా వరద ప్రవాహం పెరిగింది. నల్లవాగు ఉధృతంగా ప్రవహించడంతో నందిగామ - చందర్లపాడు మండలాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇక, మైలవరం నియోజకవర్గంలో ఉన్న ఇబ్రహీంపట్నం మండలం చిలుకూరు వద్ద ఏనుగు గడ్డ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీనితో చిలుకూరు, దాములూరు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఏనుగు గడ్డ వాగుకు పై ప్రాంతాల నుండి నీరు అధికంగా వస్తుండటంతో చిలుకూరు వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. రెండు గ్రామాల ప్రజలు మండల కేంద్రమైన ఇబ్రహీంపట్నంకు రాకపోకలు నిలిచిపోయాయి. వాగు వద్ద ఎటు- వంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు- చేశారు. అవనిగడ్డలో హంసలదీవి బీచ్ గేట్లు- మూసేసారు. ఎడ్లంక గ్రామాన్ని నేడు సెంట్రల్ వాటర్ కమిషన్ సందర్శించనుంది. కృష్ణా వరదల ఉధృతికి ప్రమాదకర స్థాయిలో ఎడ్లంక గ్రామం కోతకు గురవుతోంది. ఎడ్లంక గ్రామ కోతపై హోమ్ మంత్రి అనితను, డిజాస్టర్ మేనేజ్మెంట్ సెక్రటరీ ప్రకాశ్ జైన్ ను కలిసి సమస్యను స్థానిక తెలుగుదేశం నేత బొబ్బా గోవర్ధన్ వివరించారు. తక్షణం స్పందించిన హోమ్ మంత్రి నివేదిక గ్రామంలో పరిస్థితుల అధ్యయనంను జిల్లా యంత్రాంగం ప్రారంభించింది. కోత నివారణపై అధ్యయనం చేసేందుకు ఈ సాయంత్రం ఎడ్లంకకు సెంట్రల్ వాటర్ కమిషన్ అధికారులు రానున్నారు. మరోవైపు నూజివీడులో అకాల వర్షానికి ప్రధాన ప్రాంతాలు జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టిందని మంత్రి పార్థసారథి తెలిపారు.



# కేసుల విచారణ..తీర్పుల్లోనూ గడువు విధించాలి !

సంపాదకీయం

మన న్యాయవ్యవస్థ ఇంకా బ్రిటిష్ కాలంనాటి పరిస్థితులకు అనుగుణంగానే సాగుతోంది. న్యాయ వ్యవస్థతో పాటు చట్టాలు, శిక్షల్లో భారతీయీకరణ జరగాల్సి ఉంది. కొత్త చట్టాలు ప్రవేశ పెట్టిన దరిమిలా దీనిపై చర్చ చేయాలి. రాజకీయ నాయకుల నేరాలకు సంబంధించి ఇటీవల పార్లమెంటులో రాజ్యాంగ సవరణ ప్రవేశ పెట్టిన దరిమిలా అనేక అంశాలపై చర్చించాలి. అలాగే గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లుల ఆమోదంలో కాల పరిమితి విధించిన సుప్రీం కోర్టు, తన విషయంలోనూ పరిమితి విధించుకోవాలి. ఏళ్ల తరబడి కేసులు నడవడం, తీర్పులు వచ్చే సరికి కొందరు మరణించడం జరుగుతోంది. ఒక్కో కేసు పరిమిత కాలంలో ముగించేలా సంస్కరణలు రావాలి. ఏ కేసయినా ఏడాదికి మించకుండా చూడాలి. సిబిఐ, ఇడి దాడుల కేసుల్లో కూడా సత్వర విచారణ జరగడం లేదు. ఎపికి సంబంధించి వివేకా హత్య కేసు ఆరేడేళ్లుగా ఎటూ తేలలేదు. సిబిఐ విచారణ జరిపినా దోషులు ఎవ్వరన్నది తేల్చలేదు. ఇకపోతే జగన్ ఐదేళ్లు బెయిల్ మీద ఉంటూ పాలన చేశారు. అనేక కేసులు ఇంకా కొలిక్కి రాలేదు. కెసిఆర్ అవినీతిపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఎలూ తేల్చలేదు. సత్వరంగా కేసులను విచారించి దోషులకు కేసు పడేలా చేయాలి. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేసులో పరస్పర విరుద్ధ తీర్పులు ఇవ్వడమే గాకుండా 17 ఏళ్లుగా కోర్టులో నానింది. రాజకీయ నాయకుల కేసుల విషయంలో మరీ త్వరగా తీర్పులు రావాలి.ఎందుకంటే పెరుగుతున్న నేరాలు, కొత్తకొత్త మోసాలు, ఐటి మోసాలు, అత్యాచారాలు వంటి వాటిని పరిశీలించి చట్టాల ను మార్పు చేసుకోవాల్సి ఉంది. హత్యాచారం ఘటనలు మళ్లీ మ్లీ జరుగుతూనే ఉన్నాయి. అత్యాచారాలపై ప్రజల్లో భయం లేకుండా పోతున్నది. లిక్కర్ కేసులో సత్వర విచారణ సాగడం లేదు. నేతల అవినీతిపైనా విచారణ సాగడం లేదు. ఇప్పటివరకు పనిచేసిన న్యాయమూర్తులు ఆయా సందర్భాల్లో తమ విలువైన సూచనలు చేశారు. వాటిని సలహాలుగా తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగాలి. ప్రజలకు ఏంచేస్తే సత్వర న్యాయం అందుతుందో ఆలోచించాలి. అవసరమైతే మాజీ ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల సలహాలు తీసుకోవాలి. ప్రతిపేదవాడికి న్యాయం అందించడమే న్యాయమూర్తి ప్రధాన లక్ష్యం కావాలి. దేశంలో న్యాయం పట్ల జరుగుతున్న ఆలస్యాన్ని గుర్తించి సత్వర న్యాయం అందేందుకు అసవరమైన చర్యలను చేపట్టాలి. నిర్ణృత కాలంలోగా న్యాయ విచారణలు, తీర్పులు వచ్చేలా నట్టబద్దం చేసుకోవాలి. ఇదే సందర్భంలో పెండిరగ్ కేసులు సమస్యగా మారాయని కూడా గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలి. ప్రతి తీర్పులోనూ ప్రజలకు న్యాయం జరిగిందన్న భావన కలగించాలి. రాజకీయ నాయకుల కేసుల విషయంలో త్వరగా విచారణ జరిపి శిక్షలు వేస్తే మంచిది. కోర్టు తీర్పులను అమలు చేయని ప్రభుత్వాలపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి. ఇటీవల పలువురు సుప్రీం చీఫ్ జస్టిస్‌లుగా పనిచేసిన వారు న్యాయవ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇవన్నీ కూడా పేదలకు సత్వర న్యాయం అందాలన్న తపనతో చేసినవే తప్ప మరోటి కాదు. భారత న్యాయ వ్యవస్థ సాధారణ ప్రజలకు ఎంతో దూరంలో నిలిచిందన్న ఆరోపణల్లో వాస్తవాలను గుర్తించాలి. ఇప్పటికీ కోట్ల మంది అణగారిన వర్గాల ప్రజలకు న్యాయ సహాయం అవసరం ఉంది. తమకు అన్యాయం జరిగిందని భావించిన ప్రతి వారూ కోర్టులకు వెళ్లడం లేదు. ఎందుకంటే కోర్టులకు వెళితే తేలేదేమీ లేకపోగా అనవసర కాలయాపన, డబ్బులు దండగ అన్న భావనలో ప్రజలు ఉన్నారు. అవసరమైన వెంటనే న్యాయ వ్యవస్థను ఆశ్రయించడానికి ఇంకా వారు జంకుతూనే ఉన్నారు. న్యాయవ్యవస్థ రాజ్యాంగబద్ధమైన విధులు నిర్వర్తి స్తున్నప్పటికీ నిర్ణీత కాలవ్య వధిలో కోర్టుల్లో కేసులు తేలడంలేదు. తీర్పులు వచ్చాక అమలు కావడం లేదు.అంబేడ్కర్ మహాశయుడి ఆలోచనలకు అందని విధంగా మన రాజకీయాలు మారుతున్నాయి. సామాన్యులకు న్యాయం అందకుండా పోతోంది. నిరంతరం రాజకీయ కేసులు తప్ప సామాన్యుల పక్షాన న్యాయవ్యవస్థ బలంగా నిలబడడం లేదు. నేటికీ ఎందరో చేయని నేరాలకు జైళ్లలో మగ్గుతున్నారు. ఇలాంటి వారిని ఎలా బయటకు తీసకుని వస్తారన్నది కూడా ముఖ్యం. అలాగే ఎలాంటి కేసునైనా కనీసం 3నెలల్లో ముగించి తీర్పును ఇచ్చేలా కఠిన చట్టాలను అమలు చేయాలి. తెలంగాణలో పలువురు ఎమ్మెల్యేలపై అనర్హత కేసును మూడు నెలల్లో తేల్చాలని సుప్రీం ఆదేశించింది. నిజానికి ఎన్నికలయిన ఓ నెలరోజుల్లోగా ఎన్నికైన ప్రజాప్రతినిధులపై ఏవైనా కేసులు ఉంటే తేల్చేయాలి. ఏళ్లతరబడి కేసునలు నాన్చేయడం వల్ల ఐదేళ్ల పుణ్యకాలం గడిచిపోతోంది. చిట్టచివరకు ఎన్నికల ముందు తీర్పులు వ్యతిరేకంగా వచ్చినా చేయగలిగేది ఏమీ లేదు. కనుక వీటిపైనా దృష్టి సారించాల్సి ఉంది. న్యాయవ్యవస్థలో సమూల మార్పులు జరగాలని గుర్తు చేసుకోవాలి. ప్రధానంగా స్థానిక భాషల్లో కోర్టు కార్యకలాలపాలు సాగాలి. కోర్టుల్లో న్యాయ చర్చలను స్థానిక భాషల్లో చర్చించేలా చట్టం చేసుకోవాలి. గతంలో ప్రధాని మోడీ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కాబట్టి ఇప్పుడీ విషయంపై చర్చించాల్సిన అవసరం ఉంది. ప్రజలకు అర్థంకాని భాషలో కాకుండా ప్రజలకు అర్థం అయ్యే భాషలో న్యాయచర్చలు సాగాలి. కోర్టుతీర్పులు స్థానిక భాషల్లో విడుదల చేయాలి. పాలకులు పేదలకు న్యాయన్ని చేరువ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలి. అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామని చెబుతున్న ప్రధాని మోడీ ఈ న్యాయవ్యవస్థలో ఉన్న లోటుపాట్లను గుర్తించి తక్షణ చర్యలకు పూనుకోవాలి. పార్లమెంట్ వేదికగా దీనికి శాశ్వత పరిష్కారం చూపాలి. వివేకానందరెడ్డి హ్యతకేసు, కోడికత్తి కేసులు తీసుకుంటే ఎంతలా జాప్యం జరుగుతుందో చూడవచ్చు. పోలీసుల విచారణలో జాప్యం.. కోర్టుల్లో జాప్యం వంటివన్నీ పోవాలి. కేసు తీవ్రతను బట్టి సత్వర విచారణ, తీర్పులు రావాలి. ఇందుకు అవసరమైతే.. మనదేశం వేల ఏళ్లుగా అనుసరించిన రాజ్యాంగ వ్యవస్థలను, న్యాయవ్యవస్థలను, ఇతర దేశాల్లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలి. నిజానికి కోర్టులు, రాజ్యాంగం పట్ల ప్రజలకు సరైన అవగాహన లేదు. ప్రజలను కోర్టులకు చేరువ చేయడం రాజ్యాంగ విధి కావాలి. రాజ్యాంగం అంటే పాలకులకు సంబంధించిన వ్యవహారంగా ఉండరాదు. న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు, విశ్వాసం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రజలకు న్యాయవ్యవస్థ పట్ల విశ్వాసం కలిగించాలి. లోకల్ కోర్టులను పెంచి సత్వర న్యాయం కలిగించాలి. మన న్యాయవ్యవస్థ, ప్రొసీడిరగ్స్ ఇంకా ఆంగ్లేయులనాటి విధానాలనే అవలంబిస్తోందన్న ఆరోపణల నుంచి బయటపడి పటిష్టమైన న్యాయ చట్టాలను రూపొందించాలి. దీనిని ప్రాతిపదికగా తీసుకుని మన పాలకులు న్యాయవ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. సత్వర న్యాం అందడం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. ఎలాంటి కేసయినా ఓ యేడాదిలోగా ముగిస్తే మంచిదన్న భావనలో విచారణలు సాగాలి.

# భారతదేశంలో ఫాసిజం – కారణాలు




**భారత దేశంలో ఫాసిజం ఎదగటానికి కారణాలు ఏమిటనేది ఇప్పుడు అందరూ తేల్చుకోవాల్సిన విషయం. అది తేలితేనే ఫాసిజానికి వ్యతిరేక పోరాటాన్ని సరిగ్గా చేపట్టవచ్చు.**

**యూరప్ దేశాల్లో ఫాసిజం రావడానికి ఆర్థిక విషయాలే కారణం అయ్యాయి కాబట్టి భారతదేశంలో కూడా ఫాసిజానికి మూలాలను ఆర్థిక కారణాల్లోనే వెతకటానికి చాలామంది ప్రయత్నం చేస్తున్నారు. ఈ దేశంలో ఫాసిజం తలెత్తటానికి కారణం ఆర్థిక అంశాలే అని చెప్పాలంటే పెట్టుబడిదారీ విధానం సంక్షోభంలోనైనా ఉండాలి లేదా 'సామ్రాజ్యవాద భారతదేశం' సంక్షోభంలోనైనా ఉండాలి లేదా ప్రజలు పెట్టుబడిదారీ విధానాన్ని కూలదోల్చక తప్పదని, వర్గ పోరాటాలు తీవ్రతరమైనా చేసి ఉండాలి. సామాజిక, ఆర్థిక విషయాల పట్ల కొద్దిపాటి అవగాహన ఉన్న ఎవరైనా ఈ దేశంలో ఇప్పుడు ఈ మూడూ లేవని చెప్పటానికి పెద్ద పరిశోధన చేయక్కర్లేదు.**

గత ఏడెనిమిది దశబ్దాలుగా ఈ దేశంలో పెరిగిన పారిశ్రామికీకరణ వల్ల లక్షలాది గ్రామాలలోని కోట్లాదిమంది శ్రామిక ప్రజలు కులవ్యవస్థతో ముడిపడిన ఆర్థికవ్యవస్థ, అణచివేత, అవమానాలు, కడుపు నింపుకోవడానికి సరిపడా తిండిలేని స్థితి నుండి మారి, ఈ రోజు మెరుగైన స్థితికి చేరారు. చాలామంది చదువుకుని, చదువు లేకపోయినా పట్టణాలకు వలస వెళ్ళి, కులవృత్తికి సంబంధం లేని గౌరవప్రదమైన ఉద్యోగాలనూ, ఉపాధులనూ పొందగలిగారు. కనీసం, దేశ స్వాతంత్ర కాలం నాటి మిశ్రమ ఆర్థిక విధానం అలాగే కొనసాగి ఉన్నా ఈ సరళి మరింత వేగంగా, మరింత అభివృద్ధిదాయకంగా జరిగి ఉండేది. ప్రధానంగా తొంబైల తర్వాత ఉద్యోగాలను కల్పించే ఉత్పత్తి, సేవా రంగాలన్నీ వేగంగా ప్రభుత్వ యాజమాన్యం నుండి ప్రైవేటు యాజమాన్యంలోకి వెళ్లిపోయాయి. దేశీ, విదేశీ కార్పోరేట్ ప్రైవేట్ కంపెనీలన్నీ ఇప్పుడు వస్తు ఉత్పత్తి కంటే సేవా రంగాల్లో ఎక్కువ లాభాలను గడిస్తున్నాయి. రెండింటిలోనూ ప్రత్యక్ష మానవ శ్రమ ద్వారా కంటే అత్యాధునిక యంత్రీకరణ ద్వారా ఎక్కువ పని జరుగుతున్నది. అలాగే, మానవ శ్రమదోపిడీ కంటే సహజ వనరులను హస్తగతం చేసుకోవటం ద్వారా కార్పొరేట్లు తమ సంపదను అనేక రెట్లకు పెంచుకుంటున్నారు. ఫలితంగా ప్రజలకు కొన్ని ఉపాధులు దొరుకుతున్నా, గతంలో దొరికినన్ని భద్రత కలిగిన ఉద్యోగాలు దొరకటం లేదు. ప్రజలు సహజ వనరుల మీద కలిగి ఉన్న సమిష్టి హక్కును కోల్పోతున్నారు. లక్షలాది మంది విస్తాపనకు గురవుతున్నారు. ఇది ఆదర్శనీయమైన అభివృద్ధి నమూనా కాదని, ఇది విధ్వంసకర అభివృద్ధి అని కొంత మందికే తెలుసు. సామాన్య ప్రజలకుమాత్రం ఆ సమయానికి ఉన్న స్థితి నుంచి మెరుగైన స్థితికి వెళ్లటమే తెలుసు. అందువల్ల వాళ్లు పట్టణాలకు వలసలు వెళ్ళైనా మెరుగైన జీవితం వెతుక్కుంటున్నారు. ఈ వలసలను పెట్టుబడిదారులు ఉద్దేశ్య పూర్వకంగా కూడా ప్రోత్సహించవచ్చు. వ్యక్తులుగా కొంతమంది, వారికి అబ్బిన చైతన్యంతో, ఇంతకంటే మెరుగైన సమాజం కోసం ఈ కొత్త శ్రమ దోపిడీనీ, వనరుల దోపిడీనీ వ్యతిరేకించవచ్చు. కానీ నష్టపోతున్న విశాల ప్రజా రాశులు తమని ఈ ఆర్థిక వ్యవస్థ బాధిత వర్గంగా భావించుకోవటం లేదు. ఢిల్లీ పరిసర ప్రాంతాలలో జరిగిన రైతాంగ పోరాటాలు, బస్తర్ లో కార్పొరేట్ల ఖనిజ దాహానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆదివాసి పోరాటాలు మినహాయిస్తే, కారణాలేమైనా, దేశంలో పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా చెప్పుకోదగ్గ పోరాటాలు నమోదు కాకపోవటాన్ని మనం గమనించాలి. కాబట్టి, పెట్టుబడి దారీ వ్యవస్థకు తక్షణం ఈ దేశ ప్రజలతో వచ్చిన ముప్పేమీ లేదు. మరో రకంగా చెప్పాలంటే ఈ కాలంలోని సగటు పౌరుల ఆర్థిక స్థాయి పాత తరాలు కలిగి ఉండిన స్థాయి కంటే పెరిగిందిగానీ తగ్గలేదు. ఈ విషయాన్ని వారు ఖర్చు చేసే విధానాన్ని బట్టి కూడా అంచనా వేయవచ్చు. ప్రజల్లో లేని ఆర్థిక సంక్షోభం ఈ దేశపు ఫాసిజాన్ని వివరించలేదు. అంటే, ఆర్థిక శక్తులు ఈ దేశపు ఫాసిజానికి కారణం కాదు. కనీసం ప్రాథమిక కారణం కాదు. అయితే, గత మూడున్నర దశాబ్దాలనుండి దేశంలో అంతర్జాతీయ కార్పొరేట్ల కోసం అమలైన ప్రైవేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలు తెచ్చిన మార్పులు ఇక్కడి జాత్యహంకార వర్గాలు మరింత బలపడటానికి బాగా తోడ్పడ్డాయి. ఈ పరిణామం పరోక్షంగా పాసిజానికి మార్గం సుగమం చేసింది.

సాధారణంగా ఆయా దేశాల్లోని రాజకీయ సంక్షోభం లేదా అనిశ్చితి వంటివి కూడా ఫాసిజం తలెత్తటానికి కారణాలౌతాయి. అయితే, ఈ దేశంలో అటువంటి పరిస్థితి ఎమర్జెన్సీ సమయంలో కొద్దికాలం తప్ప ఎన్నడూ లేదు. నిజానికి ఆర్థిక వ్యవస్థ, రాజకీయ వ్యవస్థల్లో సంక్షోభమే యూరోప్ దేశాల్లో ఫాసిజానికి కారణమయ్యాయి. కానీ మనదేశంలో ఈ రెండూ లేకుండానే మనం ఫాసిజంలోకి వచ్చేశాం. అదే మనదేశ ప్రత్యేకత.

అయితే ఎవరి అవసరం ఈ దేశాన్ని ఈ తరహా ఫాసిజంలోకి నడిపిస్తున్నదో తెలుసుకోవాలంటే ఈ దేశ చరిత్రలోకి వెళ్ళాల్సిందే. ఈ దేశంలోని సామాజిక వ్యవస్థ, ఆ వ్యవస్థలో తరతరాలుగా ఆధిపత్యాన్ని కొనసాగించిన వర్గాల స్వభావాన్ని పక్కనబెట్టి ఇక్కడ జరిగే ఏ పరిణామాన్నీ అర్థం చేసుకోలేం. ఇక్కడ రెండు వేల సంవత్సరాలపాటు జనాభాలో పది శాతం కూడా లేని బ్రాహ్మణ, క్షత్రియ, సంపన్న వైశ్య, శూద్ర భూస్వామ్య వర్గాలవారు మిగిలిన తొంబై శాతం ప్రజలపై అంతులేని సామాజిక, ఆర్థిక, రాజకీయ అణచివేతలను అమలు చేశారు. ఈ మనువాద ప్రియులకు ముస్లిం, బ్రిటీష్ పాలకులను తరిమి వేయటం మీద కంటే, వాళ్ళకు సామంతులుగా ఉంటూ అయినా, స్థానిక అణగారిన ప్రజలను తమ కాళ్ల కింద తొక్కి పెట్టటంలోనే ఎక్కువ ఆసక్తి ఉండింది. ఇప్పటికీ వారి విధానం అదే. వీళ్ళ ఆధిపత్య దాహానికి తొంబై శాతం ప్రజలను చదువు లేకుండా, గౌరవం లేకుండా, ఆర్థికంగా మరింత పై స్థాయికి ఎదిగే అవకాశం లేకుండా చేశారు.

రెండు వేల ఏళ్ల వారి సుదీర్ఘ ఆధిపత్యానికి రెండు వందల ఏళ్ల నుండి బీటలు వారటం మొదలైంది. బ్రిటీష్ వారు సృష్టించిన ఆధునిక ఉద్యోగ, ఉపాధి, విద్యా, రాజకీయ అవకాశాలు ఒక వైపు, ఆ ఫలితంగా ఎదిగిన సంఘ సంస్కర్తలు, సామాజిక విప్లవకారుల తిరుగుబాట్లు మరొకవైపు బ్రాహ్మణీయ వర్గాలకు సామాజికంగా అందరిలో ఒక్కరిగా మాత్రమే బ్రతకాల్సిన పరిస్థితుల్ని తీసుకువచ్చాయి. ఆధునిక ప్రజాస్వామిక వాదుల భారత జాతీయవాదం సైతం వర్ణధర్మ బ్రాహ్మలకు రుచించలేదు. తాము తరతరాలుగా అనుభవించిన ఆధిపత్యం చేజారటాన్ని ఆ వర్గాలు జీర్ణించుకోలేక పోయాయి. వారికి మద్దతుగా కమ్యూనిస్టుల నుండీ, నక్సలైట్ల నుండీ ఎదురైన దెబ్బలతో గాయపడుతూ, విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ల ద్వారా తమతో సమాన స్థాయికి నిమ్నకులాలు చేరటాన్ని జీర్ణించుకోలేకపోతున్న శూద్ర సంపన్న కులాలు తోడయ్యాయి. ఈ అగ్ర వర్ణ, అగ్రకులాలు కలిసి తమ గత వైభవాన్ని తిరిగి, ఆధునిక కాలానికి తగినట్టుగా పునరుద్ధరించుకుని, సుస్థిరం చేసుకునే ప్రయత్నమే హిందుత్వ. దానికి ఆకర్షణీయమైన పేరే హిందూ ధర్మ పరిరక్షణ. ఈ ప్రాజెక్టుకు గత వంద సంవత్సరాల నుండి విజయవంతంగా నాయకత్వం వహిస్తున్న సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్.

ఆరెస్సెస్ సిద్ధాంతాన్ని దేశంలోని అగ్రకులాలు బాగా ముందుకు తీసుకుపోయాయి. మంద బలం కోసం బీసీలనూ, గిరిజనులనూ, ఆ తరువాత దళితులనూ ఒక పథకం ప్రకారం కలుపుకున్నారు. అంటే ఏ వర్గాలతో తాము ఊరేగే పల్లకీ మోయబడాలో ఆ వర్గాలతోనే ఆ సంస్కృతి చాలా గొప్పదని నమ్మింప చేయగలిగారు. పాలక వర్గాల సంస్కృతే అత్యున్నత సంస్కృతి అనుకుంటున్న నిమ్న వర్గాలు అనుకరణ జాడ్యంలో పడి తమను తాము మర్చిపోతున్నారు.

అగ్రవర్ణ, అగ్రకుల శక్తుల లక్ష్యం హిందూ రాజ్యాన్ని పునరుద్ధరించటం. అందులో పై మూడు వర్ణాలు, వాళ్లకు అవకాశం లేనిచోట శూద్ర అగ్రకులాలూ ఏ శ్రమా చేయకుండా సంపదనూ, అధికారాన్నీ, గౌరవాన్నీ , సర్వసుఖాలనూ అనుభవించాలి. హిందూ మతంలోని మిగతా శూద్ర ప్రజలంతా వారికి సేవలు చేయాలి. అదే హిందూ రాజ్యంలో జరిగేది. అందుకోసం హిందూ ధర్మమే గొప్పదని ప్రచారం చేయాలి. హిందూ ధర్మంలో నూటికి తొంభై శాతం మందికి నష్టం తప్ప లాభమేమీ లేకపోయినా, అందులో ఏదో గొప్పతనం ఉండే ఉంటుందని అంతా నమ్మేలా ఉదరగొట్టాలి. అది నమ్మిన తర్వాత హిందూ ధర్మ గొప్పతనం ఫలానా వారి వల్ల ప్రమాదంలో పడిందని, అందరికీ ఒక బూచి శత్రువును చూపించాలి. ఆ బూచి ముస్లిమ్స్ కావచ్చు, క్రిస్టియన్స్ కావచ్చు, కమ్యూనిస్టులు కావచ్చు, హేతువాదులు కావచ్చు. సాధారణంగా సందర్భాన్ని బట్టి, స్థలాన్ని బట్టి ఈ వర్గాల్లో ఏదో ఒక దాన్ని ఎంచుకుంటారు. వారి మీద అకారణమైన, విపరీతమైన ద్వేషాన్ని హిందూమత అనుయాయుల్లో పెంచుతారు. అందుకోసం అంతులేని అబద్ధాలు, అతిశయోక్తులు, వక్రీకరణలకు దిగుతారు. ఫలితంగా మత ఆధారిత విద్వేషం పెరుగుతుంది. ప్రైవేట్ హింసకూ, మూకదాడులకూ, అణచివేతకూ, అవమానాలకూ, భయాలకూ లక్షిత గ్రూపులు గురవుతుంటాయి. ఇలా మెజారిటీ ప్రజలను మతప్రాతిపదికన తమ వైపుకు తిప్పుకునే బ్రాహ్మణ, అగ్రకుల జాత్యహంకార వర్గాలు ఇక్కడ అధికారంలోకి వచ్చారు.

ఈ హిందూత్వ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు పరిపాలనలో ఉన్న అధికార గణమంతా వీరి సిద్ధాంతాలకు ఐచ్ఛికంగా సహకరించటమో లేక లొంగిపోవటమో జరుగుతున్నది. రాజ్యాంగ సంస్థలన్నీ మతతత్వ సంస్థల చెప్పుచేతుల్లోకి వెళ్లి రాజ్యాంగాన్నీ, ప్రజాస్వామ్యాన్నీ నిరర్థకం చేస్తున్నాయి. ప్రజలు ఎప్పుడైనా తమ హక్కుల కోసం ఆందోళన చేస్తే దేశభక్తి గల పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, ఆ వర్గ ప్రజలకే దేశభక్తి లేదని, వారు పరాయి దేశస్థుల భావజాలంలో ఉన్నారని వారిపై దాడులకు దిగుతున్నారు. ఇక, ఈ కాలానికి తగిన దేశీ, విదేశీ ఆర్థిక దోపిడీదారులందరూ ఎవరికి వీలైనంత వారు దోచుకోవచ్చు. స్వదేశీ "కార్పోరేట్లు"గా ఎదిగే అవకాశం మాత్రం కొన్ని వర్గాలకే రిజర్వు చేయబడుతుంది. పెరుగుతున్న ఆర్థిక అసమానతలకు సమాంతరంగా రాజ్య అణచివేత పెరుగుతుంది. ఈ పాటికే ప్రతిపక్షాలను, స్వతంత్ర మీడియాను పాలకులు శత్రువులుగా పరిగణిస్తున్నారు. దేశంలో ఒకే పార్టీ, ఒకే సిద్ధాంతం, ఒకే మతం, ఒకే సంస్కృతి, ఒకే చట్టం, ఒకే భాష, ఓకే కేంద్రీకృత అధికారం మొదలగు సిద్ధాంతాలు అందరి మెదళ్ళలోకి ఎక్కించబడుతున్నాయి. అవి రాజుల కాలం నాటి కాలం చెల్లిన విషయాలు కదా అని అంటే మాకు అటువంటి రామరాజ్యం, హైందవ రాజ్యమే కావాలంటారు. ఇవన్నీ ఫాసిస్టు రాజ్య మౌలిక లక్షణాలు. వాటికి హిందూత్వ శక్తులే కారణం. ఈ పరిణామాలు కేవలం రెండు మూడు దశాబ్దాల వేగవంతమైన ఆర్థిక విధానాల ఫలితం కాదు, ఇది వంద సంవత్సరాల బ్రాహ్మణీయ శక్తుల కల. వారి ప్రాజెక్టు ఫలితం.

కాబట్టి ఈ దేశంలో ఫాసిజానికి బ్రాహ్మణీయ శక్తులే ప్రాథమిక కారణం. 'పెట్టుబడి' అనేది హిందూత్వ శక్తులు పూర్తిస్థాయి ఫాసిస్టులుగా ఎదగటానికి సహాయం మాత్రం చేసింది.



– డాక్టర్ ఎస్. తిరుపతయ్య
మానవ హక్కుల వేదిక
9849228212

## భారీ వర్షాలపై పార్టీ శ్రేణులకు కేసీఆర్ ఆదేశం

### సహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచన

హైదరాబాద్:
రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తం కావడం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, వరంగల్ నుంచి ఖమ్మం దాకా పలు జిల్లాల్లో వరదలతో నివాసాలు నీట మునిగి, రోడ్లు తెగిపోయి రవాణా వ్యవస్థ అతలాకుతలమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావడం పట్ల కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వరద ప్రభావిత జిల్లాలకు చెందిన పార్టీ ముఖ్యనేతలకు అధినేత ఫోన్లు చేసి ఈ మేరకు అప్రమత్తం చేశారు. వరద బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ వంతుగా సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ఆటతో ఆరోగ్యం, ఆటతో భవితవ్యం: క్రీడల ప్రాముఖ్యత

ప్రతి సంవత్సరం ఆగస్టు 29న మనం జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటాం. భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ఈ దినోత్సవం దేశవ్యాప్తంగా క్రీడా స్ఫూర్తిని ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. అయితే ఈ రోజును కేవలం ఒక క్రీడా వీరుడికి నివాళులర్పించే రోజుగానే కాకుండా క్రీడలు మన జీవితంలో ఎంత ముఖ్యమో విశ్లేషించుకునే రోజుగా భావించాలి. ప్రత్యేకించి, విద్యార్థులకు క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాదు, జీవిత పాఠాలు నేర్పే ఒక గొప్ప పాఠశాల.

మేజర్ ధ్యాన్ చంద్ అసాధారణమైన ప్రతిభతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. బడి పిల్లల నుండి కళాశాల విద్యార్థుల వరకు ప్రతి ఒక్కరూ ఆయన జీవితం నుండి నేర్చుకోవాలి. జీవితం కేవలం బడి పుస్తకాలలోనో, పరీక్షల మార్కులలోనో లేదు. ఒక క్రీడాకారుడు మైదానంలో ఎదుర్కొనే సవాళ్లు, ఆటుపోట్లు, గెలుపు, ఓటమి వంటివి జీవితాన్ని ఎలా ఎదుర్కోవాలో నేర్పుతాయి. ధ్యాన్ చంద్ వారసత్వాన్ని గౌరవించాలంటే, మనం ఆటకు ఒక గంట సమయాన్ని కేటాయించాలి. క్రీడలు కేవలం శరీరాన్ని దృఢంగా ఉంచడం మాత్రమే కాదు, వాటి వల్ల మానసిక, సామాజిక ప్రయోజనాలు కూడా ఎన్నో ఉన్నాయి.


ఆట: గెలుపోటములకు మించినది
ఆట అంటే కేవలం గెలుపోటముల లెక్క కాదు. అది మనలోని పోరాట స్ఫూర్తికి ప్రతీక, మన రక్తాన్ని ఉరకలేసే ఒక ఉద్వేగం. ప్రతి ఆటగాడికి మైదానం ఒక యుద్ధభూమి, విజయం ఒక గమ్యం. కానీ గమ్యాని కంటే ముఖ్యం ఆ గమ్యం వైపు సాగే ప్రయాణం. ప్రతి బంతి, ప్రతి అడుగు, ప్రతి స్వేదపు చుక్క ఆ ప్రయాణానికి సాక్ష్యం. అది ఒక పాఠం, ఒక నైపుణ్యం, జీవితానికి అద్దం పట్టే ఒక అనుభవం. నేడు ప్రపంచం మెచ్చిన నాయకులు మైదానంలోనే పుట్టారు. కష్టాలను ఓర్చి, పరాజయాలను స్వీకరించి, విజయానికి బాటలు వేసే గుణం మైదానంలోనే అలవడుతుంది. ఆట అనేది కేవలం కండరాల పందెం కాదు, అది మనసు, ఆత్మ, సంకల్పంల సమగ్ర సంగమం. విజయం తాలూకు ఆనందం కన్నా, ఓటమి నుంచి నేర్చుకునే పాఠం మరింత విలువైనది. క్రీడాకారుడి అసలైన బలం అతని కండరాల్లో కాదు, పరాజయాన్ని ఎదుర్కొనే అతని ధైర్యంలో ఉంటుంది. క్రీడలు నిశ్శబ్దంగా మనలోని నాయకత్వాన్ని, క్రమశిక్షణను పెంచుతాయి. ఇవి జీవితంలో ఎదురయ్యే గెలుపోటములను ఎలా స్వీకరించాలో నేర్పి, మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయి.

శారీరక ఆరోగ్యానికి క్రీడల ప్రాముఖ్యత:
శారీరక ఆరోగ్యానికి క్రీడలు కేవలం ఒక హాబీ కాదు, అది మన శరీరానికి ఒక పెట్టుబడి. క్రమం తప్పకుండా క్రీడల్లో పాల్గొనడం వల్ల మన శరీరం, మనసు రెండూ ఆరోగ్యంగా ఉంటాయి. నేటి ఆధునిక జీవనశైలిలో, శారీరక శ్రమ తగ్గిపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఈ సమస్యలకు సరైన పరిష్కారం క్రీడలే. క్రీడలు ఆడేటప్పుడు గుండె వేగంగా కొట్టుకోవడం, వేగంగా ఊపిరి తీసుకోవడం వల్ల గుండె కండరాలు బలపడతాయి. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. అధిక రక్తపోటు, గుండె జబ్బులు, మధుమేహం వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. ఇవి శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెంచి, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. స్థూలకాయం నేటి ప్రధాన సమస్యల్లో ఒకటి. క్రీడలు అధికంగా క్యాలరీలను ఖర్చు చేయించడం ద్వారా శరీరంలో అదనపు కొవ్వును కరిగిస్తాయి. దీనివల్ల బరువు అదుపులో ఉండి, శరీరం నాజూగ్గా, దృఢంగా మారుతుంది. క్రీడల్లో పాల్గొనడం వల్ల ఎముకలు, కండరాలు బలపడతాయి. పరుగెత్తడం, దూకడం, బరువులు ఎత్తడం వంటి క్రీడలు ఎముకల సాంద్రతను పెంచి, కండరాలకు శక్తినిస్తాయి. దీనివల్ల వృద్ధాప్యంలో కూడా శరీరం చురుగ్గా ఉండేందుకు సహాయపడుతుంది. శారీరక శ్రమ చేయడం వల్ల మన శరీర వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. క్రీడలు తెల్ల రక్త కణాలను చురుగ్గా పనిచేసేలా చేసి చిన్న చిన్న అనారోగ్యాల నుండి రక్షణ కల్పిస్తాయి.

మానసిక ప్రశాంతతకు క్రీడలు:
క్రీడలు శారీరక ఆరోగ్యానికే కాకుండా మానసిక ఆరోగ్యానికి కూడా అత్యంత అవసరం. నేటి వేగవంతమైన ప్రపంచంలో ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి మానసిక సమస్యలకు సరైన చికిత్స క్రీడలే. క్రీడలు ఆడేటప్పుడు మెదడులో ఎండోర్ఫిన్స్ అనే 'ఫీల్-గుడ్ హార్మోన్స్' విడుదలవుతాయి. ఈ రసాయనాలు ఒత్తిడిని, ఆందోళనను తగ్గించి మనసుకు ఆనందాన్ని, ఉత్సాహాన్ని ఇస్తాయి. ఆటల ద్వారా వచ్చే శారీరక శ్రమ, మనసును సమస్యల నుండి దూరం చేసి, తాత్కాలికంగా వాటిని మర్చిపోయేలా చేస్తుంది. క్రీడల్లో పాల్గొనడం వల్ల శరీరం అలసిపోయి మంచి నిద్రకు దారితీస్తుంది. మంచి నిద్ర మెదడుకు, శరీరానికి విశ్రాంతినిచ్చి, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. క్రీడలో నైపుణ్యం సాధించడం, లక్ష్యాన్ని చేరుకోవడం, లేదా జట్టులో భాగంగా విజయం సాధించడం మనలో ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మగౌరవాన్ని పెంచుతాయి. చిన్న విజయాలు సాధించినప్పుడు కలిగే సంతృప్తి, మనం ఏదైనా చేయగలమనే నమ్మకాన్ని ఇస్తుంది.

క్రీడలు – సామాజిక నైపుణ్యాలు: జట్టులో ఆడటం వల్ల సహకారం, సమన్వయం, కమ్యూనికేషన్ వంటి లక్షణాలు అలవడతాయి. క్రీడాకారులు ఒకరినొకరు ప్రోత్సహించుకోవడం, కష్ట సమయాల్లో అండగా నిలబడటం నేర్చుకుంటారు. దీనివల్ల స్నేహాలు బలపడతాయి, ఒంటరితనం తగ్గుతుంది. క్రీడల్లో విజయం సాధించాలంటే కఠినమైన శిక్షణ, నియమాలను పాటించడం, సమయపాలన అవసరం. ఈ లక్షణాలే వ్యక్తిగత జీవితంలో కూడా స్థిరత్వాన్ని, నిలకడను పెంచుతాయి.

మొత్తంగా క్రీడలు కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదు, అవి మానసిక చికిత్సకు ఒక సాధనం. ఒత్తిడిని తగ్గించి, నిద్రను మెరుగుపరచి, ఆత్మవిశ్వాసాన్ని పెంచి సామాజిక బంధాలను బలోపేతం చేస్తాయి. కాబట్టి, ప్రతి ఒక్కరూ క్రీడలను తమ జీవితంలో ఒక భాగంగా చేసుకుంటే వారు ఆరోగ్యకరమైన మనసుతో, ప్రశాంతమైన జీవనాన్ని గడపగలుగుతారు. కేవలం గెలుపోటముల కోసమే కాకుండా, ఆరోగ్యకరమైన, ఆనందకరమైన జీవితం కోసం ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో క్రీడలను ఒక భాగంగా చేసుకోవాలి.



కింజరాపు అమరావతి
8247286357

(ఆధ్యాత్మిక చింతన)



## పెద్దరికం సాధించాలి !

సంతరించుకొన్న వయసును, పరిణతిని సాధించిన మనసును– కాగి చల్లారిన పాలతో పోల్చి చెబుతారు. నిప్పు సెగకు తట్టుకొని, పెళపెళ మరిగి నెమ్మదిగా చల్లారిన పాలపై మీగడ చిక్కగా పేరుకొంటుంది. అలాగే జీవితంలోని ఆటుపోట్లకు ఎదురీది, ఎన్నో అపజయాలను ఎదుర్కొని సాధించిన అమూల్యమైన అనుభవం వయసుపై దట్టంగా పేరుకొంటుంది. ఎదురుదెబ్బలు తిన్న వయసే పెద్దరికాన్ని సంతరించుకొంటుంది. దాన్ని 'గడితేరడం' అంటారు. అది అందరి విషయంలో జరగదు. కొందరినే పెద్దరికం వరిస్తుంది. తక్కినవారిని ముసలితనం ఆవరిస్తుంది.

పెద్దరికం మల్లెపొదలపై ఆరేసిన పట్టుబట్ట లాంటిది. దులిపితే చాలు, పరిమళం గుప్పుమంటుంది. వారిని కదిపితే చాలు, అనుభవం అబ్బురపరుస్తుంది. మరిగి మరిగి చల్లారిన పాల మాదిరే ఏళ్ల తరబడి మనసు కోపతాపాలతో కుతకుత ఉడికి, క్రమంగా అన్నిరకాల భావోద్వేగాలు చల్లారి, ప్రశాంతంగా చిక్కబడుతుంది. జీవనయానాన్ని ముగించేలోగా వృద్ధులందరూ ఆ తరహా పరిణతిని సాధించి తీరాలి. లేకుంటే ప్రయాణం చివరి భాగంలో చీకాకులు తప్పవు. మరగకాగిన పాలకు మజ్జిగచుక్క తోడయితే అది కమ్మని పెరుగవుతుంది. ఉప్పురాయి తగిలిస్తే విరిగిపోతాయి.

## నా తెలుగు భాష...

అతి మధురం అతి మధురం నా తెలుగు భాష...
అవనియందు అతి మధురం నా తెలుగు భాష
ఆనందమయము నా తెలుగు భాష
ఇలలోన ఇంపైన నా తెలుగు భాష
ఈర్ష ద్వేషాలు లేని
ఇనుమడింపజేసుకొనే తెలుగు భాష
ఉన్నతమైన నా తెలుగు భాష
ఊతమిచ్చు నా తెలుగు భాష
ఋషి లాంటి నా తెలుగు భాష
ఎన్నెల లాంటి స్వచ్ఛమైన నా తెలుగు భాష
ఏనాటికైనా కనుమరుగవని నా తెలుగు భాష
ఐరావతం లాంటి నా తెలుగు భాష
ఒద్దికైనా నా తెలుగు భాష
ఓనమాలు నేర్పిన నా తెలుగు భాష
అమ్మలాంటి నా తెలుగు భాష
ఆహా అనిపించే నా తెలుగు భాష



కె. అర్చన..తెలుగు పండితురాలు
జడ్పీహెచ్ఎస్ వెల్దుర్తి...

# ఫూల్ మఖనాలు అందించే లాభాలు...

చూసేందుకు తెలుపు రంగులో పైన నల్లని మచ్చలను కలిగి ఉండే తామర విత్తనాలను మీరు గమనించే ఉంటారు. సూపర్ మార్కెట్లలో సరుకులను ఉంచే చోట ఇవి కనిపిస్తాయి. వీటినే ఫూల్ మఖనా అని కూడా పిలుస్తారు. చాలా మందికి ఈ విత్తనాల గురించి అసలు తెలిసి కూడా ఉండదు. తామర విత్తనాలతో వీటిని తయారు చేస్తారు. వీటనే ఫాక్స్ నట్స్ లేదా లోటస్ సీడ్స్ అని కూడా పిలుస్తారు. భారత్‌తోపాటు ఆసియా దేశాల వాసులు ఈ విత్తనాలను అధికంగా వాడుతుంటారు. అయితే ఈ విత్తనాలను చాలా మంది చూసే ఉంటారు. కానీ వీటి గురించి, ఇవి అందించే ఆరోగ్య ప్రయోజనాల గురించి, వీటిని ఎలా తినాలి.. అన్న వివరాలు చాలా మందికి తెలియవు. పోషకాహార నిపుణులు ఇవే వివరాలను తెలియజేస్తున్నారు. వీటి గురించిన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**గుండె ఆరోగ్యానికి...** ఫూల్ మఖనాలలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ప్రోటీన్లు, పిండి పదార్థాలు, ఫైబర్, మెగ్నిషియం, పొటాషియం, ఫాస్ఫరస్, ఐరన్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లను కూడా కలిగి ఉంటాయి. కనుక ఫూల్ మఖనాలను తింటే మనకు పోషకాలు లభిస్తాయి. పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. ఈ విత్తనాల్లో మెగ్నిషియం, పొటాషియం అధికంగా ఉంటాయి. ఇవి హృదయ సంబంధిత వ్యవస్థకు మేలు చేస్తాయి. గుండె కొట్టుకునే వేగాన్ని నియంత్రిస్తాయి. బీపీని అదుపులో ఉంచుతాయి. పొటాషియం వల్ల శరీరంలో సోడియం స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**డయాబెటిస్ ఉన్నవారికి..** ఫూల్ మఖనాలు తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువను కలిగి ఉంటాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారికి మేలు చేస్తాయి. వీటిల్లో ఉండే ఫైబర్ వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు చాలా నెమ్మదిగా గ్లూకోజ్ గా మారి రక్తంలో కలుస్తాయి. దీంతో ఆహారం తిన్న తరువాత షుగర్ లెవల్స్ పెరగకుండా ఉంటాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఫూల్ మఖనాలు తక్కువ క్యాలరీలను, అధిక మొత్తంలో ఫైబర్‌ను కలిగి ఉంటాయి. అందువల్ల వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీని వల్ల ఆహారాన్ని తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలనే ప్రణాళికలో ఉన్నవారు ఫూల్ మఖనాలను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది.

**ఎలా తినాలి..?** ఫూల్ మఖనాలు జీర్ణ వ్యవస్థకు సైతం ఎంతో మేలు చేస్తాయి. మలబద్ధకాన్ని. అజీర్తిని తగ్గిస్తాయి. ఈ విత్తనాలను తింటే కిడ్నీలకు మేలు జరుగుతుంది. కిడ్నీల్లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. కిడ్నీ స్టోన్ల సమస్య ఉండదు. ఫూల్ మఖనాలలో ఉండే ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. ఇలా ఈ విత్తనాలను తింటుంటే అనేక లాభాలు కలుగుతాయి. ఇక వీటిని పెనంపై కాస్త వేయించి నేరుగా అలాగే తినవచ్చు. లేదా కాస్త నెయ్యి,



ఉప్పు, మిరియాల పొడి లేదా కారం, చాట్ మసాలా వంటివి వేసి తినవచ్చు. ఎంతో రుచిగా ఉంటాయి. అలాగే బెల్లం లేదా పాలతోనూ కలిపి తీసుకోవచ్చు. ఫూల్ మఖనాలతో కూరలు కూడా చేసుకోవచ్చు. చపాతీలతో తింటే ఎంతో రుచిగా ఉంటాయి. ఇలా వీటితో ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.

## ఎవరికి గౌరవం? శిల్పి శిల్పాల యుద్ధం



సత్తువంతా నాది – సౌందర్యమేమో నీకా ?
కష్టమంతా నాది – కరుణించేదేమో నువ్వా?
డొక్కలు ఎండేదేమో నాకా – తినకుండా తిండి పెట్టేదేమో నీకా ?
చెమట వాసనలేమో నాక – గంధపు వాసనలేమో నీకా ?
దప్పిక వేసేదేమో నాకా– పాలాభిషేకాలేమో నీకా ?
గుడిసెలో ఉండేది నేనా – గర్భగుడిలో పెట్టేది నిన్న ?
ఉలి చప్పుల్లేమో నాకా – సంగీత స్వరాలేమో నీకా ?
నా ఒంటికేమో మాసిన గుడ్డలా– నీ వొంటి పైనేమో పట్టు వస్త్రాలా ?
ప్రాణం లేని బొమ్మను చెక్కేదేమో నేనా – ప్రాణ ప్రతిష్ఠ చేసేదేమో నీకా ?
ఊరి వెనుకుండేదేమో నేనా – ఉత్సవంగా ఊరేగించేది నిన్నా ?
చేతుల్లో ఉలి ఉండేదేమో నాకా – చేతుల్లో అస్త్రాలు ఉండేదేమో నీకా ?
తలపై మాసిన తువ్వాల ఉండేదేమో నాకా – నీకేమో బంగారు కిరీటమా ?
(లేదు లేదు నేను చెప్పే మాట కాస్త వినవయ్య శిల్పి.)



ఉలి దెబ్బలేమో నాకు – గళ్ళ పెట్టి నిండేదేమో నీకు
ముక్కలైపోయేదేమో నేనా – లెక్కలు వేసుకునేదేమో నువ్వు
రూపం లేనిదేమో నాకు – రూపం ఇచ్చిందేమో నువ్వు
పస్తులు ఉండేదేమో నువ్వు – పాపాలు కడగమని పంపినావు నన్ను
ఊరి చివర ఉండేదేమో నువ్వు – ఊరంతా నీ దగ్గరకు వచ్చేలా తయారు చేసేవు నన్ను
ప్రాణ ప్రతిష్ఠ చేసేదేమో నాకు – నీ ప్రాణం పోయినా గుర్తుపెట్టుకునేది నిన్ను
గుడిసె కూడా దిక్కులేని దానినేమో నేను – గర్భగుడిలో స్థానం ఇచ్చింది నువ్వు
ప్రపంచంలో ఎవరూ చూడలేని నన్ను – ప్రపంచాన్ని నేను చూసేలా చేసింది నువ్వు
మట్టిని కూడా హత్తుకో లేని నేను – స్వర్ణ రత్నాలు తొడిగించింది నువ్వు
దిక్కులేని దాన్నేమో నేను – నువ్వే పెద్దదిక్కని మొక్కేలా చేసింది నువ్వు
పెక్కులుగా విరిగేదేమో నేను – పసుపు గంధాలు పూసేలా చేసింది నువ్వు
శూన్యంలో ఉండేదేమో నేను – స.రి.గ.మ.ప.ద.ని.స.లు వినిపించేలా చేసింది నువ్వు
స్థిరంగా ఉండేదేమో నా రూపం – దిక్కులకు వ్యాపించేది నీ కీర్తి
ముక్తి ప్రసాదించేదేమో నేను – నాకు ముక్తిని ప్రసాదించిన దేవుడు నువ్వు

దేవరకొండ శ్రావణ్, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, ఎం.ఏ ద్వితీయ సంవత్సరం

# అన్య భాషా మాధ్యమం వద్దు... తెలుగు మాధ్యమమే ముద్దు

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విజ్ఞానాన్ని తెలుసుకోవడం, తెలుసుకున్న జ్ఞానాన్ని అనుభవాన్ని సంస్కృతిని, సంప్రదాయాన్ని తర్వాతి తరాలకు అందించడానికి ఉపకరించే సాధనం మాతృభాష. గతానికి వర్తమానానికి భవిష్యత్తుకు వారధి కూడా మాతృభాషే. భాష అనేది చరిత్ర గమనానికి, సామాజిక పరిణామానికి మూలాధారం. మాతృభాష అనగా శిశువుకు తల్లి ఉగ్గుపాలతో నేర్పినటువంటి భాష. ఈ మాతృభాష ప్రతి శిశువుకు సహజంగా ఎలాంటి ప్రయత్నం అవసరం లేకుండానే వస్తుంది. మాతృభాష ద్వారా నేర్చుకున్న విద్య సులభంగా అవగత మవుతుంది. అంతేకాక విద్యార్థిలో ఉన్న సృజనాత్మక శక్తులను వెలికి తీస్తుంది. తద్వారా ఇతర భాషలు నేర్చుకోవడానికి మాతృ భాష ఎంతో సహాయకారిగా ఉంటుంది. ప్రాథమిక స్థాయిలో మాతృభాషా మాధ్యమం అనివార్యమైన అవసరమని భారత రాజ్యాంగం (అధికరణం 350 ఎ), కొఠారీ కమిషన్ చెప్పింది. 2010లో భారత ప్రభుత్వం తెచ్చిన విద్యాహక్కు చట్టం విభాగం 29(2)లో ఎలిమెంటరీ స్థాయిలో వీలైనంత వరకు మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని నిర్దేశించింది. నూతన జాతీయ విద్యా విధానం (2020) కూడా ఐదవ తరగతి వరకు మాతృభాష లోనే బోధన జరగాలి అని చెబుతోంది. అంతర్జాతీయ సంస్థలన్నీ– యునెస్కో, వరల్డ్ బ్యాంక్, వరల్డ్ డిక్లరేషన్ ఆన్ ఎడ్యుకేషనల్ ఫరాల్ (ఎఫ్ఎఫ్ఏ) జనరల్ అసెంబ్లీ లాంటి సంస్థలన్నీ పిల్లలకు ప్రాథమిక విద్యని మాతృభాషలో నేర్చుకునే హక్కుందని నిర్ధారించాయి. ప్రాథమిక స్థాయి వరకు తెలుగు మాధ్యమం లోనే విద్యాబోధన చేసి 6వ తరగతి తరువాత ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని, తెలుగు, ఆంగ్ల మాధ్యమాలు రెండింటినీ కొనసాగిస్తే ఎవరికి ఇష్టమైన మాధ్యమంలో వాళ్లు విద్యాభ్యాసం చేస్తారనేది అనేకమంది వాదన. వాస్తవానికి తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నది తెలుగు జాతి. ప్రపంచంలో "మా తల్లి భాష మాకొద్దు, ఇతర భాషల ముద్దు" అని చెప్పగలిగే జాతి ఏదైనా ఉంది అంటే నిస్సిగ్గుగా అది తెలుగు జాతి మాత్రమే. "తెలుగుకు" పట్టిన ఈ "తెగులు" ఈనాటిది కాదు. కాలక్రమేణ, అవిభక్త ఆంధ్ర దేశం పూర్తిగా మారిపోయి ప్రస్తుతం ఆంగ్ల దేశంగా రూపుదిద్దుకుంటోంది. ఆంగ్ల మాధ్యమంలో చదివితే పిల్లలు గొప్పవారు కాగలరని, తెలుగు మాట్లాడితే చులకన అనే భావన వల్ల, ఆంగ్ల భాషకు ప్రాధాన్యత పెరిగి, తెలుగు భాష నిరంతర నిర్లక్ష్యానికి గురి అవుతున్నది. తెలుగు భాషను నికోలే కొంటి "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని 1402 లోనే ప్రశంసించారు. పరభాష ద్వారా ప్రాథమిక తరగతుల విద్యార్థులకు పాఠాలు చెప్పే విధానం పూర్తిగా అశాస్త్రీయమని, కాలహరణ హేతువని, బావి పౌరులను బానిసలుగా చేస్తుందని విద్యా వేత్తలు అభిప్రాయ పడుతున్నారు. పిల్లల సొంత ఆలోచనలను పెంపొందించడానికి, వారి సాంస్కృతిక బానిసత్వానికి మార్గం ఏర్పడుతుందని, విజ్ఞానానికి – విద్యార్థులకు మధ్య ఒక అడ్డుగోడలా సృష్టిస్తుందని, తమ చుట్టూ ఉన్న జీవిత విలువలను తెలియని విద్యార్థులను, విషయ పరిజ్ఞానం లోతుగా తెలీని, ఉపాధ్యాయులు చెప్పింది చెప్పినట్లు, నోట్సు కాపీ చేస్తూ, కంఠస్తం చేసే యంత్రాలుగా మారుస్తుందని విద్యాధికుల, మానసిక శాస్త్ర వేత్తల భావన. తనకు అర్థం కాని, సాధికారికత ఏమాత్రం చేకూర్చని భాషకు సంబంధించిన విషయాలను, బట్టి పట్టి తమ తల్లిదండ్రులను మురిపింప చేస్తూ, తమను తాము, తమ పోషకులను, మోసం చేసుకోవడం అవుతుందని విజ్ఞులు, ప్రాజ్ఞులు ఎంత మొత్తుకున్నా, అర్థం చేసుకునే వారు భూతద్దానికీ అగుపించడం లేదంటే అతిశయోక్తి లేదు...మొగల్ చక్రవర్తి ఔరంగజేబు అరబ్బీ భాషలో తనకు పాఠాలు బోధించి, తన బాల్యం అంతా వృధా పరిచారని, తన గురువుకు రాజ్య బహిష్కరణ లాంటి తీవ్ర శిక్ష విధించిన విషయం చరిత్ర చెప్తుంది. ఔరంగజేబు తన గురువుకు రాసిన నాటి చారిత్రాత్మక ఉత్తరాన్ని 1910లో కొమర్రాజు లక్ష్మణరావు తెలుగులోకి అనుమతించడమే కాక, తన కాలం నాటి ఆంగ్ల మాధ్యమం చదువుల వల్ల భవిష్యత్ తరాలు ఔరంగజేబు లాగా మనలను తప్పు పడతా యని హెచ్చరించారు.



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో, కేజీ నుండి పూర్తిగా ఆంగ్ల మాధ్యమం పెడదామన్న తాజా మాజీ సీఎం జగన్ ప్రభుత్వ నిర్ణయాన్ని, హై కోర్టు నిర్ద్వం దంగా త్రోసి పుచ్చింది. ఇదైనా పాలకులకు గుణపాఠం కావాలి. ప్రైవేటు పాఠశాలలో తెలుగు మాధ్యమంలో, ప్రాథమిక విద్య దాదాపు కనుమరుగయింది. తెలుగు భాషకు.. తెలుగు తనానికి చోటు లేకుండా పోతున్నది. ఈ తరం విద్యార్థులకు తెలుగు ప్రాచీన వైభవం, సంస్కృతి సంప్రదాయాల పట్ల కనీస అవగాహన లేకుండా పోతున్నది. దేశ భాషలందు "తెలుగు లెస్స" అన్న నానుడి దేశ భాష లందు "తెలుగు లెస్" అనే దురవస్థకు రాబోతోంది. తెలుగు రాష్ట్రాలలో తెలుగును నిర్లక్ష్యం చేస్తుంటే.... దేశ ప్రధాని నరేంద్ర మోడీ, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూ, అహమ్మదాబాద్, సూరత్ లాంటి పట్టణాలలో, తెలుగు వారికోసం తెలుగు మాధ్యమ బడులు నడిపారు. ఇప్పటికీ అవి నడుస్తూనే ఉన్నాయి. అంతే కాదు, 2017లో కేంద్ర ప్రభుత్వ బళ్ళలో కూడా తెలుగు తప్పని సరి అని ప్రధాని అన్నారు కూడా. భారత తాజా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, "మాతృ భాష కళ్ళ వంటిది, పరాయి భాష కళ్ళద్దాల వంటిది, కళ్లు లేకుం డా, అద్దాలు పెట్టుకోవడం వల్ల ఉపయోగం శూన్యం". అన్న మాటలను మననం చేసుకోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

రామ కిష్టయ్య సంగన భట్ల.... 9440595494






## ఈపీఎఫ్‌వో 3.0...
## మరింత వేగంగా.. సులభంగా..!

చందాదారుల సేవలను మరింత సులభతరం, వేగవంతం చేసేందుకు ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ కీలక చర్యలు తీసుకుంటోంది. డిజిటల్ సేవలను మరింత విస్తరించేందుకు త్వరలోనే ఈపీఎఫ్‌వో 3.0ను లాంచ్ చేయనుంది. ఈ కొత్త వెర్షన్ రూపకల్పన, నిర్వహణ కోసం ప్రభుత్వం ఇటీవల ఇన్ఫోసిస్, విప్రో, టీసీఎస్ వంటి ఐటీ దిగ్గజాలను షార్ట్‌లిస్ట్ చేసింది. వాస్తవానికి ఈ ఏడాది జూన్‌లోనే ఈపీఎఫ్‌వో 3.0 సేవలు అందుబాటులోకి వస్తాయని అంతా భావించారు. అయితే.. సాంకేతిక, ఇతరత్రా కారణాలతో ఆలస్యమైనట్లు సమాచారం. ఈ సేవలను ప్రారంభిస్తే.. దాదాపు 8 కోట్ల మంది చందాదారులకు అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయి. వాటిని పరిశీలిస్తే.. బ్యాంకు ఖాతా నుంచి డబ్బును ఉపసంహరించుకున్నట్లే.. చందాదారులు ఏటీఎం ద్వారా నేరుగా తమ పీఎఫ్‌ను విత్‌డ్రా చేసుకోవచ్చు. దీని కోసం తమ యూనివర్సల్ అకౌంట్ నంబర్ ను యాక్టివేట్ చేసుకోవాల్సి ఉంటుంది. అదేవిధంగా బ్యాంకు ఖాతాకు ఆధార్‌ను లింక్ చేయాలి. అత్యవసర సమయాల్లో ఆర్థిక అవసరాలను తీర్చేందుకు ఈ సౌకర్యాన్ని తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. యూపీఐ ద్వారా ఉపసంహరణ ఈపీఎఫ్‌వో కొత్త వెర్షన్‌లో యూపీఐ ద్వారా కూడా పీఎఫ్‌ను ఉపసంహరించుకునే సదుపాయం కల్పించనున్నట్లు సమాచారం. ఎటువంటి సుదీర్ఘ ప్రక్రియ లేకుండా తమ డబ్బును సులభంగా, వేగంగా పొందేందుకు ఇది వీలు కల్పిస్తుంది. ఆన్‌లైన్ క్లెయిమ్, కరెక్షన్లు.. ఉద్యోగులు ఇకపై తమ పీఎఫ్ క్లెయిమ్‌లు, కరెక్షన్ల కోసం దరఖాస్తులు నింపడం, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. ఓటీపీ ద్వారా తమ వివరాలను సరిదిద్దుకోవచ్చు. క్లెయిమ్ స్టేటస్‌ను ఆన్‌లైన్‌లో ట్రాక్ చేయొచ్చు. మెరుగైన డిజిటల్ అనుభవం.. ఈపీఎఫ్‌వో 3.0 కింద చందాదారులకు మెరుగైన, యూజర్ ఫ్రెండ్లీ డిజిటల్ అనుభవాన్ని అందించనున్నారు. కొత్త ఫీచర్ల ద్వారా వారు తమ పీఎఫ్ ఖాతాల స్టేటస్, కాంట్రిబ్యూషన్, ఇతర వివరాలను సులభంగా ట్రాక్ చేయొచ్చు. ఈ డిజిటల్ మార్పులు.. ఈపీఎఫ్‌వో సేవలను మరింత చేరువ చేయనున్నాయి. చందాదారు మరణించిన సందర్భంలో క్లెయిమ్‌ల పరిష్కారాన్ని సులభతరం, వేగవంతం చేసినట్లు ఈపీఎఫ్‌వో ఇటీవల వెల్లడించింది. మైనర్లకు పింఛను, ఇతర చెల్లింపులకు గార్డియన్‌షిప్ (సంరక్షణ) సర్టిఫికెట్ అవసరం లేదని స్పష్టం చేసింది. కొన్ని కార్యాలయాలు ఆ సర్టిఫికెట్ అడుగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకుంది. తద్వారా సంబంధిత కుటుంబాలకు త్వరిత సాయం అందనుంది.

## జీపీటీ-5తో నా పనులు ఈజీ - సత్యనాదెళ్ల టాప్-5 ప్రాంప్ట్స్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల తన రోజువారీ పనులు సులువయ్యాయని అంటున్నారు ప్రముఖ టెక్ కంపెనీ మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల. తాజాగా మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్‌తో అనుసంధానమైన జీపీటీ–5 తన రోజువారీ జీవితంలో అంతగా భాగమైందని పేర్కొన్నారు. తన మీటింగ్స్, ఇ–మెయిల్స్, ప్రాజెక్ట్ అప్‌డేట్స్ వంటి పనులను జీపీటీ–5కిచ్చే ప్రాంప్ట్స్‌తో చక్కబెడుతున్నానని చెప్పుకొచ్చారు. అవుట్‌లుక్, టీమ్స్, వర్డ్, ఎక్సెల్ వంటి యాప్స్‌లో మెయిల్స్, మీటింగ్స్, చాట్స్ డేటాను విశ్లేషించి స్పష్టమైన సూచనలు ఇస్తోందని తెలిపారు. ఆయన ఉపయోగించే ఐదు ప్రత్యేక ప్రాంప్ట్‌లను ఉదాహరణలతో చూపించారు. అవేంటంటే..? 'మన మునపటి సంభాషణల ఆధారంగా తర్వాత మీటింగ్‌కు ఉపయోగపడే 5 టాప్ అంశాలను ఇవ్వు' అనే ప్రాంప్ట్‌ను సత్య నాదెళ్ల ఇచ్చారు. దీంతో సదరు వ్యక్తితో గత మెయిల్స్, చాట్స్, మీటింగ్స్ అన్నింటినీ స్కాన్ చేసి రాబోయే మీటింగ్‌లో ప్రధానంగా చర్చించాల్సిన 5 పాయింట్లను జీపీటీ–5 అందించింది. ఇ–మెయిల్స్, చాట్స్, మీటింగ్స్ ఆధారంగా ప్రాజెక్ట్ అప్‌డేట్‌ను రూపొందించాలని ప్రాంప్ట్ అడిగినప్పుడు.. కమ్యూనికేషన్ డేటా అంత సమీకరించి KPIs vs టార్గెట్లు, విజయాలు, అపజయాలు, రిస్కులు, పోటీదారుల కదలికలు వంటివి జీపీటీ–5 తెలియజేస్తోంది. అంతేకాక స్టేక్ హోల్డర్లు అడగబోయే కఠినమైన ప్రశ్నలను ముందే అంచనా వేసి సమాధానాలను కూడా సూచిస్తోంది. 'నవంబర్‌లో ప్రొడక్ట్ లాంచ్‌కు మన సన్నద్ధత ఎంత? ఇంజినీరింగ్ పురోగతి, పైలట్ ప్రోగ్రామ్ ఫలితాలు, ప్రాబబిలిటీ చెప్పు' అని అడిగినప్పుడు.. లాంచ్ ట్రాక్‌లో ఉందా?లేదా? అడిగిన అంశాలన్నింటినీ విశ్లేషించి




ఏయే అంశాల్లో వెనకబడి ఉన్నామో తెలియజేస్తోంది. గడువకు ముందే ఏయే అంశాలపై దృష్టి పెట్టాలో సూచిస్తోందని సత్య నాదెళ్ల పేర్కొన్నారు. 'నా గత నెల క్యాలెండర్, ఇ–మెయిల్స్‌ను సమీక్షించి ఎక్కువ సమయం వెచ్చించిన ప్రాజెక్టులను 5 –7 బకెట్లలో విభజించు' అని అడిగినప్పుడు.. వాటిన్నింటినీ సమీక్షించి ఏయే అంశంపై ఎంత సమయ వెచ్చించిందీ జీపీటీ–5 చెప్తోందని సత్య నాదెళ్ల పేర్కొన్నారు. దీంతో టైమ్ మేనేజ్‌మెంట్ సులభం అవుతోందని తెలిపారు. 'గత బృంద చర్చలు, మేనేజర్‌తో జరిగిన సమావేశం ఆధారంగా నన్ను తదుపరి మీటింగ్‌కు సిద్ధం చేయి' అని అడిగినప్పుడు.. ఎంపిక చేసిన ఇమెయిల్ ఆధారంగా చర్చలన్నింటినీ జీపీటీ–5 సమీక్షించి రాబోయే మీటింగ్‌కు సంబంధించిన పాయింట్లు, దానికి అవసరమైన సమాచారం అందిస్తోందని ఆయన తెలిపారు.

# ఈపీఎఫ్‌వో 3.0..
# మరింత వేగంగా.. సులభంగా..!

చందాదారుల సేవలను మరింత సులభతరం, వేగవంతం చేసేందుకు ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ కీలక చర్యలు తీసుకుంటోంది. డిజిటల్ సేవలను మరింత విస్తరించేందుకు త్వరలోనే ఈపీఎఫ్‌వో 3.0ను లాంచ్ చేయనుంది. ఈ కొత్త వెర్షన్ రూపకల్పన, నిర్వహణ కోసం ప్రభుత్వం ఇటీవల ఇన్ఫోసిస్, విప్రో, టీసీఎస్ వంటి ఐటీ దిగ్గజాలను షార్ట్‌లిస్ట్ చేసింది. వాస్తవానికి ఈ ఏడాది జూన్‌లోనే ఈపీఎఫ్‌వో 3.0 సేవలు అందుబాటులోకి వస్తాయని అంతా భావించారు. అయితే.. సాంకేతిక, ఇతరత్రా కారణాలతో ఆలస్యమైనట్లు సమాచారం. ఈ సేవలను ప్రారంభిస్తే.. దాదాపు 8 కోట్ల మంది చందాదారులకు అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయి. వాటిని పరిశీలిస్తే..

ఏటీఎం నుంచి పీఎఫ్ విత్‌డ్రా బ్యాంకు ఖాతా నుంచి డబ్బును ఉపసంహరించుకున్నట్లే.. చందాదారులు ఏటీఎం ద్వారా నేరుగా తమ పీఎఫ్‌ను విత్‌డ్రా చేసుకోవచ్చు. దీని కోసం తమ యూనివర్సల్ అకౌంట్ నంబర్ ను యాక్టివేట్ చేసుకోవాల్సి ఉంటుంది. అదేవిధంగా బ్యాంకు ఖాతాకు ఆధార్‌ను లింక్ చేయాలి. అత్యవసర సమయాల్లో ఆర్థిక అవసరాలను తీర్చేందుకు ఈ సౌకర్యాన్ని తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది.

యూపీఐ ద్వారా ఉపసంహరణ ఈపీఎఫ్‌వో కొత్త వెర్షన్‌లో యూపీఐ ద్వారా కూడా పీఎఫ్‌ను ఉపసంహరించుకునే సదుపాయం కల్పించనున్నట్లు సమాచారం. ఎటువంటి సుదీర్ఘ ప్రక్రియ లేకుండా తమ డబ్బును సులభంగా, వేగంగా పొందేందుకు ఇది వీలు కల్పిస్తుంది. ఉద్యోగులు ఇకపై తమ పీఎఫ్ క్లెయిమ్‌లు, కరెక్షన్ల కోసం దరఖాస్తులు నింపడం, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు.




ఓటీపీ ద్వారా తమ వివరాలను సరిదిద్దుకోవచ్చు. క్లెయిమ్ స్టేటస్‌ను ఆన్‌లైన్‌లో ట్రాక్ చేయొచ్చు.

మెరుగైన డిజిటల్ అనుభవం.. ఈపీఎఫ్‌వో 3.0 కింద చందాదారులకు మెరుగైన, యూజర్ ఫ్రెండ్లీ డిజిటల్ అనుభవాన్ని అందించనున్నారు. కొత్త ఫీచర్ల ద్వారా వారు తమ పీఎఫ్ ఖాతాల స్టేటస్, కాంట్రిబ్యూషన్, ఇతర వివరాలను సులభంగా ట్రాక్ చేయొచ్చు. ఈ డిజిటల్ మార్పులు.. ఈపీఎఫ్‌వో సేవలను మరింత చేరువ చేయనున్నాయి. చందాదారు మరణించిన సందర్భంలో క్లెయిమ్‌ల పరిష్కారాన్ని సులభతరం, వేగవంతం చేసినట్లు ఈపీఎఫ్‌వో ఇటీవల వెల్లడించింది. మైనర్లకు పింఛను, ఇతర చెల్లింపులకు గార్డియన్‌షిప్ (సంరక్షణ) సర్టిఫికెట్ అవసరం లేదని స్పష్టం చేసింది. కొన్ని కార్యాలయాలు ఆ సర్టిఫికెట్ అడుగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకుంది. తద్వారా సంబంధిత కుటుంబాలకు త్వరిత సాయం అందనుంది.

# 10 పోస్టులున్నా ఉద్యోగం ఒకరికే
## ఏఐ రోల్స్‌కు నిపుణుల కొరత

కృత్రిమ మేధ (AI)– 21వ శతాబ్దపు సాంకేతిక అద్భుతం భారతీయ ఐటీ కంపెనీలు, కృత్రిమ మేధ (ఏఐ) సంస్థలుగా రూపాంతరం చెందేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఈ క్రమంలో భారత ఏఐ మార్కెట్ వేగంగా వృద్ధి చెందుతోంది. త్వరలో 28.8 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. ఈ తరుణంలో నిపుణుల కొరత వేధిస్తోంది. ప్రతి 10 ఏఐ పోస్టులకు అర్హత కలిగిన ఒక ఇంజినీర్ మాత్రమే అందుబాటులో ఉన్నారని టీమ్‌లీజ్ డిజిటల్ నివేదిక వెల్లడించింది. ప్రాంప్ట్ ఇంజినీరింగ్, ఎల్ఎల్ఎం సేఫ్టీ అండ్ ట్యూనింగ్, ఏఐ ఆర్కెస్ట్రేషన్, ఏజెంట్ డిజైన్, సిమ్యులేషన్ గవర్నెన్స్, ఏఐ కంప్లియన్స్ అండ్ రిస్క్ ఆపరేషన్స్ వంటి నైపుణ్యాలకు ఇప్పుడు ఏఐ మార్కెట్‌లో డిమాండ్ ఉంది. గ్లోబల్ మార్కెటింగ్ సెంటర్ల (GCC)లో జనరేటివ్ ఏఐ ఇంజినీరింగ్, మెషిన్ లెర్నింగ్ ఆపరేషన్ ఉద్యోగాలకు డిమాండ్ ఓ రేంజ్‌లో ఉందని నివేదిక పేర్కొంది. అందులో సీనియర్ స్థాయి ఉద్యోగులు ఏడాదికి రూ.58–60 లక్షలు అందుకుంటున్నారని తెలిపింది. అదేవిధంగా జీసీసీలో సైబర్ సెక్యూరిటీ (రూ.28 లక్షల నుంచి 33.5 లక్షలు), డేటా ఇంజినీరింగ్ (రూ.23 లక్షల నుంచి 27లక్షలు) ఉద్యోగాల విషయంలో చూసుకుంటే స్థిరమైన వేతన వృద్ధిని సాధిస్తాయని అంచనావేసింది. 2026 నాటికి ఏఐ టాలెంట్ గ్యాప్ (అంతరం) 53 శాతానికి పెరగనుండగా.. క్లౌడ్ కంప్యూటింగ్ కూడా 55–60శాతం డిమాండ్–సప్లై సమస్యను ఎదుర్కోనున్నట్లు అంచనా. అవసరాలకు తగ్గట్టుగా సరికొత్త నైపుణ్యాలను మెరుగుదిద్దే చర్యలను చేపట్టాలని ఆ నివేదిక సూచించింది. ఏఐ దిశగా సంస్థలు వేగంగా అడుగులు వేస్తుండటంతో జాబ్ మార్కెట్‌లో గణనీయమైన మార్పులు వస్తాయని, ఐటీ సర్వీసెస్, కస్టమర్ ఎక్స్‌పీరియెన్స్, హెల్త్‌కేర్ రంగాల్లోని 40 శాతం ఉద్యోగాలపై ప్రభావం ఉండొచ్చని తెలిపింది. ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్‌లో డిమాండ్ కారణంగా 2025లో జీసీసీలు 22 నుంచి 25 శాతం సరికొత్త వైట్‌కాలర్ టెక్‌జాబ్‌లకు దోహదం చేస్తాయని నివేదిక పేర్కొంది. జీసీసీలు బహుళజాతి సంస్థల ఆధ్వర్యంలో పనిచేస్తాయి. మాతృసంస్థలకు వ్యూహాత్మక, సాంకేతిక, ఆపరేషనల్ సర్వీసెస్‌ను అందిస్తుంటాయి. 2027లో భారత్‌లో 2100పైగా జీసీసీలు ఉంటాయని, వాటిల్లో 30 లక్షల మంది నిపుణులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆ నివేదిక అంచనా వేస్తోంది.




## సుందర్ పిచాయ్
## 'బనానా' పోస్ట్.. అర్థం ఇదేనా?

గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్ట్ నెట్టింట ఆసక్తికర చర్చకు దారితీసింది. ఆయన తన ఎక్స్ ఖాతాలో మూడు అరటిపండ్ల ఎమోజీలను పోస్ట్ చేయడం తెగ వైరల్ అయ్యింది. దీంతో అనేక ఊహాగానాలు మొదలయ్యాయి. ఇది గూగుల్ నుంచి రానున్న కొత్త ఏఐ టూల్‌కు సంకేతమని నెటిజన్లు భావిస్తున్నారు. సుందర్ పిచాయ్ చేసిన పోస్టు.. గూగుల్ 'నానో బనానా' ఏఐ టూల్‌కు సంకేతమని ఎక్స్‌ఏఐ ప్లాట్‌ఫాం గ్రోక్ పేర్కొంది. ఇది ఫొటో ఎడిటింగ్, ఇమేజ్ జనరేషన్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. జెమిని ఇమేజ్ జనరేషన్‌లో ఇప్పుడు బనానా అప్‌డేట్ వచ్చిందని గూగుల్ డీప్‌మైండ్ ప్రకటించింది. ఇది ఫొటో రియలిస్టిక్ మాస్టర్‌పీస్‌ల నుంచి ఫాంటసీ వరల్డ్ వరకు విజువల్స్‌ను సృష్టించగలదని పేర్కొంది. ఇది గూగుల్‌లో అభివృద్ధి చెందుతున్న కొత్త జనరేటివ్ ఇమేజ్ టూల్ అని వదంతులు వస్తున్నాయి. text ద్వారా ఫొటోలో మార్పులు చేయడం దీని ప్రత్యేకత. ఒకటి రెండు సెకన్లలోనే ఎడిటింగ్ పూర్తి చేయగలదు. దీంతో ఫేషియల్ డీటెయిల్స్, లైటింగ్, స్టైల్ చెక్కుచెదరకుండా ఫొటోలో మార్పులు చేయొచ్చు. కొత్త ఫొటోను జనరేట్ చేయడం, మీ ఫొటోలో బ్యాక్‌గ్రౌండ్ మార్చడం, వస్తువులను జోడించడం వంటి మార్పులు సులభంగా చేయొచ్చు. ప్రస్తుతం ఇది పబ్లిక్‌కి అందుబాటులో లేదు. లో బాటిల్ మోడ్, నానోబనానా.ఏఐతో పాటు వంటి థర్డ్ పార్టీ ప్లాట్‌ఫాంల ద్వారా ప్రయోగాత్మక పరీక్షలు జరుగుతున్నాయి. ఇటీవల లో ఈ టూల్ ఇతర AI మోడళ్లతో పోటీపడింది. తొలి విడత వినియోగదారులు దీని ఫొటోరియలిస్టిక్ అవుట్‌పుట్, సీన్ రీకన్‌స్ట్రక్షన్, క్యారెక్టర్ రీస్టోరేషన్ సామర్థ్యాలను వినియోగదారులు ప్రశంసించారు.


# సృజనాత్మకకు పదునుపెట్టిన ఫొటోగ్రఫీ వర్క్ షాప్

**ఆర్కిటెక్చరల్ ఫోటోగ్రఫీపై శిక్షణ ఇచ్చిన అవదేని ఫోటోగ్రఫీ వ్యవస్థాపకుడు ఆకాష్ గుడాల**



జిన్నారం/ పటాన్ చెరు ఆగస్టు 28 (నినాదం):ఆర్కిటెక్చరల్ స్థలాలను ఫోటోగ్రాఫ్ చేయడంలో తమ సృజనను పెంపొందించుకోవడంతో పాటు డిజైన్ లో ఇమేజరీ శక్తివంతమైన కథ చెప్పే సాధనంగా ఎలా ఉపయోగపడుతుందో హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ విద్యార్థులు తెలుసుకున్నారు. అవదేని ఫోటోగ్రఫీ వ్యవస్థాపకుడు, విశాఖపట్నంలోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ పూర్వ విద్యార్థి, ఫోటోగ్రాఫర్ ఆకాష్ గుడాల నేతృత్వంలో ఇటీవల ఆర్కిటెక్చరల్ ఫోటోగ్రఫీ వర్క్ షాపును నిర్వహించారు. ఈ కార్యశాల విద్యార్థులకు లెన్స్ ద్వారా ఆర్కిటెక్చర్ ను సంగ్రహించే కళను అన్వేషించడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందించింది. ఇందులో పాల్గొన్న విద్యార్థులకు కూర్పు, ఫ్రేమింగ్, లైటింగ్, దృక్పథం యొక్క ముఖ్యమైన భావనలను ఆకాష్ పరిచయం చేశారు. నిర్మించిన స్థలాలను ఆకర్షణీయమైన దృశ్యమాన కథనాలుగా ఎలా అనువదించాలో వారికి మార్గనిర్దేశం చేశారు. డీఎస్ఎల్ఆర్ శిక్షణ, వ్యక్తిగతీకరించిన మార్గదర్శనంలో విద్యార్థులు ఆర్కిటెక్చరల్ స్థలాలను ఫోటోగ్రాఫ్ చేయడంలో ఆచరణాత్మక అనుభవాన్ని పొందడంతో పాటు ప్రొఫెషనల్ ఎడిటింగ్ టెక్నిక్ లను కూడా నేర్చుకున్నారు. తమ క్లయింట్ల ప్రెజెంటేషన్ల కోసం, విద్యా పోర్ట్ పోలియోల కోసం తమ పనిని స్పష్టంగా, ప్రభావవంతంగా ప్రదర్శించే నైపుణ్యాలను వారికి విశదీకరించి చెప్పారు. సృజనాత్మకతను సాంకేతిక ఖచ్చితత్వంలో మిళితం చేయడం ద్వారా, విద్యార్థుల దృశ్య అక్షరాస్యతను ఈ కార్యశాల మెరుగుపరచడమే కాకుండా, ఆర్కిటెక్చరల్ ఫోటోగ్రఫీని విలువైన డిజైన్ నైపుణ్యం, ఆశాజనకమైన కెరీర్ మార్గంగా దోహదపడింది.

# మొదటి రోజు హరిద్రవర్ణం రెండవ రోజు కుంకుమ వర్ణం



జిన్నారం/ పటాన్ చెరు ఆగస్టు 28 (నినాదం):వినాయక చవితి పునస్కరించుకొని పవిత్ర దేవాలయం రుద్రారం గణేష్ గడ్డ సిద్ధి వినాయకుడు వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా తొలి రోజు హరిత హరిద్రవర్ణంలో దర్శనమిచ్చిన గణేష్ గడ్డ సిద్ధి వినాయకుడు,రెండవ రోజు కుంకుమ వర్ణంలో దర్శనమిస్తున్నారు.వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు అధికంగా రావడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు దేవస్థానం ఈవో లావణ్య తెలిపారు.వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా తొలి రోజు హరిద్ర వర్ణంలో దర్శనమిచ్చిన గణేష్ గడ్డ సిద్ధి వినాయకుడు రెండవ రోజు కుంకుమ వర్ణంలో భక్తులకు దర్శనమిస్తున్నారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు వినాయకుడిని దర్శించుకుంటున్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు దేవస్థానం ఈవో లావణ్య తెలిపారు.

# జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం

**విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ద్విచక్రవాహనం, అక్కడికక్కడే మృతి చెందిన వాహన దారుడు**



కుత్బుల్లాపూర్, ఆగస్టు 28 (నినాదం): బుధవారం అర్ధరాత్రి విద్యుత్ స్తంభాన్ని ఢీకొని అక్కడికక్కడే ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచే సుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పార్వతీపురానికి చెందిన గోరిల్ల సాయి (22) దూలపల్లి లోని వెక్టార్ డైనమిక్స్ కంపెనీలో ఆపరేటర్ గా పనిచేస్తూ జీవం సాగిస్తున్నాడు. బుధవారం అర్ధరాత్రి దూలపల్లి నుండి జీడిమెట్ల పారిశ్రామికవాడ వెంకట్రాంరెడ్డి నగర్ తన నివాసానికి వెళ్తుండగా జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియా వద్ద సంఘటన జరిగిందని పేర్కొ న్నారు. ఉదయం అటుగా వెళ్తున్న పాదచారులు ద్విచక్ర వాహనదారుడు ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభానికి ఢీకొని మృతి చెందిన విషయాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో జీడిమెట్ల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

# స్మశాన వాటిక విస్తీర్ణానికి కొలను హనుమంతరెడ్డి హామీ



కుత్బుల్లాపూర్, ఆగస్టు 28 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాల ప్రజలకు అవసరమైన స్మశాన వాటికను మరో మూడున్నర ఎకరాలు స్థలాన్ని సేకరించి విస్తీర్ణానికి సహకరి స్తానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమం తరెడ్డి స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ నుండి 23వ డివిజన్ ప్రజలకు, శ్రీ సాయి నగర్, దేవేందర్ నగర్, ఆదిత్య కాలనీ, బాచుపల్లి డబల్ బెడ్ రూమ్స్, రామకృష్ణ ఎంక్లేవ్, వాసవి లేఔట్, ప్రశాంతి గోల్డెన్ హిల్స్ వాసులు సర్వే నెంబర్ 186 లో ఉన్న స్మశాన వాటిక జనాభాకు అనుకూలంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతాలలో మృతి చెందిన వారిని దహన సంస్కారాలు ఖననం చేయుటకు కావలసిన స్థలం లేకపోవడంతో పెరుగుతున్న జనాభా కనుగుణంగా మరో మూడున్నర ఎకరాల భూమిని కేటాయించాలని కొలను హనుమంత రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజల విన్నపాన్ని పరిశీలించిన కులను హనుమంత రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలో వారి సమస్యని పై అధికారులతో మాట్లాడి పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ (లడ్డు), సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి. మల్లికార్జున్, శేఖర్, సంతోష్, కార్తీక్, వాజీద్, పాపయ్య, రాజు, రోహిత్, దేవ పాల్గొన్నారు.

# కార్పొరేషన్ పరిధిలో కొలువుదీరిన గణనాథులు






జవహర్ నగర్, ఆగస్టు 28 (నినాదం): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గణనాథులు కొలువుదీరారు. కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్, మార్వాడి లైన్, సుక్కమ్మ కుంట, సంతోష్ నగర్, ముత్తుస్వామి కాలనీ, బజరంగ్ కాలనీ, మదర్ తెరిసా కాలనీ, తదితర ప్రాంతాల్లో గణనాథులు అంగరంగ వైభవంగా మండపాల్లో కొలువుదీరారు. అంబేద్కర్ నగర్ పరిధిలో దొండ తోట, న్యూ అంబేద్కర్ నగర్, రాయన్న కాలనీ, కెఎస్ఆర్ కాలనీ ఫేస్ వన్, కేఎస్ ఆర్ కాలనీ పేస్ టు, నాచారం ఫైర్ఫైటింగ్ కాలనీ, గబ్బిలాల పేట, ప్రగతి నగర్, న్యూ దేవేందర్ నగర్, బి జె ఆర్ నగర్, గాంధీనగర్ కాలనీ, మహాత్మ జ్యోతి పూలే కాలనీ, తదితర ప్రాంతాల్లో గణనాథులు పెద్ద ఎత్తున కొలువుదీరగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ భక్తి భావాన్ని



చాటుకున్నారు. కార్పొరేషన్ పరిధి లోని ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో గణనాథులను పూజిస్తూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. కార్పొరేషన్ పరిధిలో నవరాత్రుల శోభ సంతరించుకుంది.

# ఈ లేడీ మహా కిలాడి !



**జిహెచ్ఎంసిలో చందానగర్ సర్కిల్ 21 ఏర్పడిన నాటి నుంచి సుభాషిని అనే మహిళ కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తుంది. 2016 నుంచి ఆమె సర్కిల్ కార్యాలయంలోని సిటిజన్ సర్వీస్ సెంటర్ లో విధులు నిర్వహిస్తోంది. ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్, ట్యాక్స్ అస్సెస్మెంట్ లాంటి చెల్లింపులను స్వీకరించి ఆ మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాకు అందజేయడం ఆమె చేయాల్సిన పని. విధి నిర్వహణలో ప్రతి రోజు వేల రూపాయలు వసూళ్లు చేసే ఆమె ఆ మొత్తం తన సొంతం అవుతే బాగుండు అనుకుందో ఏమో..? 2024-25 ఆర్థిక సంవత్సరం మొదలు నేటి వరకు రూ.56 లక్షలు పన్నుల రూపంలో వసూలు చేసింది. నిర్మాణదారులకు రశీదులు ఇచ్చింది కాని వారి నుండి సేకరించిన మొత్తాన్ని మాత్రం ప్రభుత్వ ఖజానాలో జమచేయలేదు. ఐతే 2021 నుండి 2024 ఆర్థిక సంవత్సరం వరకు ఎంత మొత్తం వసూలయ్యిందో..? ప్రభుత్వ ఖజానాలో ఎంత జమచేసిందో తెలియాలి...**

**శేరిలింగంపల్లి ప్రతినిధి,ఆగస్టు28(నినాదం):**

**అవుట్ సోర్సింగ్ ఉద్యోగి**
**అన్ని సోర్సుల్లో చేతివాటం**
**రూ.56లక్షలు ప్రభుత్వ ఖజానాకే గండి**

## అధికారం అండతో అందినకాడికి దోచుకోవడం..

ఆస్తిపన్ను, ట్రేడ్ లైసెన్స్ ఇతర వసూళ్లు పై అధికారి సూపర్ విజన్ లో జరిగేవి. కిందిస్థాయి సిబ్బంది వసూలు చేసిన మొత్తాన్ని ఖజానాలో జమ చేయకపోతే పై అధికారికి అదే రోజు తెలిసిపోయేది. కాని కొత్తగా ఆపరేటర్లకు ఇచ్చిన ప్రత్యేక లాగిన్ లో మాత్రం పై అధికారి నియంత్రణే లేదు. ఆపరేటర్ చెప్పిందే వినాలి. కట్టిన దాన్నే నమ్మాలి. చందానగర్ సర్కిల్ ఆపరేటర్ సుభాషిణి ఈ అవకాశాన్నే క్యాచ్ చేసింది. ఆన్ లైన్ చెల్లింపులకు సంబంధించిన మొత్తాలను ప్రభుత్వ ఖజానాలో చెల్లించింది. కానీ సూపర్ స్ట్రక్చర్లకు సంబంధించిన నగదు మొత్తాలను మాత్రం గల్లంతు చేసింది. జిహెచ్ఎంసి లోని 30 సర్కిల్లలో సిటిజెన్ సర్వీస్ సెంటర్ లు ఉన్నాయి. అక్కడి కంప్యూటర్ ఆపరేటర్లకు 2021 లో ప్రత్యేకంగా లాగిన్, పాస్ వర్డ్ లు కేటాయించారు. ఆస్తిపన్ను, ట్రేడ్ లైసెన్స్, సెల్ఫ్ అసెస్మెంట్లకు సంబంధించిన ఆన్ లైన్ చెల్లింపులతో పాటు సూపర్ స్ట్రక్చర్ లకు సంబంధించిన నగదు చెల్లింపులను స్వీకరించే భాధ్యతను వీళ్లకే అప్పగించారు. గత సోమవారం నుండి అసలు ఆఫీస్ వైపుకే రాలేదు. అనుమానం వచ్చిన ఆడిటర్లు సర్కిల్ ఉన్నతాధికారుల సహకారంతో ఆమెను రప్పించి లాగిన్, పాస్ వర్డ్ తీసుకుని సిస్టమ్ ను పరిశీలించారు. ఈ క్రమంలో 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు 36 లక్షలు. 2025 ఏప్రిల్ 1 నుంచి ఇప్పటి వరకు దాదాపు 21 లక్షలు సూపర్ స్ట్రక్చర్ ల ద్వార నగదు వచ్చినట్టు గుర్తించారు. ఐతే ఆ మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాలో మాత్రం జమచేయకపోవడాన్ని గుర్తించారు. హెచ్ఎంసి / స్టేట్ ఆడిటర్లు అప్పుడప్పుడు సర్కిల్ కార్యాలయాలకు విచ్చేసి తనిఖీలు చేస్తుంటారు. ఈ క్రమంలోనే ఆగస్ట్ లో చందానగర్ సర్కిల్ కు వచ్చారు. ఐతే సిటిజెన్ సర్వీస్ సెంటర్ ఆపరేటర్ సుభాషిణి మాత్రం వారి నుంచి తప్పించుకుని తిరుగుతుంది. వారికి కావలసిన సమాచారం ఇవ్వకుండా ఏవో సాకులు చెప్పింది.

## తాను చేసిన తప్పును ఒప్పేసుకుని..

ఆడిటర్లు విషయం గుర్తించగానే ఆపరేటర్ సుభాషిణి వెంటనే తాను చేసిన తప్పును ఒప్పేసుకుంది. అంతటితో ఆగకుండా ఒక్కరోజులోనే తాను కాజేసిన రూ.56 లక్షలను తీసుకువచ్చి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హూడకాలనీ శేరిలింగంపల్లి శాఖలో ఆగస్ట్ 26 మంగళవారం ప్రభుత్వ ఖజానాలో జమ చేసింది. ప్రస్తుత ఆన్ లైన్ యుగంలో వేల రూపాయల నగదు చేతికి దొరకడమే కష్టంగా ఉన్న తరుణంలో ఒక మహిళ ఉద్యోగి రాత్రికి రాత్రి రూ.56 లక్షలు నగదు రూపంలో సేకరించడం అనేక అనుమానాలకు తావిస్తుంది. తాను పాల్పాడిన కుంభకోణం ఆమె స్వతహాగా చేసిందా..? లేక ఎవరైన వెనకుండి ఈమెతో చేయించారా అనేది తెలియాల్సి ఉంది.

## ఇంత వ్యవహారం నడుస్తుంటే బల్దియ, స్టేట్, సెంట్రల్ ఆడిటర్లు ఏం చేస్తున్నట్టు..?

మరి ఇంత వ్యవహారం నడుస్తుంటే బల్దియ, స్టేట్, సెంట్రల్ ఆడిటర్లు ఏం చేస్తున్నట్టు..? సూపర్ స్ట్రక్చర్స్ పేమెంట్స్ స్టేట్మెంట్ లో నమోదైన మొత్తాన్ని, ప్రభుత్వ ఖజానాలో జమచేసిన మొత్తాన్ని సరిచూసుకోవాల్సిన కనీస భాద్యతను విస్మరించడం సైతం అనుమానాలకు తావిస్తుంది. ప్రజలు చెల్లించే పన్నుల్లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు వాటా ఉంటుంది. ఈ క్రమంలోనే బల్దియాతో పాటు స్టేట్, సెంట్రల్ ఆడిటర్లు ఈ ఆదాయ వ్యవహారాలను పరిశీలిస్తుంటారు. ఐతే 2024-25 ఆర్థిక సంవత్సరం పూర్తయ్యి 5 నెలలు గడుస్తున్న తరుణంలో రూ.56 లక్షలు గల్లంతయినట్టు గుర్తించారు. ఈ మొత్తం కేవలం చందానగర్ సర్కిల్ లోని సూపర్ స్ట్రక్చర్ లకు సంబంధించిన నగదు మాత్రమే. 2024 కంటే ముందే ఇతర రెవెన్యూ చెల్లింపులు సైతం నగదు రూపంలోనే చెల్లించారు ప్రజలు. 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి గతేడాది వరకు సైతం పెద్ద మొత్తంలో నగదు తస్కరణకు గురైనట్టు అనుమానలు వ్యక్తమవుతున్నాయి. ఆడిటర్లు అప్పటి నుండి అన్ని చెల్లింపులను పరిశీలిస్తున్నారని సమాచారం. ఆపరేటర్ పన్ను చెల్లింపుదారులకు అధికారికంగా రశీదులు ఇచ్చింది. ఆ వివరాలను స్టేట్మెంట్ల రూపంలో తన సిస్టమ్ లోను పొందు పరిచింది. కాని నగదు మాత్రం ప్రభుత్వ ఖజానాలో వేయలేదు.

# ఘనంగా 18వ వికలాంగుల ఆవిర్భావ దినోత్సవం

అల్వాల్, ఆగస్టు 28 (నినాదం):వికలాంగుల హక్కుల పోరాట సమితి 18వ ఆవిర్భావ దినోత్సవాని పురస్కరించుకొని మల్కాజిగిరి చౌరస్తాలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్. వినయ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది గౌ శ్రీ మంద. క్రిష్ణ మాదిగ 27/8/2007 ఆగస్టులో వికలాంగుల హక్కుల పోరాట సమితి సిహెచ్ పిఎస్ స్థాపించి అనేక ఉద్యమాలు పోరాటాలు చేసివృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు చేనత కార్మికుల పెన్షన్స్ రూ.200ల నుండి 2000ల వరకు వికలాంగుల పెన్షన్స్ రూ. 200ల నుండి రూ. 4000 వరకు ఇస్తున్నారు అంటే ఆనాటి క్రిష్ణ మాదిగ ఉద్యమా ఫలితమే అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెన్షన్స్ పెంచి ఇస్తామని హామీ ఇచ్చి 20 నెలలు గడుస్తున్నా పెన్షన్స్ పెంచడం లేదన్నారు.అదేవిధంగా గత 6 7 ఎస్ఏఎం ల నుండి పెండింగ్లో ఉన్న పెన్షన్స్ వెంటనే మంజూరు చేయాలనీ డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సధస్సులు నిర్వహించడం జరుగుందుంది ప్రభుత్వం స్పందించి పెన్షన్స్ ఇవ్వకపోతే మరో చేపడతామన్నారు. సెప్టెంబర్ 9న పెరేడ్ గ్రౌండ్లో మహాగర్జననిర్వహింస్తున్నట్టుతెలిపారు.వికలాంగుల హక్కుల పోరాట సమితి విహెచ్ పిఎస్ ఎక్కడ సమస్య ఉంటే అక్కడ వి ఎచ్ పి ఎస్ ఉంటది. పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవచ్చని ఎం ఆర్ పి ఎస్ జాతీయ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జ్ తిప్పరపు. లక్ష్మణ్ మాదిగ అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ ఫోరమ్ నాయకులు మనోహర్ వి ఎచ్ పి ఎస్



నాయకులు షైక్. షబానా ఎన్. శాంత బాయి బండారి. లక్ష్మి వై. రాము ఎల్. సోను పి రజిత వెంకటేష్ ఆర్. జ్యోతి కౌసర్ బేగం అన్నపూర్ణమ్మా కీర్తి ముత్తమ్మ పోచమ్మ ప్రకాష్ సరస్వతి భారతమ్మ, లలిత ,తదితరులు పాల్గొన్నారు

# యూరియా కొరతపై మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆగ్రహం



వికారాబాద్, ఆగస్టు 28 (నినాదం) : వికారా బాద్ జిల్లాలో యూరియా కొరత ఏర్పడిందని బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. యూరియా కోసం రైతులు ఉదయం నాలుగు గంటల నుంచే భార్య పిల్లలతో కలిసి క్యూ లైన్లలో నిలబడి ఉన్నా, ఎరువు దొరకని దుస్థితి రైతులకు కల్పించారని ఆయన అన్నారు. గురువారం జిల్లా కేంద్రం వికారాబాద్ లోని పి ఏ సి ఎస్ వద్ద యూరియా కోసం వచ్చిన రైతులతో ఆయన మాట్లాడారు. అనంతరం ఆర్డివో వాసు చంద్రకు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆనంద్ ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్రంలో యూరియా కొరతకు కారణం కేంద్రప్రభుత్వమేనని సరిపిడిన యూరియా అందించక పంపకపోవడమే ప్రధాన కారణ మని అని చెబుతుంటే,రాష్ట్ర ముఖ్య మంత్రి మాత్రం కేవలం కృత్రిమ కొరతగా చూపిస్తు న్నారని కొరత లేదని కొట్టిపారెస్తున్నారని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులకు ఇలాంటి ఇబ్బందులు ఎన్నడూ రాలే దని చెప్పారు. ఇప్పుడు కృత్రిమ కొరత అన్న ప్పుడు దానిని ఎవరు సృష్టిస్తున్నారు. అనేది ప్రభుత్వం తెల్చాలని అని అన్నారు. బ్లాక్‌లో ఎరువులు అమ్ముతున్న వారిపై క్రిమినల్ కేసులు ఎందుకు పెట్టడం లేదని, అధికారులు ఫర్టిలైజర్ షాప్ యజమానులు కుమ్మక్కై మోసం చేస్తున్నారని రైతులే చెబుతున్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని మండ పడ్డారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ యూరియా కొరతపై స్పందించడం లేదని ఎద్దేవా చేశారు. రైతులకు సరిపడా యూరియా అందించాల్సిన బాధ్యత స్పీకర్‌పైనే ఉంది అన్నారు.ప్రతిసారీ కాంగ్రెస్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ పేరునే లాగుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయల రుణాన్ని పూర్తిగా మాఫీ చేస్తామని, ఉచిత ఎరువులు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ హామిని నిలబెట్టుకోలేదని అన్నారు. సబ్సిడీ పైన పరికరాలు కూడా ఇవ్వడం లేదని కాంగ్రెస్ మొదటి నుంచే రైతులను మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి



నాచారం, ఆగస్టు 28 (నినాదం) :ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ చౌరస్తా లో మల్లాపూర్, మీర్పేట్ - హెచ్ బి కాలనీ గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ మంత్రివర్యులు వి. శ్రీనివాస్ గౌడ్, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ విచ్చేసి విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్, గజ్జెల సత్యరాజ్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్, కు రెళ్ళ వేములయ్య గౌడ్, గౌడ యువజన సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడి కృపా కటాక్షాలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, ఆగస్టు 28 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 - గాజులరామారం డివిజన్ మిథిలా నగర్ లో "మిథి లా సేవా సంఘ్" గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ హాజరై గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విఘ్నాలను తొలగించే దైవం ఆ వినాయకుడి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో మిథిలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, మిథిలా సేవా సంఘ్ నాయకులు రవీంద్రనాథ్ ఠాగూర్, చెంగల్ రాయుడు, పోతినేని ప్రవీణ్, చంద్ర మోహన్, విజయ్, శ్రవణ్, వెలగపూడి శ్రీనివాస్, రమేష్, వెంకట్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమ లాకర్, శ్రీకర్ గుప్తా, సాంబశివ రెడ్డి, చిన్నా చౌదరి, స్వామి, వైఎస్, శివనాయక్, ప్రసాద్, అర్పితా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం చాలా అవసరం

**వికారాబాద్ ఎస్పీ కే.నారాయణ రెడ్డి**



వికారాబాద్, ఆగస్టు 28 (నినాదం) : గణేష్ ఉత్సవాల సందర్భం గా శాంతిభద్రతలను కాపాడటంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి తెలిపారు. వినాయకుడి పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు వికారాబాద్ పట్టణంలోని గౌలికర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ మతాల ప్రతినిధులు, గణేష్ మండపాల నిర్వాహకులు, శాంతి కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ సమాజంలో శాంతి, సామరస్యాన్ని నెలకొల్పడానికి పోలీసులతో పాటు ప్రజల సహకారం అత్యంత అవసరం. పండు గల సమయంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పరం గౌరవించు కుంటూ, శాంతి పరిరక్షణలో భాగస్వాములు కావాలి. శాంతియుత వాతావరణం, సురక్షితమైన సమాజం మనందరి సామూహిక బాధ్య త" అని తెలిపినారు. శాంతి కమిటీ సభ్యులు సమాజంలో శాంతిని కాపాడటంలో కీలక పాత్ర పోషి స్తారని, ఈ సమావేశాలు మతాల మధ్య పరస్పర విశ్వాసాన్ని పెంచుతాయని ఆయ న అన్నారు. భద్రతా చర్యలు, తీసుకో వాల్సిన జాగ్రత్తలు గణేష్ ఉత్సవాల సమ యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారని ఎస్పీ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మండపాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. మండపాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం నిఘా ఉంచాలి. ఎలక్ట్రికల్ వైరింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి, షార్ట్ సర్క్యూట్లు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలి. అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలి. పౌరుల భద్రత కోసం మండపాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిమజ్జనం సమయంలో రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా వాలంటీర్లను ఏర్పాటు చేసు కోవాలి. వదంతులపై అప్రమత్తత సోషల్ మీడియాలో వ్యాప్తి చెందు తున్న అవాస్తవ సమాచారం, వదంతులను ప్రజలు నమ్మవద్దు. అలాంటి సందేహాలు ఉంటే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసు అధికారులను సంప్రదించాలి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అల్లర్లను రెచ్చగొట్టే సందేశాలు, పోస్టులు పెట్టేవారిపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలకు ఏ సమస్య ఎదురైనా పోలీసులు 24 గంటలూ అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. సమస్యలను ధైర్యంగా చెప్పాలని వాటి పరిష్కారానికి మా పూర్తి సహకారం అందిస్తామన్నారు . పండుగను జరుపుకునేట ప్పుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, సౌండ్ సిస్టమ్స్ విషయంలో కోర్టు ఆదేశాలను గౌరవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి గారు, వివిధ పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలు, పీస్ కమిటీ సభ్యులు, వినాయక మండపాల నిర్వాహకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# పర్యావరణానికై మట్టి వినాయకుల పంపిణీ

### యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల కృపాసాగర్



**కరీంనగర్, ఆగస్టు 28(నినాదం):** పర్యా వరణాన్ని కాపాడే దిశగా ముందడుగు వేసే ఉద్దేశ్యంతో, ఈ వినాయక చవితి సందర్భంగా కమాన్ పూర్ గ్రామంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల కృపాసాగర్ మట్టి వినాయకుల ఉచిత పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ హితంగా ఉండే మట్టి వినాయక విగ్రహాలను ప్రజలు ప్రోత్స హించా లని. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్ర హాల వలన జలవనరులకు కలిగే హానిని నివారించేందుకు మట్టి వినాయకుల విస్తృత వినియోగించాలని కోరుకున్నారు.

# ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీ



**జమ్మికుంట, ఆగస్టు 28 (నినాదం):** జమ్మికుంట మండల పరిధిలోని ఎరువుల దుకాణాలలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ టీం ఆకస్మిక తనిఖీ లు నిర్వహించారు. అందులో భాగంగా ప్రాథ మిక సహకార సంఘం జమ్మికుంట వారు నిర్వహిస్తున్న ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల అమ్మకాల రికార్డులను పరిశీలించి, యూరియా అమ్మకాల గురించి క్షుణ్ణంగా పరిశీలన చేశారు. భాగ్యలక్ష్మి ఫెర్టిలైజర్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ లో కూడా ఎరువుల నిలువల గురించి తని ఖీ చేసి, పలు రికార్డులను పరిశీలించి, ఏ పోస్ మెషిన్ లోని నిల్వలకు , ఎరువుల నిల్వలు సరి పోతున్నాయా లేదా అనే విషయాలు పరిశీలించారు.రైతులకు ఆధార కార్డు పై మాత్రమే అమ్మ కాలు జరుపుతున్నారా లేదా అని పరిశీలించారు. యూరియా అమ్మకాల గురించి క్షుణ్ణంగా రికా ర్డుల పరిశీలన చేశారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వరుణ ప్రసాద్ , టీం శ్రీకాంత్ రెడ్డి , నారాయణ, అశోక్ , వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని పరామర్శించిన మాజీ మంత్రి గంగుల



**కరీంనగర్, ఆగస్టు 28(నినాదం):** మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవంపల్లి రాజేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఈ సందర్భంగా వాల్మీకి కాలనీలోని వారి ఇంటికి వెళ్లి రాజేశం చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి వారి కుటుంబానికి ధైర్యాన్ని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ సి నారదాసు , మాజీ మేయర్ రవీందర్ సింగ్ , మాజీ కార్పొరేటర్ దిండిగాల మహేష్ , బిఆర్ఎస్ నాయకులు కర్ర సూర్య శేఖర్, మిడిదొడ్డి నవీన్ కుమార్, నేతి రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

# మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జమ్మికుంట తహసీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి



**జమ్మికుంట, ఆగస్టు28 (నినాదం):** జమ్మికుంట మండలంలోని మానేరు పరివాహక ప్రాంత ప్రజలు రైతులు మత్స్యకారులు జాగ్రత్తగా ఉండాలని తహసిల్దార్ వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, కరీంనగర్ లోయర్ మానేరు డ్యాం కు ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు అలాగే మిడ్ మానేర్ రిజర్వాయర్ నుండి వస్తున్న భారీ వరదలకు లోయర్ మానేరు డాం గేట్లను అధికారులు నేడు ఎత్తనున్నారని తద్వారా మానేరు పరివాహక ప్రాంత ప్రజలు రైతులు మత్స్యకారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో పశువుల కాపర్లు మానేరు వైపు వెళ్ళద్దని రైతులు కూడా తమ మోటార్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని ఒకవైపు భారీ వర్షాలు మరొకవైపు మానేరు డ్యామ్ నుండి వచ్చే నీటితో ఇబ్బందులు పడాల్సి వస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే ప్రమాదాలు తప్పుతాయని తెలిపారు.

# మృతుడి కుటుంబానికి సగర సంఘం జిల్లా కమిటీ పరామర్శ



**జమ్మికుంట, ఆగస్టు 28 (నినాదం):** జమ్మికుంట పట్టణానికి చెందిన చిదురాల శంకరయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా విషయం తెలుసుకున్న కరీంనగర్ జిల్లా సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాసు సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టరాజు సగర, జిల్లా కోశాధికారి కాటిపెల్లి కుమారస్వామి సగర తదితర నాయకులు గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట సగర సంఘం నాయకులు కుర్మిండ్ల అశోక్కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# చిన్ననాటి మిత్రుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



**జమ్మికుంట అగస్టు 28 (నినాదం):** ఇటీవల కాలంలో వీణవంక మండల కేంద్రానికి చెందిన అకినపల్లి లక్ష్మణ్ అనారోగ్య కారణంతో మరణించారు. కాగా తనతో చదువుకున్న వీణవంక జడ్పీహెచ్ఎస్ 10.తరగతి 2008-09 సంవత్సరం చదివిన మిత్రులు వారి కుటుంబాన్ని పరామర్శించి లక్ష్మణ్ భార్యకు 5000/- ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. అలాగే వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పూరెళ్ళ సాగర్ తల్లి పూరెళ్ళ రమ ఇటీవల కాలంలో అనారోగ్య కారణంతో మృతి చెందగా ఆమె కుమారుడైన పూరెళ్ళ సాగర్ జడ్.పి.హెచ్.సి పాఠశాల 2008-09 సం.10 వ తరగతి బ్యాచ్ స్నేహితులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి ఆర్థిక సాయం 1 క్వింటాల్ సన్న బియ్యం కిరాణా సామాగ్రి కిఅందజేశారు.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి సుధాకర్,కుమార స్వామి, సాగర్,అభిషేక్,రాకేష్,కుమార స్వామి,అజయ్,తిరుపతి,శేఖర్,కృష్ణాజి, శివ,సాగర్,శ్రీనివాస్, రాజేందర్,అజయ్, రాకేష్, గోపి,సత్యపాల్, వెంకటేష్,రాజు,అజయ్, ఎండీ. యాసిన్, సురేష్,తదితర మిత్రులు పాల్గొన్నారు

# అల్ఫోర్స్ బాలుర కళాశాలలో గణపతి హోమం



**కరీంనగర్, ఆగస్టు 28(నినాదం) :** గణపతి హెూమాన్ని చేసిన వారికి సకల శుభాలు జరుగుతా యని ముఖ్యంగా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెల కొల్పుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి సతీమణితో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర కళాశాలలో విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం రోజున గణపతి హెూమాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, విఘ్నాలకు అధిపతి అయినటువంటి ఆ గణనా ధుని సేవలో తరించిన వారికి ఎటువంటి సందేహం లేకుండా విజయాలు సాధిస్తారని గణనాధుని కొలిచిన వారికి అన్ని విధాలుగా శ్రేయస్క రమని తెలుపుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకొని సమాజాభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు.నిత్యం సమాజ శ్రేయస్సే లక్ష్యంగా జపించాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాలను భాగంగా అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో తొమ్మిది రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలను వేద బ్రాహ్మణుల మధ్య అట్టహాసంగా నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా గణపతి హెూమాన్ని చాలా సాంప్రదాయంగా నిర్వహించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని చెప్పారు. వేడుకగా నిర్మించినటువంటి కార్యక్రమంలో పూర్ణాహుతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### లోతట్టు ప్రాంతాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్





**జమ్మికుంట, ఆగస్టు 28 (నినాదం):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు హౌసింగ్ బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీ, హరితనగర్, కృష్ణ కాలనీ ఆబాదీ జమ్మికుంట ప్రాంతాలలో మేనేజర్ జి రాజిరెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు మహేష్, సదానందం, ఈ ఈ శ్రీకాంత్ లు పలు వార్డులలో తిరిగి లోతట్టు ప్రాంతాలను పరిశీలించారని, గురువారం ఉదయం నుండి తహసీల్దార్ వెంకట రమణ, పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ లతో కలిసి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ముందు జాగ్రత్త చర్యలుగా నిన్న రాత్రి నుండి మున్సిపల్ శానిటేషన్ అధికారుల, సిబ్బంది పని చేశారని, రాబోయే మరో రెండు రోజుకు అధిక వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ముందుగానే శిథివస్థలో ఉన్న పలు ఇండ్లను నోటీసులు ఇచ్చి కూల్చి వేశామని, మిగిలిన మరికొన్ని శిథిలావస్థలో ఉన్న ఇండ్లలోని వారు చుట్టాల ఇంటికి, సురక్షితమైన ప్రాంతాలకు తరలివెళ్ళాలని ఆయన సూచించారు. ఈ వర్షాల వల్ల అంటువ్యాధులు అధికంగా ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఫోగింగ్, బ్లీచింగ్, లైన్ మిక్స్ చేశామని, గత 15-20 రోజుల క్రితం నీరు నిల్వ ఉన్న చోట గం ఫిష్, ఆయిల్ బాల్స్ వేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, ఇండ్లలో నీరు నిల్వ ఉన్న తొట్టిలో, కొబ్బరి బొండాలలో, టైర్లతో పాటు పలు వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దాని వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ వర్ష కాలంలో కాచి చల్లార్చిన నీటిని తాగాలని ఆయన సూచించారు. కమిషనర్ వెంట మున్సిపల్ అధికా రులు, మున్సిపల్ జవాన్లు, పరిశుద్య కార్మికులు పలువురు ఉన్నారు.

# అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**కరీంనగర్, ఆగస్టు 28(నినాదం):** విఘ్నే శ్వర నవరాత్రి ఉత్సవాలు గొప్ప అను భూతినిస్తాయని, భక్తి పారవశ్యాన్ని పెంపొం దిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ లోని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఏర్పాటు చేసినటువంటి గణపతి మండపాలలో మట్టి గణపతులను ప్రతిష్టించి మొదటి రోజు పూజలో పాల్గొన్నారు.వినాయకుని పూజ చేయడం వలన సకల శుభాలతో పాటు అడ్డంకులు తొలగిపోతాయని, విజయాలను అందజేస్తుందని తెలిపారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు మన దేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో సైతం చాలా ఉత్సాహంగా కుటుంబ సభ్యుల ఆనందోత్సవాల నడుమ జరుపుకోవడం. గొప్ప విషయమని తెలిపారు.తల్లిదండ్రుల ప్రేమకు ప్రతీక అయినటువంటి గణపతి యొక్క స్తోత్రాలను పఠించిన వారికి నిత్యం శుభ ఫలాలు కలుగుతాయని పలు పురాణాల ద్వారా ఇవి విషయాలు మనకు స్పష్టంగా తెలుస్తుందని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ పూజా కార్యక్రమాలు చేపట్టాలని ప్రపంచశాంతికి మార్గాన్ని సుగమం చేయాలని సూచించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం పర్యావరణహితంగా, పర్యావరణానికి మేలు కలిగించే విధంగా మట్టి గణపతులను ప్రతిష్టించిన జరిగినదని గుర్తు చేస్తూ, ప్రతి ఒక్కరూ పర్యావరణహితంగా మెదిలి వనరుల సంరక్షణకు ముందంజలో ఉండాలని కోరారు. మొదటి రోజు పూజలో భాగంగా నవగ్రహ పూజ, కలశ స్థాపన, గౌరీ పూజ, సకల దేవత ఆరాధన చేసి స్వామి వారి నవరాత్రుల శోభయమానంగా ఘనంగా ప్రారంభించారు. ఈ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు వివిధ రకాల పూజలతో స్వామివారిని కొలవడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొలువు తీరిన గణనాథులు



**వెల్గటూర్, ఆగస్ట్28(నినాదం):** సర్వ శుభాలను కలిగించేవాడు.. సకల విఘ్నాలను తొలగించేవాడు.. దేవ గణాలకు గురువు.. విజ్ఞానాధిపతి.. భక్తుల కొంగు బంగారం.. వరసిద్ధి వినాయ కుడు తొమ్మిది రోజుల పాటు భక్తులచే పూజలు అందుకో వడానికి మండలంలోని ఊరూ,వాడ వాడల్లో బుధవారం కొలువుదీరాడు.విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడు మండలంలో గ్రామ గ్రామాన కొలువుదీరాడు.బుధవారం వినాయక చవితిని పురస్కరించుకొని వాడవాడలా లంబోదరుడి ప్రతిమలను భక్తులు భక్తి శ్రద్ధలాతో ప్రతిష్టించారు.విగ్నేశ్వరుడు నవరాత్రులు పూజలు అందుకోవడానికి సిద్ధమయ్యాడు.జోరు వానలో సైతం ఊరు ,వాడ భక్తిశ్రద్ధలతో వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. పలు విభిన్న ఆకృతులలో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి.ఉత్సవ కమిటీలు,భక్త బృందాల కొలహాలం నడుమ గణపతులను ప్రతిష్టించారు.మండల కేంద్రంలో పలు యువజన సంఘాలు ఏర్పాటుచేసిన మండప ఆకృతులు, లంబోదరుడి ప్రతిమలు చూపరులను ఆకట్టుకున్నాయి.భారీ వర్షం ఒక వైపు ఇబ్బందులు కల్గజేస్తున్నా కూడా భక్తులు ఎక్కడా కూడా రాజీ పడకుండా.. మండపాల వద్ద వినాయకుని ప్రతిమలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# హుస్నాబాద్ పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మున్సిపల్ కమిషనర్ టీ.మల్లికార్జున గౌడ్



**హుస్నాబాద్, ఆగస్టు 27 (నినాదం) :** హుస్నాబాద్ పట్టణ ప్రజలకు ముఖ్య గమ నిక ఈరోజు రేపు వర్షాలు అధికంగా పడే అవకాశం ఉన్నందున, ఎవరైతే శిథిలావ స్థలో ఉన్నటు వంటి ఇండ్లలో నివసిస్తున్నారో వారందరూ స్థానిక పాత మున్సిపల్ ఆఫీ సులో ఏర్పాటు చేసినటు వంటి పునరావాస కేంద్రంలో ఉండవలసిందిగా కోరడమైనది. ఇందుకుగాను మీరు కొత్త మున్సిపల్ ఆఫీసు భవనం లో ఉన్నటువంటి కంట్రోల్ రూమ్ కి వచ్చి మీ వివరాలను ఇవ్వవలసిందిగా కోరుతున్నాం లేదా కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 7793911994 కు కాల్ చేయవలసిందిగా కోరుతున్నాం.

# స్టీల్ పాత్రలు పంపిణీ చేసిన మంత్రి పొన్నం సతీమణి మంజుల



**హుస్నాబాద్ ఆగస్టు 28 (నినాదం) :** హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా తీర్చి దిద్దేందుకు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారి తండ్రి సత్తయ్య గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ను ఆధ్వర్యంలో అక్కన్నపేట మండల మహిళ సంఘాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి పొన్నం మంజుల పంపిణీ చేశారు. ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతోనే పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ను ప్రారంభించామ న్నారు. ఈ ట్రస్టు ద్వారా ప్లాస్టిక్ వాడకం తగ్గించి స్టీల్ బ్యాంకును ప్రోత్సహించాలని మహిళా సంఘాలకు సూచించారు.



# అధికారులు అప్రమత్తంగా ఉండాలి



**వెల్గటూర్,ఆగస్ట్28 (నినాదం):** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాగులు, చెరువులు నిండి ప్రమాదకర స్థితిలో ఉన్నాయని,అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా.. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం రోజున జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ఆర్డీవో మధుసూదన్ లు కోటి లింగాల గోదావరి వరద ఉధృతిని పరిశీలించారు.అనంతరం స్తంభం పల్లి పెద్ద చెరువు ను పరిశీలించారు.భారీ వర్షాల నేపథ్యంలో చెరువు లోకి భారీగా వరద నీరు చేరడంతో చెరువు తూము పక్కన కుడివైపు గతంలో బుంగ పడిన స్థలంలో మరోసారి మట్టి కుంగి గుంతలాగా ఏర్పడింది.ఈ నేపథ్యంలో అడిషనల్ కలెక్టర్,ఆర్డీవో మధుసూదన్, తహశీల్దార్ శేఖర్,సీఐ రాం నర్సింహా రెడ్డిలు బుంగ పడిన స్థలాన్ని పరిశీలించి,గండి పడకుండా ఇసుక బస్తాలు వేయించి తాత్కాలికంగా నష్ట నివారణ చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని,కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా గోదావరి వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ఎంపీడీవో కృపాకర్,అధికారులు,ఆర్ ఐ రాజేశ్వరి,రెవెన్యూ సిబ్బంది,వెల్గటూర్ మాజీ సర్పంచ్ మెరుగు మురళీ,యాగండ్ల గంగయ్య, ఎస్సై ఉమాసాగర్,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో వార్డుల్లో కాంగ్రెస్ నేతల సందర్శన

### ప్రజల సంక్షేమమే మాకు ముఖ్యం
### జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్
### సమస్యలపై స్పందించిన మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు
### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు తోట స్వప్న





**జమ్మికుంట, ఆగస్టు 28 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నేతలు ప్రతి వార్డుల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ తమ సేవలను అందించారు. గురువారం కురిసిన భారీ వర్షంతో స్థానిక కాంగ్రెస్ నేతలు మున్సిపల్ అధికారులతో కలిసి వార్డుల్లో సందర్శించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే మాకు ముఖ్యం.. పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్**

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్థానిక మున్సిపల్ అధికారులతో కలిసి వార్డుల్లో సందర్శించి ప్రజల సమస్యలను పరిష్కరించామని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ తెలిపారు. రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నాయని నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ ఆదేశాల మేరకు పట్టణం లోని పలు వార్డుల్లో వార్డు నాయకులతో కలిసి ముంపు ప్రాంతాలను పరిశీలించి ప్రజలకు అండగా నిలబడి వారి సమస్యలను పరిష్కరించే విధంగా ప్రయత్నం చేశామని అందుకు సహకరించిన మున్సిపల్ కమిషనర్ కు ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

**సమస్యలపై స్పందించిన మున్సిపల్ కమిషనర్.. తోట స్వప్న**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పదవ వార్డులో వరద నీరు ఇళ్లలోకి రాకుండా చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ అధికారులు తీసుకున్న చొరవ అభినందనీయమని సమస్య ఉందని సమాచారం అందిస్తే తక్షణమే స్పందించిన మున్సిపల్ అధికారులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు తోట స్వప్న ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురువారం కురిసిన భారీ వర్షంతో పదో వార్డులో డ్రైనేజీ వ్యవస్థ చెట్లతో నిండిపోవడంతో కమీషనర్ దృష్టికి తీసుకెళ్లగా జెసిబి ని పంపించి కాల్వల ద్వారా నీరు వెళ్ళే విధంగా చర్యలు తీసుకున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాయిని రవి మున్సిపల్ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో కొలువైన బొజ్జ గణపయ్యలు

### గరుడ యూత్ ఆధ్వర్యంలో భారీ వినాయకుడి ఏర్పాటు
### ప్రశాంతమైన వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని
### ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి





**జమ్మికుంట, ఆగస్టు 28 (నినాదం) :** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 30 వార్డుల్లో సుమారు 90 వినాయక విగ్రహాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. జమ్మికుంట పట్టణ మండలంలో కలిసి మొత్తం సుమారు 200 వినాయకులను నిర్వాహకులు ఏర్పాటు చేయగా బుధవారం భారీ ఊరేగింపు తో రాగా గణపతి విగ్రహాలను ఆయా వార్డుల్లో గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నారు. జమ్మికుంట మున్సిపల్ లోని 19వ వార్డులో గరుడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 19 అడుగుల భారీ గణపతి విగ్రహాన్ని గరుడ యూత్ సభ్యులు ఏర్పాటు చేశారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గరుడ యూత్ సభ్యులు భక్తిశ్రద్ధలతో ఊరేగింపుతో తీసుకొని వచ్చి కొత్తపల్లి పై ఓవర్ సమీపాన ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేశిని కోటి మాట్లాడుతూ, తొమ్మిది రోజులపాటు నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ కూడా భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శ్రద్ధ వహించాలని సూచిం చారు. గణేష్ మండప నిర్వాహకులు విద్యుత్తు తీగల విషయంలో జాగ్రత్తలు వహించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎవరికి ఇబ్బంది కలగకుండా భక్తి పాటలు భజన పాటలు నిర్వహిస్తూ గణపతి పూజలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా పోలీసు వారికి వివిధ శాఖల అధికారులకు సహకరిస్తూ ముందుకు పోవాలని పదిమందికి ఆదర్శంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉండాలని తెలిపారు.

# గుండెపూడిలో కొలువుదీరిన గణనాథుడు



**డోర్నకల్/మరిపెడ ఆగష్టు 28(నినాదం న్యూస్):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో కొలువుదీరిన భారీ గణనాథుడు,గణనాథుని విగ్రహ దాత గుండగాని ఉప్పలయ్య లక్ష్మి,లింగాల మహేందర్ సోనీ దంపతులు విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు గణపయ్యకు అందజేశారు.కమిటీ సభ్యులు వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి అందరినీ ఆకట్టుకునే విధంగా అలంకరణలు చేసి గణనాథుని పూజలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.విద్యార్థులు కూడా ఉత్సాహంగా చవితి వేడుకలలో పాల్గొని గణనాథుడికి మొక్కులు సమర్పించుకుని బాగా చదువు రావాలని మొక్కుకున్నారు.కల గణాలకు అధిపతి తొలి పూజలు అందుకునే దేవుడు వినాయకుడు. అందుకే విఘ్నాలను తొలగించి, చల్లగా చూడాలని ప్రతి ఏడాది ఆయన విగ్రహాలను ప్రతిష్ఠించి,దేవ రాత్రులు పూజలు చేసి నిమజ్జనం చేస్తుంటారు భక్తులు.ఈ తొమ్మిది రోజులు మండపాల్లో కొలువైన గణపయ్యకు పూలు,పండ్లు, కాయలు,ఆకులతో ఘనంగా పూజలు చేస్తారు.గణేశుడికి సమర్పించే ప్రతి దానికీ ఒక అర్థం. చేసే ప్రతి పూజకు ఒక పరమార్థం ఉంది.అందుకే పూజా విధానం, ఆయన కథలు,వ్రత కల్పం లాంటివన్నీ ఇక్కడ ఇస్తున్నాం.వినాయకుడిని ప్రతిష్ఠించే వాళ్లు ఇవన్నీ పాటిస్తే, పూజా ఫలితం దక్కుతుందని నమ్మకం. అంతే కాదు వినాయక వ్రతాన్ని స్వయంగా పరమశివుడే కుమారస్వామికి వివరించాడట.వినాయక చవితిరోజు ఈ వ్రతం చేస్తే కష్టాలు తొలగిపోయి,సుఖాలు కలుగుతాయని నమ్మకం. ముక్కోటి దేవుళ్లలో వినాయకుడు ప్రత్యేకం. త్రిమూర్తుల దగ్గర్నుంచి అందరు దేవుళ్ళూ వినాయకుడ్ని పూజించినవాళ్లే ఏ పని మొదలు పెట్టినా.ఏ విఘ్నాలూ రాకుండా చూడవయ్యా గణేశ అని వినాయకుడికే తొలిపూజ చేస్తారు. గ్రామంలో కమిటీ సభ్యులతో మొదటిరోజు పూజలు అందుకున్నాడు గణపయ్య. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కమిటీ వారికి ప్రత్యేక సూచనలు సలహాలు ఇస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా కమిటీ సభ్యులు పండుగను నిర్వహించుకోవాలని అన్నారు .

## డేటా సేకరణ, దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలి



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 28 నినాదం** జాతీయ కుటుంబ ప్రయోజన పథకం డేటా సేకరణ, దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.గురువారం ఆమె ఈ విషయంపై ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లాలో 2017, ఏప్రిల్ నుండి ఇప్పటి వరకు 33600 మరణాలు సంభవించగా, ఆయా మండలాల నుండి జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి 3121 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుల సంఖ్య పెరగాల్సి ఉందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా జాతీయ కుటుంబ ప్రయోజనం పథకానికై సేకరిస్తున్న డేటాలో భాగంగా కొన్ని మండలాలు బాగా చేయడం జరిగిందని, మరికొన్ని మండలాలలో పురోగతి తక్కువగా ఉందని, అలాంటి మండలాలు తక్షణమే వేగవంతం చేయాలని ఆదేశించారు. దేవరకొండ, నల్గొండ, మిర్యాలగూడ డివిజన్లో ఆయా మండలాల నుండి తక్కువ ధరఖాస్తులు వచ్చాయని, చండూరు డివిజన్లో దరఖాస్తుల ప్రక్రియ, డేటా సేకరణ బాగుండడం పట్ల ఆమె ఆ విజన్ లోని మండలాల అధికారులను అభినందించారు. శనివారం నాటికి దరఖాస్తులను తహసిల్దార్ లు ఆర్డీవోలకు పంపించాలని ఆమె ఆదేశించారు. ఎంపీడీవోల ద్వారా వచ్చిన దరఖాస్తులు,వారు స్వీకరించిన దరఖాస్తులను తహసిల్దారులు ఏకకాలంలో పరిశీలన పూర్తి చేసి ఆర్డీవోకు సమర్పించాలన్నారు. గ్రామాలలో చనిపోయిన వారి వివరాల సేకరణకు సంబంధించి పంచాయతీ కార్యదర్శులతో తక్షణమే ఎంపీడీవోలు టెలికాన్ఫరెన్స్ లేదా సమావేశం నిర్వహించి డేటాను సేకరించాలన్నారు. ఆర్డీవోలు తహసిల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించి ప్రక్రియను వేగవంతం చేయాలని ,వివరాలనుతాను ర్యాండంగా తనిఖీ చేస్తానని తెలిపారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి మాట్లాడారు.

# వాగులు వంకలు పొంగి పొర్లుతున్నయ్

విస్తారంగా వర్షాలు
ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి
పొంగిన వాగులు
రవాణ అస్తవ్యస్తం
అటవీ గ్రామాలకు రాకపోకలు బంద్
అప్రమత్తమైన అధికార యంత్రాంగం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం):** రాత్రి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా కురిసిన వర్షాలతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మూలంగా కురుస్తున్న వర్షాలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా వాసులను అతలా కుతలం చేస్తున్నాయి. శుక్రవారం రాత్రి కురిసిన బారీ వర్షంతో ఇటు గోదావరి నది, అటు వాగులు వంకల్లోకి బారీగా వరదనీరు చేరుతుంది. ఇప్పటికే జిల్లాలోని అనేక ప్రాంతాల్లో వాగులు ఉప్పొంగి ప్రవహిస్తుండ టంతో రవాణా వ్యవస్థ అస్తవ్యస్తమైంది. దీనికి తోడు గోదావరనదీ సైతం ఉధృతంగా ప్రవహి స్తుండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.

**ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరినది...**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. బారీ వర్షాలతో ఎగువ నుంచి వరద నీరు చేరుతుండటంతో ఉధృతి పెరుగుతోంది. ఈక్రమంలో నదిలోని స్నానాలు ఆచరించేం దుకు భక్తులు ఎవరూ వెళ్లవద్దంటూ అధికా రులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. గోదావ రినది ఒడ్డునే స్నానాలు ఆచరించాలని పోలీసులు, దేవాదాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో గోదావరినదిలో బారీగా వరద నీరు చేరుతుంది. ఇప్పటికే మేడిగడ్డ, అన్నారం బరాజ్ గేట్లు పూర్తిగా ఎత్తివేసి ఉండటంతో ఎగువ నుంచి వస్తున్న వరదనీటిని దిగువకు వదిలేస్తున్నారు. అలాగే లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు.


**నిలిచిన బొగ్గు ఉత్పత్తి...**
బారీ వర్షాల కారణంగా జిల్లాలోని భూపాలపల్లి, తాడిచర్ల ఓసీపీల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఓసీపీల్లోకి వరద నీరు చేరి బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. దీంతో సింగరేణి సంస్థకు రోజుకు రూ.2కోట్లకు పైగానే నష్టం జరుగుతోందని అధికార వర్గాలు వెల్లడించాయి.

**ఉప్పొంగుతున్న వాగులు...**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అటవీ గ్రామాల్లో ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మహాముత్తారం మండలం పెగడపల్లి కేశవాపూర్ గ్రామాల మధ్య పెద్ద వాగు పొంగి ప్రవహించడంతో మేడారం వైపు రాకపోకలు నిలిచిపోయాయి. పెగడపల్లి నుంచి మహాముత్తారం మండల కేంద్రానికి రవాణా సౌకర్యం నిలిచిపోయింది. కోనంపేట అలుగు వాగు పొంగిపొర్లడంతో మహముత్తారం రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గ్రామాల్లో చిన్న చిన్న వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో సుమారు 20 గ్రామాలకు ప్రమాణస్వీకారం పూర్తిగా నిలిచిపోయింది. దీంతో వర్షానికి పల్లె ప్రజలు బయటికి వెళ్లకుండా ఇంట్లోనే ఉండిపోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
భారీ వర్షాలు, వరదల ఉధృతితో పాటు పలు ప్రాంతాల్లో పొంగుతున్న వాగులు వంకల దృష్ట్యా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. శనివారం మొరంచపల్లి వాగు ఉధృతిని ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు తక్షణమే స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. వాతావరణ శాఖ సూచన మేరకుజిల్లాకు ఆదివారం వరకు రెడ్ అలెర్ట్ జారీ చేసిన నేపథ్యంలో యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉండి రక్షణ చర్యలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు భారీ వర్షాలు దృష్ట్యా ప్రజల, పశువుల ప్రాణరక్షణలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముంపు ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర సేవలకు ప్రజలు కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేసే విధంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్ కు కాల్ చేయాలని సూచించారు. 90306 32608 ద్వారా వచ్చిన ఫిర్యాదులకు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

**చింతపల్లి, ఆగస్టు 28( నినాదం) :** సీజనల్ వ్యాధుల పట్ల గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన కల్పించడానికి వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ ఆదేశించారు.మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వైద్య సేవలను ఆయన పరిశీలించారు. ప్రతి గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించాలని, ఓ ఆర్ ఎస్.ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన చెప్పారు. కుక్క కాటు, పాము కాటు, మందులను ఆయన పరిశీలించారు. ఓ పి, ఐ పి. రిజిస్టర్ లను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి శ్రీదేవి , డాక్టర్ ఇక్బాల్, సిబ్బంది పాల్గొన్నారు.



## అవసరమైతే తప్ప బయటకు రాకూడదు -ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్



**మహబూబాబాద్ ఆగస్ట్ 28 (నినాదం ):** గురువారం వాతావరణ సూచనల మేర కు జిల్లాలో భారీ వర్షం వచ్చే అవకాశం ఉండటంతో, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లరాదని, చేపల వేటకు వెళ్లకుండా ఉండాలని, ఎస్పీ ఆదేశిం చారు. పట్టణాలు, గ్రామాల్లో వర్షసూచ నలపై పోలీసు అధికారులు, సిబ్బంది విస్తృత ప్రచారం (టామ్ టామ్), సోషల్ మీడియా, స్థానిక వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రజలకు సమాచారం అందిస్తూ అప్రమత్తం చేయాలని ఆదేశించారు.ఎప్పటికప్పుడు స్థానిక పోలీసులతో టచ్‌లో ఉండాలి. అత్యవసరమైతే డయల్ 100 కి ఫోన్ చేయాలి లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 87126 56928 ను సంప్రదిం చాలని సూచించారు.ఎలాంటి పశు సంపదనష్టం, ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రతి రెండు గంటలకు ఒకసారి స్థానిక పరిస్థితులపై ఎస్పీ కార్యాలయం కు పోలీస్ స్టేషన్ లు నివేదికలు సమర్పించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపిఎస్ ఆదేశించారు. అత్యవసరమైతే ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24ఐ7 అందుబాటులో ఉండే విధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## అండర్ బ్రిడ్జి రహదారిని పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు



**మహబూబాబాద్ ఆగస్టు 28(నినాదం):** మహబూబాబాద్ పట్టణం లోని అండర్ బ్రిడ్జి ప్రాంతంలో ప్రభుత్వ ఆస్పత్రి ద్వారా, అండర్ బ్రిడ్జ్ ప్రాంతంలో నివసించే ప్రజల కాలువల నుండి బయటకు వచ్చే వ్యర్థమైన నీరు, అండర్ బిడ్జ్ సైడ్ గోడల ద్వారా అండర్ బ్రిడ్జ్ రోడ్డు ప్రాంతంలోకి అధికంగా నీరు రావడం జరుగుతుంది, దానితో అండర్ బ్రిడ్జ్ రోడ్డు గుంతల మయంగా మారి అండర్ బ్రిడ్జ్ కేంద్రంగా ప్రయాణించే ప్రయాణికులకు ప్రతిరోజు దిన దిన గండంగా మారడం జరుగుతుంది, రోడ్డు మీద ఉన్న గుంతలు నీటితో నిండి ఉండటంతో అక్కడ ప్రయాణించే ప్రయాణికులకు అగు పడక ప్రయాణించడం తో, ఆ నీరు శరీరం పై పడుతూ, వాహనాలు సర్వీస్ పాయింట్‌లకు చేరుతూ వాహన యజమాను దారుల జేబుకు చిల్లులు పడడం జరుగుతుంది, కాలినడకన ప్రయాణించే ప్రయాణికులు ఆ వ్యర్థమైన నీటిలో నడవడానికి అయిష్టత చూపుతూ, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ యొక్క వ్యర్థమైన నీటిలో కాలి నడక ద్వారా నడిస్తే మా యొక్క బాధ అర్థం అవుతుందని ఆవేదన వ్యక్త పరుస్తున్నారు , ఇకనైనను ప్రయాణించే ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని అండర్ బ్రిడ్జి నిర్మాణం లో మార్పులు చేసి, డ్రైనేజీ వ్యవస్థనూ, గుంతల మయంగా మారిన రోడ్డును అధికారులు, ప్రజా ప్రతినిధులు, పట్టించుకోని సమస్య పరిష్కారం చేయవలసినదిగా ప్రజలందరూ కోరుకుంటున్నారు.

## సైబర్ వలలో చిక్కి మోసపోయిన ఆలయ ఉద్యోగి



**మహబూబాబాద్ ఆగస్ట్ 28 (నినాదం):** మహబూబాబాద్ జిల్లా కురవి వీరభద్రస్వామి దేవాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విదులు నిర్వహిస్తున్న ఆలయ ఉద్యోగి జగన్నాధం సైబర్ వలలో పడి 9లక్షల 60 వేల రూపాయలు మోసపోయారు.అతని 4 క్రెడిట్ కార్డు ల ద్వారా డబ్బులు కాజేశారని గమనించిన బాదితుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు.ఈ సందర్భంగా కురవి ఎస్ఐ సతీష్ మాట్లాడు తూ. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్, మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు, రూరల్ సిఐ సర్వయ్య ల సూచనల మేరకు పోలీసులు ఎప్పటికప్పుడు సైబర్ నేరాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, అయినప్పటికీ అక్కడ క్కడ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని అన్నా రు. ఎవరైనా సైబర్ నేరస్తుల బారిన పడినట్లయితే వెంటనే గోల్డెన్ హవర్ ని వినియోగించుకుని 1930 నెంబర్ కి దయల్ చేసినట్లయితే మీ సొమ్ము రికవరీ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కురవి ఎస్ఐ సతీష్ తెలిపారు.

# ప్రధాన రహదారిపై అలుగు పారుతున్నా పట్టించుకోరా?

ప్రధాన రహదారిపై అలుగు పారుతున్నా పట్టించుకోరా...?
లక్షలాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కల్వర్టు వృధా!
ఈ నిర్మాణంతో ఎవరికి ప్రయోజనం..?
కలెక్టర్ ప్రజా ప్రతినిధులకు కనపడటం లేదా...?
బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ : రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 28 (నినాదం):** వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టరేటుకు అతి సమీపంలోనే ఉన్న వనపర్తి- పెబ్బేరు ప్రధాన రహదారిపై అలుగు నీరు పారుతున్నా అధికారులు, ప్రజాప్రతి నిధులు పట్టించుకోవడంలేదని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం వనపర్తి పట్టణంలోని మర్రి కుంట సమీపంలో ప్రధాన రహదారిపై పారు తున్న అలుగు నీటిని అక్కడి డ్రైనేజీ వ్యవస్థను, ఇతర కాలువలను స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా కల్వర్టులు, బ్రిడ్జిలు.. కింద నుంచి కాలువలు, డ్రైనేజీలు, తూములు, వాగులు వెళ్తుంటే కడతారని, కానీ పక్కనే కుంట ఉన్నా.. దాని నుంచి ఇటు వచ్చే కాలువను ఏనాడో పూడ్చేసినా.. కాలువ లేకున్నా తూము లేకున్నా... వేసవిలో ఏ అత్యవసర పనులు లేనట్లుగా కల్వర్టు నిర్మించి లక్షలాది ప్రజాధనం వృధా చేశారని అధికారుల తీరుపై మండిపడ్డారు. కలెక్టర్, ఎస్పీ, జిల్లాస్థాయి అధికారులు నిత్యం ఇదే రహదారిపై రాకపోకలు సాగిస్తున్నారని, కనీసం కాల్వ లేదని వస్తున్న ఫిర్యాదులపై విచారణ చేసే ప్రయత్నం కూడా చేయలేదన్నారు.మర్రికుంట చెరువు అలుగు పారితే వచ్చే నీరు వనపర్తి-కర్నూలు ప్రధాన రహదారి బీటీ రోడ్డుపై నుంచే అమ్మ చెరువులోకి వెళ్తుందని, నిజానికి కల్వర్టు నిర్మాణం ఈ ప్రాంతంలో చేసి ఉంటే బాగుండేది కానీ కొందరు అవగాహన లేని అధికారులు ఏళ్ల క్రితమే మూసుకుపోయిన తూము కాల్వ పేరుతో రెండు ఇళ్ల మధ్యన ప్రధాన రహదారిపై కల్వర్టు నిర్మాణం చేపటా రని, దీంతో ఎవరికి ప్రయోజనం కలుగుతుం దనేది జిల్లా కలెక్టర్ విచారణ జరిపితే నిజానిజాలు బయటకు వస్తాయన్నారు. అభివృద్ధి పేరిట నిర్మించిన కల్వర్టు ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని, ప్రజా ధనాన్ని వృధా చేసిన ఉన్నతాధికారుల తీరుపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ విష యంపై వనపర్తి మున్సిపల్ కమిషనర్, ఆర్ అండ్ బి ఎక్జిక్యూటివ్ ఇంజనీరుతో ఫోన్లో సంప్రదించగా వారు దాటవేత ధోరణితో సమాధానమిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పం దించి...సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. బీసీ పొలిటికల్ జెఏసి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, మదనాపూర్ మండల కన్వీనర్ నరసింహ యాదవ్, నాగరాజు, నరేందర్ సాగర్, కృష్ణ ప్రసాద్, యశ్వంత్, ధనుష్ గౌడ్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1న మెడికల్ కాలేజీలో పూర్తి వైద్య సేవలు

**నర్సంపేట, ఆగష్టు 28(నినాదం):** నర్సంపేట పట్టణం లోని అశోక్ నగర్ వెళ్లే రహదారిలో దామెర చెరువు సమీపంలో నిర్మించిన మెడికల్ కాలేజీలో గురువారం పూర్తి వైద్య సేవలు సెప్టెంబర్ 1నుంచి ప్రారంభమైతాయని మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన మెడికల్ కాలేజీ గత నెల రోజుల నుండి ఒక పూట మాత్రమే ఒపీ సేవలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వచ్చే నెల 1 నుంచి అత్యవసర సేవలు, చికిత్సలు, జనరల్ చెకప్ లు, ప్రతి విభాగానికి ఒక డాక్టర్ ఇక్కడే ఉంటారాన్నారు. నర్సంపేట పట్టణం లోని పాత ఆసుపత్రి లో చిన్న పిల్లలు, గర్భిణీ స్రీ డాక్టర్లు సేవాలాందిస్తా రని ప్రిన్సిపాల్ మోహన్ తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా ఘనంగా గణనాథునికి గల్లి గల్లిలో వైభవంగా పూజలు



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 28 (నినాదం) :** నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గణేష్ నవరాత్రుల సందర్భంగా గల్లీగల్లీలో అంగరంగ వైభవంగా గణనాథులు కొలువుదీ రారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో జి ల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శర త్ చంద్ర పవార్ లు ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తలపెట్టిన కార్యాలు నిర్విఘ్నంగా కొనసాగేందుకు దేవుని కృప అవస రమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పే ర్కొన్నారు. వినాయక చవితి సంద ర్భంగా ఆమె జిల్లా ప్రజలకు శు భా కాంక్షలు తెలియజేశారు.బుధ వా రం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి నల్గొండ జిల్లా కేం ద్రంలోని రామాలయంలో ఏర్పాటు చేసిన మొదటి గణేష్ విగ్రహానికి ప్ర త్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మీడియా ప్ర తినిధులతో మాట్లాడుతూ జిల్లా ప్రజలు సుభిక్షంగా, కలిసిమెలిసి సంతోషంగా ఉండేలా వినాయకు డు అందరిని ఆశీర్వదించాలని ఆ కాంక్షించారు. ముఖ్యంగా ప్రజలు తలపెట్టిన కార్యాలు ఎలాంటి వి ఘ్నాలు లేకుండా కొనసాగేందుకు ప్రజలంతా సుఖఃసంతోషాలతో ఉం డేందుకు దేవుని కృప అవసరమని, వినాయకుడు తన కృపను, కరుణా కటాక్షాలను ప్రజలకు అందించి దీ వించాలని వేడుకొన్నారు.జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ జి ల్లా ప్రజాలలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, గణేష్ ఉత్సవ సమితి సె క్రటరీ యా దగిరి తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా పోలీస్ కార్యాలయంలో...**
జిల్లా ఎస్పీ శరత్ చంద్ర ప వార్ జిల్లా ప్రజలకు, అధికారులకు సిబ్బందికి వినాయక చవితి శుభా కాంక్షలు తెలియ జేశారు. వినాయ క చవితి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ ణనాథునికి జిల్లా ఎస్పీ పాల్గొని ప్ర త్యేక పూజలు ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ జిల్లా ప్రజలకు అధికారులకు,సిబ్బందికి వినాయక చవితి శు భాకాంక్షలు తెలుపుతూ,జిల్లాలో నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణం భక్తి శ్రద్ధలతో కులమ తాలకు అతీతంగా సోదరభావం ని ర్వహించుకోవాలనీ తెలిపారు. మం డపాల వద్ద నిర్వాహకులు, యువ త పోలీస్ వారి సూచనల పాటిస్తూ సహకరించాలనీ తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,నల్లగొండ డీఎస్పీ శివ రాం రెడ్డి, 2 టౌన్ సీఐ రాఘవరావు, ట్రాఫిక్ సీఐ మహా లక్ష్మ య్య, ఆర్. ఐలు సంతోష్, సూరప్ప నాయు డు, శ్రీను, నరసింహ, హరి బాబు, యస్.ఐ సైదా బాబు, ఆర్.యస్. ఐలు కళ్యాణ్ రాజ్,రాజీవ్,అఖిల్, సాయి రామ్,శ్రావణి,సిబ్బంది పాల్గొన్నా రు.

## హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ చతుర్దశి ఉత్సవాలు




**మిర్యాలగూడ ఆగస్టు 28( నిదానం)** హిందూ ఉత్సవ సమితి మిర్యాలగూడ ఆధ్వర్యంలో బుధవారం వినాయక మండపాలను సందర్శించడం జరిగింది దానిలో భాగంగా రెడ్డికాలనీ గణేష్ మండపము వద్ద పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి అధ్యక్ష, కార్యదర్శులు యాడవెల్లి శ్రీనివాస్ రెడ్డి,రేపాల పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని వినాయక మండపాల కమిటీ సభ్యులకు తగు జాగ్రత్తలు, నిమజ్జనానికి వేములపల్లి కాలువలో వేయాలని అక్కడ అన్ని లైటింగ్, పోలీస్, సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే వర్షాలు ఉన్నందున కరెంటు విషయంలో జాగ్రత్త వహించాలని, మండపాల వద్ద దేవుని, భక్తి పాటలు పెట్టాలని సూచన చేశారు ఈ కార్యక్రంలో కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి,చిలుకూరి శ్యామ్,గంజి వెంకటేశ్వర్లు,ధర్మాపాల్ రెడ్డి,కందగట్ల అశోక్, శ్రీధర్, పోరెడ్డి శ్రీను, కొంగరి రమణ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు

## దరఖాస్తుల ఆహ్వానం

**సూర్యాపేట ప్రతినిధి ఆగస్టు 28( నినాదం):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ లెర్నర్ సెంటర్ లో డిగ్రీ మొదటి సంవత్సరం బిఏ, బీకాం, బీఎస్సీ, మూడు సంవత్సరాల కోర్సులలో ప్రవేశాలకు ఆగస్టు 31 చివరి తేదీ అని కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డా. వి. వెంకటేశులు ,కోఆర్డినేటర్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి తెలిపారు. రెండు సంవత్సరాల డిప్లమా కోర్సు పాసైన విద్యార్థులు braou on line.in దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఇతర వివరాల కొరకు 9440194909,8106089325 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## ఉత్సవ కమిటీలు జాగ్రత్తలు వహించాలి : ఎస్పీ నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి ఆగస్టు 28 (నినాదం) :** ఉత్సవ కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు జిల్లా వ్యాప్తంగా గణేష్ విగ్రహాల ఏర్పాటుకు పోలీస్ ఆన్లైన్లో 2850 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిశీలించి అనుమతి ఇచ్చామని అన్నారు . డిజిటల్ డియో టాకింగ్ చేసి పోలీసులు పర్యవేక్షణ చేస్తున్నామని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపద్యంలో విద్యుత్ తీగలతో అప్రమత్తంగా ఉండాలని నిర్ణీత సమయం వరకే మైక్ సెట్ లను ఉపయోగించాలని సూచించారు.

# జిల్లా కేంద్రంలో దారుణ హత్య



**నల్లగొండ ప్రతినిధి 28( నినాదం ):** నల్లగొండ జిల్లా కేంద్రంలో దారుణహత్య చో టు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే గురువారం తెల్ల వారుజామున హత్య జరిగిన విషయం దావాణంలా వ్యాపించడంతో కలకలం రేకెత్తించింది. మృతుడు నల్లగొండ జిల్లా వడ్లపల్లి గ్రామం నాంపల్లి మండలంకు చెందిన యువకుడు రమేష్ (35) అని పోలీసు లు గుర్తించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని దేవర కొండరోడ్డు ప్రతీక్ రెడ్డి జూనియర్ క ళాశాల, అన్నపూర్ణ క్యాంటీన్ వద్ద ఘటన జరిగింది. సంఘటన స్థలానికి చేరుకున్న నల్లగొండ వన్ టౌన్ సీఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి హ త్యకు గల కారణాలు ఆరా తీస్తు న్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరు పుతున్నారు.ఇదిలా ఉండగా స్థానికుల వివరాల ప్రకారం కొన్నేళుగా బండకింది రమే ష్ బిటిఎస్ కాలనీ లో ఒక ఇంటిలో అద్దెకు ఉన్నట్లు సమాచారం. మూడు నెలల నుంచి భార్యాభర్తల మధ్య అంత ర్గత విభేదాలు నడుస్తున్నట్లు తెలుస్తోంది. మూడు నెలల క్రితమే రమేష్‌తో విభేదాలు ఏర్పడి భార్య పుట్టింటికి వెళ్ళినట్లు ప్రాథమికంగా కుటుంబ కలహాల కారణం తో రమే ష్ ను హత్య జరిగిందా లే దంటే ఇతరేతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో నల్లగొండ వన్ టౌన్ పోలీసులు తెలిపారు. మ రిన్ని పూర్తి వివరాలు తెలియాల్సిం ది.

# ఆర్ఎస్ ప్లాజాలో గణనాథునికి పూజలు

## భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేత



**డోర్నకల్/మరిపెడ ఆగష్టు 28(నినాదం న్యూస్):** ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాధుని కార్గిల్ సెంటర్ నుండి డప్పు చప్పు లతో గణేష్ ఉత్సవ కమిటీ వారు భక్తిశ్రద్ధలతో గణనాధుని మండపానికి చేరుకున్నారు. మహబూ బాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో కనీవిని ఎరగని రీతిలో ప్రతి సంవత్సరం ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు.విగ్రహ దాత మరియు 25 కేజీల లడ్డు ప్రసాదం డాక్టర్ బండి వేణు కుమారుడు బండి అరుణ్,గుండెపునేని రాజశేఖర్ రావు కుమారుడు గుండెపునేని ఆకాష్ గణేష్ ఉత్సవ కమిటీ కి అందజేశారు.కుల మతాలకు అతీతంగా ఎస్ ఎస్ డయాగ్నస్టిక్ సెంటర్ షేక్ సల్మాన్ కమిటీ వారికి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్ఎస్ ప్లాజా రేసు సత్తిరెడ్డి సునీత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.దండు మల్లారెడ్డి ఝాన్సీ దంపతులు పూజలో పాల్గొని విఘ్నేశ్వరుని పూజలు చేశారు.ఆర్ఎస్ ప్లాజాలో కొలువుదీరిన గణనాథుడు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గణనాథుని పూజలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ఆశీస్సులు పొందారు..పూజా కార్యక్రమం అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ వారు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాధునికి కొలువుదీరిన నాటి నుండి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు..ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వీసారపు శ్రీపాల్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, దోగుంట్ల వెం కన్న, పాముల సురేష్, నాగరాజు, రాంబాబు, వెల మారెడ్డి కరుణాకర్ రెడ్డి,సాగర్, శ్రీనివాస్, దోమ శ్రీను,యాదగిరి, సోమిరెడ్డి, నిరంజన్ రెడ్డి, కృష్ణ మూర్తి, సురేష్,కార్తీక్,మహేష్,శ్రీ సాయి మార్కెటింగ్ ఏజెన్సీ వర్కర్స్,భక్తులు, యువకులు,మహిళా భక్తులు, కాలనీవాసులు ఇంకా తదితరులు పాల్గొన్నారు...

## మిర్యాలగూడ అదనపు సివిల్ జడ్జిగా ఎం.లావణ్య బాధ్యతలు



**మిర్యాలగూడ ఆగస్టు 28 (నినాదం):** మిర్యాలగూడ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా శ్రీమతి ఎం. లావణ్య రాణి గురువారం భాద్యతలు స్వీకరించిన సందర్భంగా మిర్యాలగూడ బార్ అసోసియేషన్ తరుపున బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్యానారాయణ , కార్యదర్శి అలుగుబెల్లి భూపతి రెడ్డి పుష్ప గుచ్చాలతో ఘన స్వాగతం పలికారు కార్యక్రమం లో ఉపాధ్యక్షులు సుంకి శ్రీనివాస్ ట్రెజరర్ గొడ్డేటి సాయి కుమార్ , కొంకా వెంకన్న, గంగభవాని, కర్ణం లింగయ్య, బాలు నాయక్, సూపరిండెంట్ మెండు విద్యా సాగర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ పనుల్లో వేగం పెంచాలి


### -లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### -గోదావరి నదిని పరిశీలించిన
### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని ఆగస్టు 28 (నినాదం)**
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం మంథని మండలంలో అడవి సోమన పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల స్థితిగతులను ఆయన పరిశీలించారు. ఎరువుల చెక్ పోస్ట్, మంథని మున్సిపాలిటీకి సంబంధించి డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం ఏక్లాస్ పూర్ గ్రామంలో ఎంపిక చేసిన స్థలాన్ని, మంథని పట్టణ హెడ్ క్వార్టర్ లో ఉన్న పుష్కర ఘాట్ ను ఆయన సందర్శించారు. అనంతరం మంథని పురపాలక కార్యాలయంలో అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవి సోమన పల్లి గ్రామంలో 223 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాగా 193 బేస్మెంట్, 90 గోడల స్థాయి, 60 స్లాబ్ దశలో ఉన్నాయని తెలిపారు. చివరి దశలో ఉన్న 50 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. యూరియా చెక్ పోస్ట్ వద్ద 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని, సిబ్బంది షిఫ్ట్ పద్ధతిలో నియమించాలని, అక్రమ యూరియా రవాణా ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని అన్నారు. ఏక్లాస్ పూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ లో సెగ్రిగేషన్ షెడ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. మంథని గోదావరి నదిలో భారీ వరదలు వస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వివిధ ప్రాజెక్టుల నుంచి విడుదల చేస్తున్న అవుట్ ఫ్లో వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైతే లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అనంతరం పట్టణంలో చేపట్టిన మున్సిపల్ భవనం నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. పట్టణంలో ఆస్తి పన్ను వసూలు ఇంప్రూవ్ చేసుకోవాలని, వాణిజ్య వ్యాపార సంస్థల నుంచి ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ ఫీజులు 100 శాతం వసూలు చేయాలని అన్నారు. పట్టణంలో అనుమతులు లేకుండా ఎటువంటి నిర్మాణాలు జరిగిన వెంటనే కూల్చి వేయాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ వెంకన్న, రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, తహసిల్దార్ కుమార స్వామి, ఎంపిడిఓ శశి కళ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉపకారవేతనాలకోసం వినాయకుడికి వినతి

### -ముఖ్యమంత్రికి జ్ఞానం ప్రసాదించాలని ఏబివిపి వేడుకోలు



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు28(నినాదం) :**
పెండింగులో ఉన్న ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్సుమెంటు వెంటనే చెల్లించాలని కోరుతూ ఏ.బి.వి.పి నాయకులు వినూత్న నిరసన చేపట్టారు. పెద్దపల్లి పట్టణములోని అమరు నగర్ లో గణనాథుని మండపం వద్ద గురువారం వినతిపత్రం సమర్పించి ముఖ్యమంత్రికి జ్ఞానాన్ని ప్రసాదించాలని వేడుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఏబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ,రాష్ట్రంలో పేద మధ్యతరగతి విద్యార్థులకు చెల్లించవలసిన రూ. 8వేల అయిదువందల కోట్ల స్కాలరుషిప్పులు,ఫీజు రీయింబర్సుమెంటు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని మండిపడ్డారు. ఉన్నతవిద్య అభ్యసించడానికి సర్టిఫికెట్లను పొందేక్రమంలో విద్యార్థులను విద్యాసంస్థలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సర్టిఫికెట్లు చేతికందకపోవడం వల్ల వివిధ ఉన్నతచదువుల కౌన్సిలింగుకి అనుమతి లభించడంలేదని, విద్యార్థుల ప్రాణాలకు హాని జరిగితే కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని రాజశేఖర్ హెచ్చరించారు. ప్రభుత్వానికి సద్బుద్ధిని కల్పించినట్లయితే విద్యార్థుల బాధలను కాంగ్రెస్ నాయకులు అర్థం చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో నగర కార్యదర్శి అజయ్, నాయకులు అరవింద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మంథని వద్ద పెరుగుతున్న గోదావరి వరద ఉధృతి

**లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు**

**మాతా శిశు ఆసుపత్రిని ఖాళీ చేస్తున్న సిబ్బంది**

**ఇప్పటికే మునిగిన పంట పొలాలు**







**మంథని ఆగస్టు 28 (నినాదం)**
మంథని పట్టణ సమీపంలోని గోదావరి నది ప్రవాహం అంతకంతకూ పెరుగుతుంది. గురువారం ఉదయం గోదావరి నది ప్రాంతంలోని పుష్కరఘాట్ల వద్ద ఉన్న ప్రవాహం సాయంత్రం వరకు దాటుకొని రహదారిపైకి వచ్చింది .శ్రీరాంసాగర్ ప్రాజెక్టుతో పాటు ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు వేయడంతో వరద పెద్ద ఎత్తున వస్తుంది. దీంతో మంథని మండలం లోని పోతారం, విరోచవరం, సిరిపురం,ఉప్పట్ల, ఖానాపూర్, ఆరెందా, వెంకటాపూర్ గ్రామాలకు చెందిన రైతుల భూములు పెద్ద ఎత్తున ముంపు గురయ్యాయి. సుందిల్ల బ్యారేజ్ మొత్తం గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నారు. దీంతో మంథని గోదావరి సమీపంలోని పంట పొలాలన్నీ నీట మునిగాయి. అటు మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం లోని పలు గ్రామాల్లోని పంటపొలాల సైతం ముంపుకు గురయ్యాయి. గతంలో పట్టణాన్ని గోదావరి ప్రవాహం ముంచినట్లుగా ఈసారి కూడా అదే పరిస్థితి వస్తుందని భయంతో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న దుకాణదారులు ముందస్తుగా తమ వస్తువులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. గతంలో పూర్తిగా మునిగిన ఎక్లాస్పూర్ గ్రామ సమీపంలోని ప్రభుత్వ మాత శిశు ఆసుపత్రిలో సైతం సామాగ్రిని ముందస్తుగానే సిబ్బంది తరలించేందుకు ఏర్పాటు చేశారు. రాత్రి వరకు ఈ వరద మరింత పెరుగుతుందని భయంతో ప్రజలు మనకి పోతున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గోదావరి నది సమీపంలో పోలీసులు పహరా కాస్తున్నారు. సింగరేణి రెస్క్యూటీమ్ పదిమ ంది సభ్యులు అక్కడే మకాం వేశారు. మంథని గోదావరి వరద ఉధృతిని గురువారం జిల్లా కలెక్టర్ పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ముంపు గ్రామాల ప్రజలను ముందస్తుగానే ఇతర ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. గురువారం రాత్రి భారీ వర్షం కురిస్తే మంథని పట్టణం మునిగిపోతుందని భయంతో ఏం జరుగుతుందని ఆందోళన ప్రజలను నిద్ర పోవడం లేదు.

## ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

### -జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 28 (నినాదం):**
ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని పిఆర్టియుటిఎస్ జిల్లా అధ్య క్షులు శ్రీనివాసరావు అన్నా రు. గురువారం ఆసిఫా బాద్ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద పిఆర్టియుటిఎస్ జిల్లా శాఖ పక్షాన సిపిఎస్ రద్దును కోరుతూ మహాధర్నా పోస్టర్ రిలీజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు ఏటుకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేని ఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ రద్దును అమలు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 1న హైదరా బాదులోని ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా కార్యక్ర మాన్ని నిర్వహించబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొని మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రభు త్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో సిపిఎస్ రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో అదే హామీని నిలబెట్టుకోవాలని పి ఆర్ టి యు టి ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి, సునార్కర్ అనిల్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఉప్పుల నరసింహ చారి, ఆసిఫాబాద్ మండల విద్యాధికారి రాథోడ్ సుభాష్, జిల్లా సహాధ్యక్షులు పత్తిపాక శ్రావణ్ కుమార్, రాష్ట్ర సహాధ్యక్షులు ఇందారపు ప్రకాష్, మంజంపల్లి రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డోకే దామోదర్, డోంగ్రి గజా నంద్, దుర్గే అనిల్, ఆసిఫాబాద్, వాంకిడి మండల అధ్యక్షులు గోర్సింగ్, ఉప్రే వినేష్ పాల్గొన్నారు.

## సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించాలి

### టీబీజీకేఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 28 (నినాదం):** సింగరేణి సంస్థ మనుగడ టీబీజీకేఎస్ తో నే సాధ్యమని యూనియన్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలపై గురు వారం శ్రీరాంపూర్ ఏరియాలోని గనుల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం లాభాలు ప్రకటించి వెంటనే కార్మికులకు 35 శాతం లాభాల వాట ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన రూ. 43 కోట్ల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కా రంపై పోరాటానికి సెప్టెంబర్ 2న కొత్తగూడెంలో ప్రధాన కార్యాలయం వద్ద మహా ధర్నా చేసి సీఎండీకి వినతి పత్రం అందిస్తామని తెలిపారు. జూలై నెల మెడికల్ లో ఫిట్ ఫర్ సేమ్ జాబ్ అని 50 మంది ఉద్యోగులను తిరిగి మెడికల్ బోర్డుకు పిలిచి వారందరినీ అన్ఫిట్(ఇన్వాలిడేషన్) చే యాలని డిమాండ్ చేశారు. వేలం పాటతో సంబంధం లేకుండా సింగరేణికి నూతన బొగ్గుగనులు కేటాయించాలని పేర్కొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



ధర్మారం, ఆగస్టు28, నినాదం.
మండలంలో పలు గ్రామాలలో చనిపోయిన బాధిత కుటుంబాలను ఈరోజు మాజీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి వారికి మనోధైర్యం నింపారు. ముందుగా నర్సింగాపూర్ గ్రామంలో చల్ల గంగారెడ్డి తల్లి రాజమ్మ ఇటీవలే మృతిచెందగా వారి కుటుంబాన్ని అలాగే పత్తిపాక గ్రామ నికి చెందిన నిఘా న్యూస్ విలేకరి ఏదుల్లా తండ్రి అంజయ్య, చనిపోగా ఆయనను పరమర్శించారు. అనంతరం మల్లాపూర్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ వరలక్ష్మి భర్త నారాయణ ఇటీవల కరెంట్ షాక్ తో మృతిచెందగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియపరిచాడు అనంతరం దొంగ తుర్తి గ్రామంలో పెద్దపల్లి మాజీ కౌన్సిలర్ లైసెట్టి బిక్షపతి రాజు తండ్రి భూమయ్య ఇటీవల చనిపోగా అదే గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు మెరుగు తిరుపతి తల్లి వరలక్ష్మి కుటుంబాలను కూడ పరామర్శించి వారికి మన ధైర్యం నింపాడు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ

### -అభ్యంతరాల స్వీకరణ 29 నుండి 31 వరకు
### -తుది జాబితా సెప్టెంబర్ 02
### -ఎంపీడీవో దివ్యదర్శనరావు



**సుల్తానాబాద్, ఆగస్ట్ 28(నినాదం):**
రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సాధార ణ ఎన్నికల కోసంగ్రామపంచాయతీ వార్డుల వారి గా ఓటర్ల జాబితా తయారుచేసి బుధవారం సుల్తానాబాద్ మండల పరిషత్ కార్యాలయంలోమండల గ్రామ పంచాయతీ ఎన్నికల ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించామని ఎంపీడీవో దివ్యదర్శనరావు తెలియజేశారు. ఇట్టి ముసాయి దా జాబితాపై అభ్యంతరాలు 29 నుండి31 వరకు స్వీకరించి,వాటిని పరిష్కరిస్తామని అన్నారు. అ లాగే ఈ నెల 30న ముసాయిదా జాబితా పై రా జకీయ పార్టీ నేతలతో సమావేశం నిర్వహించి, స లహాలు సూచనలు తీసుకొని, సెప్టెంబర్ 2న తుది జాబితాను కలెక్టర్ ఆదేశాలతో ప్రచురించడం జరుగుతుందని పేర్కొన్నారు.

**మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...**
సుల్తానాబాద్ మండలంలోని మానేరు పరివాహక ప్రాంత ప్రజలు భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యం లో అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో దివ్యదర్శ న్ రావు మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ లోయ ర్ మానేరు డ్యామ్ గేట్లు ఈరోజు రాత్రి, శుక్రవారం ఉదయం ఎత్తే అవకాశం ఉన్నందున, ఇసుక ట్రా క్టర్ల ఓనర్లు ఎవరు మానేరు వాగులోకి వెళ్లొద్దని, అ లాగే చేపల వేటకు ఎవరు వెళ్లకూడదని కోరారు.

## విఘ్నాలను తొలగించే ఆది దేవుడు విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### -సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్



**సుల్తానాబాద్, ఆగస్ట్ 28 (నినాదం):**
విఘ్నాలను తొలగించే ఆది దేవుడు విఘ్నేశ్వరుని ఆశీ స్సులుప్రజలందరిపై ఉండాలని గర్రెపల్లి మా జీ సర్పంచ్, మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్య క్షుడు పడాల అజయ్ గౌడ్ వినాయకున్ని వేడుకు న్నారు. వినాయక నవరాత్రుల సందర్భంగా గురు వారం సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామం లోని శ్రీ రామేశ్వర ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని మంటపంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐక్యత, భక్తిశ్రద్ధలతో ప్ర శాంత వాతావరణంలో వినాయక చవితి వేడుక లను జరుపు కోవాలని పిలుపునిచ్చారు. ప్రజలం దరికీ ఆయురారోగ్యాలు,సుఖశాంతులను అం దించాలని విఘ్నేశురుడిని వేడుకున్నారు. ఈ కా ర్యక్రమంలో రైస్ మిల్లర్ల అసోసియేషన్ మాజీ మండల అధ్యక్షుడు ఆనందరావు,మాజీ ఉపస ర్పంచులు వీరగోని సాయి శేఖర్ గౌడ్, తిరుపతి రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్



**సుల్తానాబాద్, ఆగస్ట్ 28(నినాదం):**
గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సు ల్తానా బాద్ ఎస్సై సిహెచ్ శ్రావణ్ కుమా ర్ తెలియ జేశారు. గురువారం సుల్తానాబాద్ మండలంలోని మానేరు పరివాహక ప్రాంతాలలో పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మానేరు పరి వాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కరీంనగర్ లోని లోయర్ మానేరు డ్యాం గేట్లు ఎత్తే అవకాశం ఉందన్నారు. ప్రజ లెవరు వాగు దాటే ప్రయత్నాలు చేయవద్దని రైతులు పొలాలకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని ఇసుక కొరకు ట్రా క్టర్లు ఓనర్లు డ్రైవర్లు ఎవరు మానేరు వాగు లోకి వెళ్ళవద్దని అలాగే చేపల వేటకు ఎవరు వెళ్లకూ డదని బర్ల, గొర్ల మేకల కాపర్లు రైతు కూలీలు త గిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్య వసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు ఎవరు బయటకు రాకూడదని చెప్పారు.

## కమిషనరేట్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు


**ప్రజలకు ,అధికారులకు సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు**



**గోదావరిఖని ఆగస్ట్ 27 (నినాదం):**
రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్ర హం వద్ద పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా అధికారులతో కలిసి పాల్గొని పూజా కార్య క్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు. సందర్భంగా సీపీ మాట్లాడుతూ... ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించుకోవాలనీ, అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరు కుంటూ, ముఖ్యంగా రామగుండం పోలీస్ కమి షనరేట్ పరిధిలోని ప్రజలలో ఉన్న సోదరభావం, ఐక్యత ఎంతో సంతోషాన్ని కలిస్తుందని, పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల వద్ద నిర్వాహకులు, యువత పోలీస్ వారి సూచనల ప్రకారం జాగ్రత్తలు తీసుకుంటున్నారని, ఇదేరీ తిలో ఈరోజు నుండి నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని ఎటు వంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు, నిమజ్జ న శోభయాత్ర నిర్వహించుకోవాలనీ ప్రజలకు సీపీ తెలిపారు. పూజాలో గోదావరిఖని ఎసిపి ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరి ఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసే నారెడ్డి రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ బి .మేష్, ఆర్ ఐ దామోదర్, శ్రీనివాస్, శేఖర్, మల్లేశం, సిసి హరీష్, ఆర్ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## వరల్డ్ ఛాంపియన్ తానిపర్తి చికితకు ఘన స్వాగతం

### -ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు



సుల్తానాబాద్, ఆగస్ట్ 28(నినాదం):
అండర్ 21 కేటగిరి ఫైనల్ లో కొరియాకు చెందిన పార్క్ యేరీన్ పై విజయం సాధించి స్వర్ణ పతకం చేజిక్కించుకున్న పెద్దపల్లి నియోజకవర్గ ముద్దు బిడ్డ ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన తానిపర్తి చికిత మొదటి సారిగా హైదరా బాద్కి విచ్చేసిన సందర్భంగా రాజీవ్ గాంధీ విమా నాశ్రయంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వర్యులు వాకిడి శ్రీహరి గారు, రాష్ట్ర స్పోర్ట్స్ అ థారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి పలువురు ఎమ్మెల్సీ బలమురి వెంకట్ తో కలిసి ఘన స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రీడా అభిమా నులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో గణనాథుని పూజలు

### -ప్రత్యేక పూజలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ వేణు



పెద్దపల్లి, (నినాదం):
కలెక్టరేట్‌లో గణనాథుని పూజలు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి ఆగస్టు 28 (నినాదం)మండపంలోని గణనాథుని వద్ద అడిషనల్ కలెక్టర్ వేణు ప్రత్యేక పూజలు చేశారు. సమూహ జిల్లా కార్యాలయాల సముదాయం(ఐ డి ఓ సి), పెద్దపల్లి ప్రాంగణం లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ కల్యాణ మండపంలో నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుటకు మన ఉద్యోగ గణనాథుడిని టి.ఎన్.జి.వో.ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. టి.ఎన్.జి.వో.సంఘం,పెద్దపల్లి ఉద్యోగ,ఉపాధ్యాయుల జే.ఏ.సీ. ఛైర్మన్,ఆలయ సంఘం ఛైర్మన్ బొంకూరి శంకర్ గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజలో డి. వేణు సతీమని, టి.ఎన్.జి.వో. సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మరియు ఉద్యోగ,ఉపాధ్యాయుల జే.ఏ.సీ.ఛైర్మన్,ఆలయ సంఘం ఛైర్మన్ శ్రీ బొంకూరి శంకర్ దంపతులు,వారి కార్యదర్శి శ్రీ.పిస్క సత్యనారాయణ దంపతులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఆలయ ఆస్థాన అర్చకులు శ్రీ.రంగాచార్యులు ఈ పూజను ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.వో.ల పట్టణ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి, ఆలయ కోశాధికారి శ్రీకాంత్,సరిత, రాజ్ కుమార్,జిల్లా పంచాయితీ సెక్రటరీ సంఘం అధ్యక్షులు సుశాంత్ రావు,శ్రీనివాస్,సురేష్ తదితరులు పాల్గొని విజయవంతం చేసారు.

# రోడ్డు మరమ్మతు చేయించండి

**సుద్దాల పిఎసిఎస్ ఛైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి**

**10 రోజులైనా పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు**



**సుల్తానాబాద్, ఆగస్ట్ 28 (నినాదం):**
ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యం లో రేగడి మద్దికుంట, ఉప్పరపల్లి ఆర్ అండ్ బి రోడ్ దుబ్బపల్లి వద్ద భారీ వరదకు రోడ్డు భారీ గండి పడిందని సుద్దాల పిఎసిఎస్ ఛైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇ టీవల కురిసిన భారీ వర్షాలనేపథ్యంలోదుబ్బపల్లి వద్ద ఆర్ అండ్ బి రోడ్డు భారీ గండి పడి గత 10 రోజుల నుండి ఆర్టీసీ బస్సు, స్కూలు బస్సులు రా కపోకలకు అంతరాయం ఏర్పడిందని అన్నారు. దీంతో విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ప డుతున్నారని, పది రోజులైనా ఆర్ అండ్ బి అ ధికారులు చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. ఈ విషయం అధికారులకు తెలిపిన మర మ్మతులకు నోచుకోక ప్రజల ఇబ్బందులు పడు తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రజల, విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రోడ్డు ని ర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు.

## వరద పరిస్థితుల్లో ప్రజా సంరక్షణ కోసం తక్షణ చర్యలు చేపట్టాలి



**ఆసిఫాబాద్,ఆగస్టు 28( నినాదం):**
భారీ వర్షాలనే నేపథ్యంలో ఏర్పడనున్న వరద పరిస్థితులలో ప్రజల సంరక్షణ కోసం తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని కెరమెరి మండలం మెటపిప్రి, సంగవి గ్రామాలను సందర్శించి వరద పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న వరద పరిస్థితుల నేపథ్యంలో ప్రజల సంరక్షణ కొరకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని, వరదలు తగ్గేంతవరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రజల రక్షణ కోసం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 8500844365 నంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అత్యవసర సహాయం, సమాచారం కోసం సంప్రదించవచ్చని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్య పనులు, రహదారి మరమ్మతులు, ఇతర సహాయక చర్యలు వేగవంతంగా చేపట్టాలని, అత్యవసర పరిస్థితులలో రక్షణ స్పందించడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. గ్రామాలలో వరదనీటితో నిండిన కల్వర్టులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్తయిన బ్రిడ్జి నిర్మాణం.. సంతోషంలో ప్రజలు

**కోటి 30 లక్షలతో పెంటోనీ చెరువు బ్రిడ్జి నిర్మాణం**

**నెరవేరిన గుడ్లనర్వ, కార్కొండ, వసంతపూర్, గ్రామాల ప్రజల కల**

**మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం**





నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 28 ( నినాదం): ఎన్నో దశాబ్దాలుగా పాలెం పెంటోని చెరువు పై బ్రిడ్జి నిర్మాణం కోసం ఎదురుచూసిన ఆయా గ్రామాల ప్రజల కల నెరవేరింది. బీజినపల్లి మండలంలోని గుడ్లనర్వ, కార్కొండ, వసంతపూర్, కుమ్మెర గ్రామాల ప్రజలు పాలెం - గుడ్లనర్వ గ్రామాల రహదారి మార్గంలో ఉన్న పాలెం పెంటోని చెరువు అలుగు పారుతున్నపుడు ప్రతి ఏటా అలుగు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నా ప్రజలు ,రైతులు,విద్యార్థులు గత ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి అధికారులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో మాట్లాడి నిధులు మంజూరు చేయించి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయించారు. గురువారం ఆయా గ్రామల ప్రజలు పాలెం పెంటోనీ చెరువు వద్ద బ్రిడ్జి పై ఆనందోత్సాహాలతో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్,మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బ్రిడ్జి సమస్యను గుర్తించి, రూ.1 కోటి 30 లక్షల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయించిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు,BRS పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాలను సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్

**యుద్ధ ప్రాతిపదికన సదుపాయాల పునరుద్ధరణ**

**అన్నివిధాలుగా ఆదుకుంటామని బాధితులకు భరోసా**



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 28 (నినాదం) :** ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన గ్రామాలను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య గురువారం సందర్శించారు. వరద నీటి ఉధృతి వల్ల ముత్యాల చెరువు తెగిపోవడంతో ధర్పల్లి మండలం వాడి గ్రామంతో పాటు నడిమి తండా, బీరప్ప తండాలు ముంపునకు గురయ్యాయి. సమాచారం తెలిసిన వెంటనే సహాయక చర్యలకు ఆదేశించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, సీ.పీతో కలిసి వాడి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో వరద తాకిడికి గురైన ప్రాంతాలలో ఎమ్మెల్యేతో కలిసి పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. నీట మునిగిన పంట పొలాలు, తెగిపోయిన రోడ్లు, కూలిన విద్యుత్ స్తంభాలను పరిశీలించి వరద ఉధృతి తీవ్రతను అంచనా వేశారు. ఇళ్లలోకి వచ్చి చేరిన వరద జలాలతో వాటిల్లిన నష్టం గురించి స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముంపు బాధిత కుటుంబాలకు ఆశ్రయం కల్పించిన ఒన్నాజిపేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి ముంపు బాధితులకు కల్పించిన సదుపాయాలను పరిశీలించారు. ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని, ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే, కలెక్టర్ భరోసా కల్పించారు. వారం రోజులకు సరిపడా ఆహార పదార్థాలు, రక్షిత మంచి నీరు అందుబాటులో ఉంచామని అన్నారు. కాగా, విద్యుత్, తాగునీటి వసతి వంటి సదుపాయాల పునరుద్ధరణకు యుద్ధ ప్రాతి పదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. మరో 48 గంటల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినందున మళ్లీ వరద వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొనేలా, ప్రజలకు సహాయక చర్యలు అందించేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలని ఎస్.డీ. ఆర్.ఎఫ్. బృందాలకు, పోలీసులకు సూచించారు. కాగా, వాడి గ్రామాన్ని సందర్శించడానికి ముందు, రామడుగు, లోలం గ్రామాల వద్ద లో లెవెల్ వంతెన పై నుంచి ప్రవహిస్తున్న వరద నీటిని కలెక్టర్, సీపీ లు పరిశీలించారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ఈ మార్గాల మీదుగా రాకపోకలను నిలిపి వేయించారు. వీరి వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.



## గిరిజన గ్రామాల అభివృద్ధికి పటిష్ట కార్యాచరణ

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**





**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు28: (నినాదం):** గిరిజన గ్రామాల అభివృద్ధికి పటిష్ట కార్యాచరణ సిద్ధంచేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన 63 మంది మాస్టర్లకు గురువారం నిర్వహిస్తున్న 3రోజుల శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనుల వికాసానికి, సామాజిక ఆర్థిక అభివృద్ధికోసం పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్‌కార్యక్రమం రూపొందించిందన్నారు.రాబోయే5సంవత్సరాలపాటు ఈకార్యక్రమం క్రింద79 వేల 156 కోట్లు ఖర్చు చేయనుండగా, ఇందులో కేంద్ర ప్రభుత్వం (70%), రాష్ట్ర ప్రభుత్వం (30%) భరిస్తాయన్నారు.ఖమ్మం జిల్లాలో 9మండలాల పరిధిలో 35 గ్రామాలలో ఈ కార్యక్ర మాన్ని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలోని గిరిజనజనాభాకు అందుబాటులో ఉన్న వనరులు పరిశీలించి ఇంకా ఏమేమివసతులు కావాలో ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో గిరిజన ప్రజలతో ఇంటరాక్ట్ అవుతూ,వారికి అవసరమైన వసతులు, సౌకర్యాల కల్పన గురించి ప్రతిపాదనలు అందించాలన్నారు.జిల్లాలోఎంపిక చేసిన గ్రామాలలోగిరిజన జనాభాకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద పక్క ఇండ్లు, జల్ జీవన్ మిషన్ క్రింద త్రాగు నీరు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్‌యోజన కింద గ్రామాలలో రోడ్లుఉండేలా చూడాలన్నారు. పీ.ఎం. సూర్య ఘర్ పథకం క్రింద గ్రామా లలో ఆసక్తి గల గిరిజనుల ఇంటిపై సోలార్ విద్యుత్ ప్యానెల్ ఏర్పాటుకుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి కుటుంబానికి గ్యాస్ కనెక్షన్ ఉండేలా చూడాలని, సమగ్ర శిక్ష అభియాన్ క్రింద పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ప్రతి కుటుంబానికి ఆయుష్మాన్ కార్డు అందించాలని, అవసరమైన చోట అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. రొటీన్ కార్యక్రమంలా కాకుండా, గిరిజనులకు కావాల్సిన సదుపాయాలు,వసతులువారే నిర్ణయించుకొనే విధంగా వారికి సులభతరం చేయాలన్నారు. తరతరాల నుండి వెనుకబడిన గిరిజన ప్రాంతాలకు ప్రభుత్వాల నుండే సహాయం అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు.కార్యక్రమంలో గిరిజనుల సమస్యలు తెలుసుకొని, నిజాయితీగా, నిస్వార్థంగా,నిష్పక్షపాతంగా, అంకితభావంతో ప్రతి గిరిజనుడికి విద్య, వైద్యం వంటి కనీస సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో, అన్నిశాఖల సమన్వయంతో గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని అధికారులతో, కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ పుష్పాలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థినికి లాప్‌టాప్ పంపిణీ


ఖమ్మం ప్రతినిధి ఆగస్టు28(నినాదం) సామాజిక సేవలో భాగంగా చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థినికి గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో బిటెక్ రెండో సంవత్సరం చదువుతున్న కుమారి ఉప్పు వాసంతి కి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లాప్‌టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సహాయం చేసి, వారి చదువును ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. చేతన ఫౌండేషన్ ఈ దిశలో చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ ప్రతినిధులు దొడ్డా సీతారామయ్య, ముత్తినేని సురేష్, చంద్రకాని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్‌స్ఫియర్ టెక్నాలజీస్ కంపెనీ పోస్టర్‌ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి సంజయ్




**కరీంనగర్,(నినాదం):** కరీంనగర్‌లో యువ పారిశ్రామికవేత్తలు మరియాల ఆశ్రిత్ స్థాపించిన నూతన స్టార్టప్ కంపెనీ స్మార్ట్‌స్ఫియర్‌టెక్నాలజీస్ పోస్టర్‌ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. స్మార్ట్‌స్ఫియర్ టెక్నాలజీస్ ప్రధానంగా బీపీవో సర్వీసులు, డిజిటల్ మార్కెటింగ్ రంగాల్లో ఆధునిక సాంకేతిక పరిష్కారాలను అందించేందుకు కృషిచేయనుంది.ఈస్టార్టప్ ద్వారా స్థానికంగా యువతకు కొత్త ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, కస్టమర్‌లకు నాణ్యమైన సేవలను అందిం చడమే తమ లక్ష్యమని కంపెనీస్థాపకులు పేర్కొన్నారు.పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ, కరీంనగర్‌లో యువ విద్యార్థులు సాంకేతిక రంగంలోకి ప్రవేశించి స్టార్టప్‌లను స్థాపించడం ఎంతో సంతోషకరమన్నారు. స్మార్ట్‌స్ఫియర్ టెక్నాలజీస్ అభివృద్ధి చెందుతూ మరింత మంది యువతకు ఉపాధి కల్పించాలని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కంపెనీ బాధ్యులను కేంద్ర మంత్రి బండి సంజయ్ అభినందించారు.

## రామ్‌చరణ్ పెద్దిలో వేయిమంది డ్యాన్సర్లతో షూట్




రామ్‌చరణ్ 'పెద్ది' సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. వినాయక చవితి వేళ కూడా చిత్ర బృందం షూట్‌లో పాల్గొంది. మైసూరులో మొదలైన తాజా షెడ్యూల్‌లో బుధవారం ఓ మాస్ సాంగ్‌ను చిత్రీకరించారు. జానీ మాస్టర్ ఆధ్వర్యంలో రామ్‌చరణ్‌తోపాటు- 1000 మందికిపైగా డ్యాన్సర్లతో సాంగ్ షూట్ చేపట్టారు. సెట్స్ నుంచే చిత్ర బృందం ప్రేక్షకులకు పండగ శుభాకాంక్షలు తెలిపింది. ఈ మేరకు వీడియో విడుదల చేసింది. గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కుతున్న స్పోర్ట్స్ డ్రామా మూవీ ఇది. కొన్ని రోజుల క్రితం రామోజీ ఫిల్మ్ సిటీలో కీలక షెడ్యూల్ షూటింగ్ పూర్తిచేసుకున్న సంగతి తెలిసిందే. 'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్. కన్నడ నటుడు శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటు-డు దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. హీరో- డైరెక్టర్, హీరో- హీరోయిన్ కాంబినేషన్లతోపాటు- ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఓ షాట్ మరిన్ని అంచనాలు పెంచింది. వచ్చే ఏడాది మార్చి 27న సినిమా విడుదల కానుంది.




## బాహుబలి ది ఎపిక్ ప్రభాస్, తమన్నాల రొమాన్స్ కట్

NINADAM CINEMA


రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కి.. తెలుగు సినిమా ఖ్యాతిని పెంచిన 'బాహుబలి' మరోసారి వండర్స్ సృష్టించడానికి ఒకేచిత్రంగా విడుదలవుతోంది. ఈ చిత్రం విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా మరోసారి ప్రపంచవ్యా ప్తంగా రిలీజ్ చేయనున్నట్లు టీమ్ ప్రకటించింది. రెండు భాగాలుగా వచ్చిన సినిమాలను 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఒకే భాగంలో తీసుకురానున్నారు. అయితే అందు లోని ఏ సన్నివేశాలను కట్ చేస్తారా? అని అందరిలో ఆసక్తి నెలకొంది. తాజాగా ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దర్శకధీరుడు ఈ సినిమాకు సంబంధించిన కొన్ని విషయాలను పంచుకున్నారు.
బాహుబలి: ది ఎపిక్' రిలీజ్ విషయంలో అన్నిటికంటే కష్టమైన పని ఎడిటింగ్ అన్నరు. రెండూ కలిపి దాదాపు 5 గంటల 27 నిమిషాల రన్-టైమ్ ఉన్నాయి. వీటిని కట్ చేసి ఒక భాగంగా విడుదల చేయాలి. ఏ సన్నివేశాలను ఉంచాలి? వేటిని తీసేయాలి? అనే విషయంపై మేం తీవ్రంగా చర్చించుకుంటున్నట్లు వెల్లడించారు. 'బాహుబలి'లోని ప్రతి సన్నివేశం, పాట నాకు విలువైనదే. దేన్ని తీసేయాలో అర్థం కాలేదు. నిడివి తగ్గించాలంటే కొన్ని కట్ చేయక తప్పదు. అందుకే పాట, కొన్ని సన్నివేశాలను తొలగించాలని నిర్ణయించాం. 'కన్నా నిదురించరా' పాటను కట్ చేశాం. అలాగే, ప్రభాస్-తమన్నా మధ్య సాగే కొన్ని రొమాంటిక్ సన్నివేశాలను కూడా తొలగించాలని నిర్ణయిం చుకున్నాం. 'బాహుబలి: ది ఎపిక్'తో ప్రేక్షకులకు కొత్త అనుభవాన్ని ఇవ్వాలనుకుంటున్నా అని రాజమౌళి తెలిపారు. అక్టోబర్ 31న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ విడుదల కానుంది. దీని నిడివి విషయంలో ఎన్నోవార్తలు వస్తున్నప్పటికీ చిత్రబృందం మాత్రం ఇప్పటి వరకూ అధికారికంగా స్పందించలేదు. ఎన్ని గంటలు ఉంటుందనే విషయం రాజమౌళికి తప్ప మరెవ్వరికీ తెలియదని నటు-డు రానా తెలిపారు. తాజాగా విడుదలైన ఈ సినిమా టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.

## ఓజి సువ్వి.. సువ్వి పాట విడుదల

పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న సినిమా 'ఓజీ'. పవన్ సరసన ప్రియాంకా మోహన్ నటిస్తున్నారు. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. వినాయక చవితి సందర్భంగా తాజాగా ఈ సినిమా నుంచి 'సువ్వి.. సువ్వి' పాటను చిత్రబృందం విడుదల చేసింది. 'ఉండిపో ఇలాగా.. తోడుగా.. నా మూడు ముళ్లలాగా' అంటూ సాగే లిరిక్స్ కల్యాణ్ చక్రవర్తి రాయగా.. శ్రుతి రంజనీ ఆలపించారు.




## ఘాటీ ప్రమోషన్లలో కనిపించని అనుష్క




పాన్-ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో'ఘాటీ' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమా సెప్టెంబర్ 5న థియే టర్లలో రిలీజ్‌కి సిద్ధమవు తోంది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో యాక్షన్ క్రైమ్ డ్రామా, గంజాయి మాఫియా నేపథ్యంలో రూపొందుతున్న ఈ మూవీలో అనుష్క ఓశక్తివంతమైన గిరిజన మహిళగా కనిపించనుంది.ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్‌లుక్‌లో అనుష్క అదిరిపోయే గెటప్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఫ్యాన్స్‌లో ఫుల్ హైప్ నెలకొంది. అయితే ఈ మధ్య కాలంలో సినిమా తో పాటు- ప్రమెషన్స్ విషయంలో కూడా ప్రతి ఒక్క మూవీ టీం చాలా కష్టపడుతున్నారు. కానీ, 'ఘాటి' ప్రమోషన్స్‌లో అనుష్క కనిపించకపోవడం సోషల్ మీడియాలో హాట్‌టాపిక్ అయింది. అయితే..ఈ విషయంపై నిర్మాత స్పష్టత ఇచ్చారు.. అనుష్క ప్రమోషన్స్‌లో పాల్గొనబోనని షూటింగ్‌కు ముందే స్పష్టంగా తెలిపింది. ఆ మేరకు ఒప్పందం కూడా కుదిరిందని తెలిపారు. దీంతో ఆమె ఎందుకు ప్రమోషన్స్‌కు దూరంగా ఉన్నది? అనే ప్రశ్నపై టాలీవుడ్ వర్గాల్లో రూమర్లువినిపిస్తున్నాయి. వ్యక్తిగత కారణాలా, లేదా ఇతర సినిమాల కమిట్‌మెంట్స్ కారణమా అన్నది తెలిడం లేదు. ప్రీరిలీజ్‌ఈవెంట్‌కు అయినా అనుష్క హాజరేయే నా? అనే అంశం ఫ్యాన్స్‌లో చర్చనీయాంశంగా మారింది. అంటే దీని బట్టి సినిమా షూ టింగ్ వరకు మాత్రమే అనుష్క కమిటైనట్లు, ప్రమోషన్, సక్సెస్ మీట్‌లకు హాజరు కారని స్పష్టంగా తెలుస్తోంది. కానీ అనుష్క హాజరు కాలేకపో యినా,ఘాటిటీమ్ దేశవ్యా ప్తంగా ప్రమోషన్లకు సిద్ధంగా ఉంది.

## 98వ ఆస్కార్ ఎంట్రీ సాధించిన పాపా బుకా




కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు పా. రంజిత్ సహ నిర్మాతగా వ్యవహరించిన 'పాపా బుకా' 98వ ఆస్కార్ పురస్కారాల పోటీకి ఎంట్రీ సాధించింది. పపువా న్యూ గినీ దేశం నుంచి అర్హత పొందిన తొలి సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో ఇది పోటీ- పడనుంది. పపువా న్యూ గినీకి చెందిన నోయెలెన్ తౌలాతో కలిసి పా. రంజిత్ , అక్షయ్ కుమార్ పరిజా, ప్రకాశ్ బరే సంయుక్తంగా నిర్మించిన చిత్రమిది. మూడు జాతీయ అవార్డులు అందుకున్న మలయాళ దర్శకుడు బిజుకుమార్ దమోదరన్ తెరకెక్కించడం విశేషం. తమ దేశానికి స్వాతంత్య్రం వచ్చి 50 ఏళ్లు పూర్తికాబోతున్న సందర్భంగా నోయెలెన్.. భారతీయులతో కలిసి ఈ చిత్రాన్నినిర్మించారు.పా.రంజిత్ సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేశారు. తమ నిర్మాణ సంస్థ నీలం ప్రొడక్షన్స్ గర్వించదగ్గ క్షణమనీ పేర్కొన్నారు. 'పాపా బుకా' కథను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన వారితో కలిసి పని చేయడాన్ని గౌరవంగా భావిస్తున్నా నన్నారు. పపువా న్యూ గినీ సినిమాకు ఇది ఒక చరిత్రాత్మక క్షణం. 'పాపా బుకా'..మన కథలు, మన సంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. అకా డమీ అవార్డుల వేదిక ద్వారా ప్రపం చానికి ఈ చిత్రాన్ని అందించనున్నం దుకు ఆనందంగా ఉందని పపువా న్యూ గినీ ఆస్కార్ సెలక్షన్ కమిటీ- ఛైర్మన్ డాన్ నైల్స్ పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధంలో.. పీఎన్‌జీలో పోరాడిన భారతీయ సైనికుల గురించి చాటి చెప్పే చిత్రమిది. పీఎన్‌జీ దేశస్థుడుతో కలిసి భారతీయ నటులు రీతాభరి చక్రవర్తి, ప్రకాశ్ బరే తది తరులు నటించారు. ఈ సినిమా సెప్టెంబరు 19న విడుదల కానుంది.

## కొత్త లోక ట్రైలర్ విడుదల

ప్రేక్షకులను అలరించేందుకు మరో ఫాంటసీ థ్రిల్లర్ రాబోతోంది. కల్యాణి ప్రియదర్శన్ , నస్లేన్ ప్రధాన పాత్రల్లో డామినిక్ అరుణ్ తెరకెక్కించిన చిత్రం 'కొత్త లోక' తొలిభాగం 'కొత్త లోక: చంద్ర' పేరుతో ఈ నెల 29న బాక్సాఫీసు ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఇప్పటికే మలయాళం ట్రైలర్ రిలీజ్ చేసిన చిత్ర బృందం తెలుగు ట్రైలర్ ను మంగళవారం విడుదల చేసింది. ఇందులో సూపర్ పవర్స్ ఉన్న లోకగా కల్యాణి కనిపించారు. వేరే ఊరికి వెళ్లిన లోక.. ఎందుకు తన పద్ధతి మార్చుకోవాల్సి వచ్చింది? ఆమెకు ఎదురైన సవాళ్లేంటి? తదితర అంశాలతో సినిమాని తెరకెక్కించనట్టు- -ట్రైలర్ చూస్తూ అర్థమవుతోంది.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787